


# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక





ప్రచురణ : విశాఖపట్నం - పబ్లిషర్ : కంచర్ల ఉపేంద్ర - సంపుటి : 1 - సంచిక : 148 - సోమవారం - 19 జనవరి 2026 - ఎడిటర్ : కంచర్ల అచ్యుతరావు - పేజీలు : 15 - వెల రూ. 7/-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్




## బోర్డు ఆఫ్ పీఎస్ భారత్ కు ట్రంప్ ఆహ్వానం

**గాజాలో పాలన, పునర్నిర్మాణ ప్రక్రియలను పర్యవేక్షించేందుకు 'బోర్డ్ ఆఫ్ పీస్' ఏర్పాటు చేసిన ట్రంప్**

**ఇంటర్నెట్ డెస్క్ (మనసులో మాట), జనవరి 18:** ఇజ్రాయిల్ – హమాస్ యుద్ధం కారణంగా తీవ్రంగా నష్టపోయిన గాజా ప్రాంతంలో పాలన, పునర్నిర్మాణ ప్రక్రియలను పర్యవేక్షించేందుకు ఏర్పాటు చేసిన 'బోర్డ్ ఆఫ్ పీస్'లో భాగస్వాములు కావాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత దేశానికి ఆహ్వానం పంపినట్లు సమాచారం. జనవరి 15న ప్రకటించిన 20 అంశాల గాజా శాంతి ప్రణాళికలో భాగంగా ఈ బోర్డును ఏర్పాటు చేశారు. ఈ బోర్డుకు ట్రంప్ స్వయంగా అధ్యక్షత వహిస్తుండగా, గాజా పాలన బాధ్యతలను పాలస్తీనా టెక్నోక్రాట్ కమిటీ నిర్వహించనుంది. పాలసీ సూచనలు, సలహాలు అందించేందుకు ఒక ఎగ్జిక్యూటివ్ బోర్డు కూడా ఇందులో భాగంగా ఉంటుంది. భారతదేశానికి ఇజ్రాయిల్, పాలస్తీనా రెండింటితోనూ స్నేహ సంబంధాలు ఉండటం, ఇజ్రాయిల్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతుండటం ఈ ఆహ్వానానికి ప్రాధాన్యం చేకూరుస్తున్నాయి. గాజా యుద్ధం తరువాత మానవతా సహాయం పంపిన తొలి దేశాల్లో భారత్ ఒకటిగా నిలిచింది.


ఇదే సమయంలో గాజా 'బోర్డ్ ఆఫ్ పీస్'లో చేరేందుకు తమకు కూడా ట్రంప్ నుంచి ఆహ్వానం అందిందని పాకిస్తాన్ ప్రకటించింది. అయితే, భారత్‌లోని ఇజ్రాయిల్ రాయబారి రూవెన్ అజార్ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పందిస్తూ, గాజా భవిష్యత్తు విషయంలో పాకిస్తాన్ ఎలాంటి పాత్ర పోషించినా అది ఇజ్రాయిల్‌కు ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు.

ట్రంప్ ప్రతిపాదనపై ప్రపంచ దేశాలు ఆచితూచి స్పందిస్తున్నాయి. సుమారు 60 దేశాలకు ఆహ్వానాలు పంపినట్లు తెలుస్తుండగా, ఇప్పటివరకు హంగేరి మాత్రమే ఈ బోర్డులో చేరేందుకు అంగీకరించింది. ఈ బోర్డు ఏర్పాటు ఐక్యరాజ్యసమితి పాత్రకు భంగం కలిగించవచ్చని ఐరోపా దేశాల దౌత్యవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మరోవైపు గాజా ఎగ్జిక్యూటివ్ బోర్డులో టర్కీ విదేశాంగ మంత్రి హకాన్ ఫిదాన్, ఐక్యరాజ్యసమితి మధ్యప్రాచ్య శాంతి సమన్వయకర్త సిగ్రిడ్ కాంగ్, యూఏఈ మంత్రి రీమ్ అల్ హషిమీ, ఖతార్, యూఏఈకి చెందిన ఉన్నతాధికారులు సభ్యులుగా ఉన్నారు. అలాగే ఇజ్రాయిల్–సైప్రస్ వ్యాపారవేత్త యాకిర్ గాబే కూడా బోర్డులో చోటు దక్కించుకున్నారు.

అయితే బోర్డు కూర్పుపై ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. టర్కీ, ఖతార్ ప్రతినిధులు ఉండటాన్ని ఇజ్రాయిల్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తోంది.

# లక్ష మంది లక్ష్యం




- **అడ్వాన్స్డ్ క్వాంటం స్కిల్లింగ్ కోర్సుకు 50 వేల మంది నమోదు**
- **ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**అమరావతి (మనసులో మాట), జనవరి 18:** అడ్వాన్స్ డ్ క్వాంటం స్కిల్లింగ్ కోర్సుకు అనూహ్య స్పందన వస్తుండటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్ష వ్యక్తం చేశారు. ఇప్పటి వరకూ ఈ కోర్సు నేర్చుకునేందుకు గానూ 50 వేల మంది నమోదు చేసుకోవటంపై సీఎం ఎక్స్ వేదికగా స్పందించారు. ఏపీలో లక్ష మంది క్వాంటం నిపుణుల్ని తయారు చేసేలా సంకల్పం చేశామని పేర్కొన్నారు. ఐఐటీ మద్రాస్, ఐబీఎం రీసెర్చ్ కేంద్రం ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఎన్ పీటీఈఎల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న అడ్వాన్స్ డ్ క్వాంటం స్కిల్లింగ్ కోర్సు నేర్చుకునేందుకు ఇంత పెద్ద సంఖ్యలో నమోదు కావటం ఆనందాన్ని ఇస్తోందని సీఎం స్పష్టం చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన లక్ష మంది అత్యుత్తమ క్వాంటం కంప్యూటింగ్ నిపుణుల్ని తయారు చేయాలన్న లక్ష్యాన్ని ఇది సాకారం చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. క్వాంటం రంగంలో దీర్ఘకాలిక పెట్టుబడులు, ఆవిష్కరణలు, పరిశోధనలకు ఏపీని గమ్య స్థానంగా ఇది మారుస్తుందని ఆయన ఆకాంక్షించారు. క్వాంటం కంప్యూటింగ్ స్కిల్లింగ్ కోర్సులో బంగారు, వెండి పతకాలు సాధించే నిపుణులను స్వయంగా సత్కరించేందుకు ఎదురు చూస్తుంటానని స్పష్టం చేశారు. భవిష్యత్తులో క్వాంటం రంగంలో వారే గ్లోబల్ లీడర్లుగా ఎదిగేందుకు ఆస్కారముందని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.



## జోహార్ ఎన్టీఆర్

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి అచ్చెం నాయుడు, తదితరులు

సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ)

## చీఫ్ కమిషనర్ నియామకం

**కమిషనర్లుగా మరో 4గురు నియమించిన ప్రభుత్వం**

**అమరావతి (మనసులో మాట), జనవరి 18:** ఏపీ సమాచార కమిషన్ కు చీఫ్ కమిషనర్ సహా నలుగురు కమిషనర్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. వజ్జా శ్రీనివాసరావు (అడ్వకేట్) – చీఫ్ కమిషనర్, వి. శరత్చంద్ర కల్యాణ చక్రవర్తి – కమిషనర్, గాజుల ఆదెన్న – కమిషనర్, ఒంటేరు రవిబాబు – కమిషనర్, పరవాడ సింహాచలం నాయుడు – కమిషనర్లుగా ప్రభుత్వం నియమించింది. మూడేళ్ల సర్వీస్ లేదా 65 ఏళ్లు వచ్చే వరకు ఆర్టీఐ కమిషనర్లుగా పదవిలో కొనసాగుతారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

# వైసీపీ హయాంలో పల్నాడులో రక్తం ప్రవహిస్తే

# ఇప్పుడు పొలాలకు నీళ్లు పారుతున్నాయి

- **పల్నాడు ప్రశాంతతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు**
- **కుట్రల వల్లే వైసీపీ 11 సీట్లకు పరిమితమైంది**
- **వైసీపీ నేతలపై జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి ఫైర్**



**పల్నాడు (మనసులో మాట), జనవరి 18:** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పల్నాడులో రక్తం ఏరులై పారితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలో పంట భూములకు సాగునీరు పారుతోందని పల్నాడు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. పల్నాడులో ఫ్యాక్షన్, హత్యా రాజకీయాలపై వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఖండిస్తూ ఆయన ఆదివారం అమరావతిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన చిన్న ఘర్షణకు రాజకీయ రంగు పులిమి, టీడీపీపై బురద చల్లేందుకు వైసీపీ కుట్రలు పన్నుతోందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు.

ఐదేళ్ల వైసీపీ పాలనలో ఫ్యాక్షన్, అక్రమ మైనింగ్, దౌర్జన్యాలతో పల్నాడు ప్రాంతం వల్లకాడుగా మారిందని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. గురజాల నియోజకవర్గంలోని మాచవరం మండలం పిన్నెల్లి గ్రామానికి చెందిన 300 మంది భయంతో ఊరు విడిచి పారిపోయారని గుర్తుచేశారు. ఒక్క పిన్నెల్లి గ్రామంలోనే జగన్ ఐదేళ్ల పాలనలో 12 మందిని హత్య చేశారని, వారిలో ఎస్సీ, బీసీలు కూడా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అక్రమ మైనింగ్ కోసం తవ్విన గుంతల్లో పడి ఏడెనిమిది మంది చనిపోయినా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. బాధితులను పరామర్శించడానికి ప్రతిపక్ష నేతగా చంద్రబాబు పల్నాడుకు వస్తే, ఆయనను అడ్డుకునేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు.

చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, గతంలో ఊరు విడిచి వెళ్లిన వారంతా ధైర్యంగా తిరిగి గ్రామాలకు వస్తున్నారని గొట్టిపాటి తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టాక పల్నాడు రైతులకు సాగునీటి కష్టాలు తీర్చామని, పొలాలకు నీటిని అందిస్తున్నామని వివరించారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలన్నదే చంద్రబాబు ఆశయమని అన్నారు.

వైసీపీ కుట్రపూరిత, విధ్వంసకర రాజకీయాల వల్లే ప్రజలు ఆ పార్టీని కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని, అయినా వారికి బుద్ధి రాలేదని ఎద్దేవా చేశారు. అక్రమ సంపాదనతో పుట్టిన పార్టీ వైసీపీ అని, తెలుగోడి ఆత్మగౌరవం కోసం పుట్టింది తెలుగుదేశం పార్టీ అని మంత్రి గొట్టిపాటి వ్యాఖ్యానించారు. అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ హత్యా రాజకీయాలను ప్రోత్సహించిందని ఆరోపించారు. గ్రామాల్లో జరిగే హత్యలకు రాజకీయ రంగు పులిమి, ఎవరు చనిపోతారా అని ఎదురుచూస్తూ లబ్ధి పొందాలని వైసీపీ నేతలు చూస్తున్నారని మండిపడ్డారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో పల్నాడులో ప్రశాంత వాతావరణం నెలకొందని, దీనికి ఎవరు భంగం కలిగించినా చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఫ్యాక్షన్, హత్యా రాజకీయాలపై ఉక్కుపాదం మోపుతామని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఫ్యాక్షన్ లేని పల్నాడును నిర్మించి, ప్రతి రైతు కుటుంబంలో ఒక ఉద్యోగం కల్పించడమే తమ లక్ష్యమని మంత్రి గొట్టిపాటి పునరుద్ఘాటించారు.



## మా నాన్నది రాజకీయ హత్య

మిగతా 2

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సరస్ మేళా గొప్ప స్ఫూర్తిని నింపింది

## - గుంటూరులో ముగిసిన సరస్ మేళా




**గుంటూరు, (మనసులో మాట), జనవరి 18: :** సరస్ మేళా గొప్ప స్ఫూర్తిని ఇచ్చిందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. సరస్ మేళా ముగింపు కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరులో సరస్ మినీ ఇండియా గా కొనసాగిందన్నారు. ఎంత పెద్ద కార్యక్రమమైన టీమ్ స్పిరిట్ తో విజయవంతం చేయగలమనే విశ్వాసం, నమ్మకం అందరిలో కలిగిందన్నారు. సరస్ లో 343 ప్రదర్శన శాలలు ఏర్పాటు చేసి రూ.25 కోట్లు పైగా విక్రయాలు చేశారని తెలిపారు. ఇది జాతీయ స్థాయి కార్యక్రమం అన్నారు. కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్ కృషి ఫలితంగా గుంటూరులో సరస్ జరిగిందన్నారు. ప్రజా ప్రతినిధులు, జాతీయ పేదరిక నిర్మూలన విభాగం అధికారులు మంచి సహకారాన్ని అందించారని చెప్పారు. విమెన్ ఫ్రెండ్లీ గా ఉండాలని అనుకున్నామని అందుకు తగిన విధంగా పోలీసు శాఖ చర్యలు చేపట్టిందన్నారు. పారిశుధ్య కార్మికుల పనితీరు అద్భుతం అన్నారు. గుంటూరు ప్రజలు విజయవంతం చేయడంలో గొప్ప భాగస్వామ్యం వహించారని ప్రశంసించారు. మీడియా సహకారం మరువలేనిది అన్నారు. ప్రత్తిపాడు శాసన సభ్యులు డా.బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ సరస్ గొప్ప విజయవంతం అయిందన్నారు. మహిళా శక్తి మణులు వచ్చారు, విజయవంతంగా జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ విశేషమైన ప్రతిభతో నిర్వహించి, ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా కంటికి రెప్పలా కాపాడారని కొనియాడారు. జాయింట్ కలెక్టర్ కూడా ఎంతో శ్రమించారన్నారు. సరస్ ఆత్మ విశ్వాసానికి ప్రతీకగా నిలిచిందని చెప్పారు. ఇది ప్రారంభం మాత్రమేనని, ప్రధాని లాక్ పతి దీదీ కోసం మాట్లాడుతున్నారని, ముఖ్య మంత్రి కూడా లక్షాధికారులు కావాలని అంటున్నారని పేర్కొన్నారు. 2047 నాటికి ప్రతి ఒక్క మహిళ లక్షాధికారి అవుతుందన్నారు.

జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రతి అంశాన్ని నిశితంగా పర్యవేక్షణ చేశారన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు తీసుకువచ్చిన మంచి ఉత్పత్తుల వలన ఇంత విజయం సాధించిందన్నారు. ఇది గొప్ప ప్రేరణగా నిలిచిందన్నారు. గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ మాట్లాడుతూ సరస్ మేళా చక్కగా సాగి మహిళలకు గొప్ప ప్రోత్సాహం లభించిందన్నారు.

డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మార్కెట్ కల్పించడం సరస్ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఇతర ప్రాంతాల

ఆహార అభిరుచులు ఇతర ప్రాంతాలకు పరిచయం చేయడంలో గొప్ప విజయం సాధించడం జరిగిందన్నారు. మధ్యవర్తులు లేకుండా డ్వాక్రా మహిళలు విక్రయించుటకు ఒక వేదికగా సరస్ నిలిచిందన్నారు. సరస్ లో

నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఇవ్వడం జరిగిందన్నారు. భవిష్యత్తులో మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదుటకు దోహదం చేస్తుందని చెప్పారు. దాదాపు 14 లక్షల మంది సందర్శించారని తెలిపారు.

ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులకు జ్ఞాపికలను జిల్లా కలెక్టర్ అందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి శరత్, సిపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజనీర్ రమేష్,


జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, సెర్ప్ అదనపు డైరెక్టర్ లు సరళ, మహిత తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వర్ధంతి.. ప్రముఖుల నివాళులు




# వైజాగ్ కు కేంద్రం మరో గుడ్ న్యూస్..!

## ఇక నో హైదరాబాద్, చెన్నై..!



**అమరావతి (మనసులో మాట), జనవరి 18:** ఏపీలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా పేరు తెచ్చుకుంటున్న విశాఖకు కేంద్రం మరో గుడ్ న్యూస్ చెప్పింది. ఇప్పటికే ఐటీ సంస్థలు, డేటా సెంటర్ల రాకతో జోష్ మీదున్న విశాఖతో పాటు ఉత్తరాంధ్ర జనానికి ప్రయోజనం కల్పించేలా ఓ కీలక సంస్థను ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు సైలెంట్ గా భూసేకరణ కూడా పూర్తి చేసినట్లు తెలుస్తోంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే త్వరలోనే అధికారికంగా దీనిపై ప్రకటన వెలువడనుంది. విశాఖలో కేంద్ర హోంశాఖ పరిధిలో పనిచేసే బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ (బీవోఐ) ఆఫీసు ఏర్పాటు చేసేందుకు కేంద్రం ప్రయత్నాలు చేస్తోంది. విశాఖతో పాటు ఉత్తరాంధ్ర ప్రాంతాల నుంచి విదేశీ ప్రయాణాలు చేసే వారికి ఇమ్మిగ్రేషన్ సహకారం అందించేందుకు వీలుగా ఈ కార్యాలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేయబోతున్నారు. ఇప్పటికే విశాఖ నుంచి భోగాపురానికి ఎయిర్ పోర్టును తరలించేందుకు వీలుగా జరుగుతున్న ప్రయత్నాలకు కొనసాగింపుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. చాశ్రీంశీ =ఝుఃస "విశాఖ అబ్బాయి - నార్వే అమ్మాయి లవ్ స్టోరీ.. సినిమా లెవెల్ లో ఉందిగా !!" ఇప్పటివరకూ విశాఖతో పాటు ఉత్తరాంధ్ర ప్రజలు విదేశాలకు వెళ్లేందుకు ఇమ్మిగ్రేషన్ సేవల కోసం హైదరాబాద్ లేదా చెన్నై వెళ్లాల్సి వస్తోంది. విశాఖలో ఇప్పుడు బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ కార్యాలయం ఏర్పాటైతే ఆ ఇబ్బందులు తప్పుతాయి. సమయం కూడా ఆదా అవుతుంది. భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభమయ్యాక సాధారణ ప్రయాణికులతో పాటు విదేశీ విమానాల రాక, కార్గో సేవలు విస్తరించే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ కొత్త కార్యాలయం ఏర్పాటుకు అడుగులు పడుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సిబ్బంది కొరత, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల తగిన స్థాయిలో ఇమ్మిగ్రేషన్ తనిఖీలు చేయట్లేదు. అందువల్ల, ఇమ్మిగ్రేషన్ తనిఖీలను నిర్వహించడానికి వైజాగ్‌లో ఇమ్మిగ్రేషన్ బ్యూరో కోసం ఒక ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని హోం మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. వైజాగ్ శివార్లలోని మరికవలస ఓజోన్ లేఅవుట్ సమీపంలో వీఎంఆర్డీయేకి సంబంధించిన ప్రాంతంలో ఈ ఆఫీసు ఏర్పాటు చేయబోతున్నారు.



# తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయాలు ఇవే..

**తెలంగాణ (మనసులో మాట), జనవరి 18: :** తెలంగాణ కేబినెట్ సమావేశం మేడారంలో జరిగింది. చరిత్రలో మొట్ట మొదటిసారిగా హైదరాబాద్ బయట కేబినెట్ సమావేశం జరగడం విశేషం. మేడారంలో సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా ఈ సమావేశాన్ని మేడారంలో నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ మేరకు మున్సిపల్ ఎన్నికలకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. అలాగే జిల్లాల పునర్విభజనకూ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు రిటైర్డ్ జడ్జితో కమిషన్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. అతిపెద్ద ఆదివాసీ పండగ మేడారం సమ్మక్క- సారలమ్మ మహా జాతర సందర్భంగా తెలంగాణ కేబినెట్ సమావేశం మేడారంలో జరిగింది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ క్రమంలో మున్సిపల్ ఎన్నికలకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్రంలో గడువు ముగిసిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించేందుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. అలాగే స్థానిక సంస్థల ద్వారా పాలనను మరింత చేరువ చేయాలని, పెండింగ్ లో ఉన్న వార్డుల విభజన, రిజర్వేషన్ల ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను రాష్ట్ర కేబినెట్ ఆదేశించింది. దాంతో పాటుగా రాష్ట్రంలో పాలనా సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజన చేపట్టాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రజలకు అందుబాటులో ఉండేలా జిల్లాల సరిహద్దులను మార్చాలని నిర్ణయించింది. మరోవైపు మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర కోసం జరిగిన ఏర్పాట్లను సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతోపాటు మంత్రివర్గ సహచరులతో కలిసి బస్సులో జంపన్న వాగు సర్కిల్ వరకు ప్రయాణించి, జాతరకు వచ్చే లక్షలాది భక్తుల కోసం చేసిన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. జాతరకు సంబంధించి పోలీస్ కమాండ్ కంట్రోల్ లో సీసీ కెమెరాల అనుసంధానం, డ్రోన్ కెమెరాల వినియోగాన్ని పర్యవేక్షించారు. అలాగే భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో వాటి పనితీరును పోలీసు ఉన్నతాధికారులు సీఎంకు వివరించారు.

# చరిత్ర మరువని యుగపురుషుడు ఎన్టీఆర్

- ఎన్టీఆర్ స్ఫూర్తితో పార్టీ బలోపేతానికి కృషి
- గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ
- ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రెండు చోట్ల తెలుగుయువత రక్తదానం



**గుంటూరు (మనసులో మాట), జనవరి 18 :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్టీఆర్ 30వ వర్ధంతిని పురస్కరించుకుని గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిల్లి మాణిక్యరావు ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా తెలుగు యువత ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంలో తెలుగుయువత నాయకులు, కమిటీ సభ్యులు రక్తదానం చేశారు. అనంతరం మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గుంటూరు పార్లమెంట్ నుండి జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన తెలుగుయువత సభ్యులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదగా ద్రవీకరణ పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఎన్టీఆర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని కృషి పట్టుదలతో ప్రయత్నిస్తే అసాధ్యాలను సైతం సాధ్యాలుగా చేయగలమని ఎన్టీఆర్ ఎదిగిన తీరును స్ఫూర్తి దాయకంగా తీసుకొని ముందుకు సాగాలని కొనియాడారు. రక్తం దానం చేసి ప్రాణదాతలు గా మారాలని అన్న ఎన్టీఆర్ కు ప్రతియేటా తెలుగుయువత తమ వంతుగా రక్తదానం చేసి నివాళులర్పించటం ఆత్మ సంతృప్తిని ఇస్తుందన్నారు.

# మా నాన్నది రాజకీయ హత్య

- కిరాతకంగా చంపి..హేళనగా మాట్లాడటం బాధాకరం
- ఎంపి,ఎమ్మెల్యేలవే ప్రాణాలా..?
- సామాన్యులు మనుషులు కారా..
- బాధిత కుంటుంబాలకు సానుబూతి చూపించకుండా మాట్లాడారు
- రాజకీయ పెద్దలకు ఇది మంచిది కాదు
- సాల్మన్‌రాజు కుమారులు మరియదాసు,బిక్షం

**పిడుగురాళ్ళ, జనవరి18,(మనసులో మాట):** మా నాన్నను రాజకీయ కక్షతో అత్యంత కిరాతంగా హత్య చేయడమే కాకుండా హేళనగా మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఇటీవల హత్యకు గురైన సాల్మన్ రాజ్ కుమారులు మరియదాసు, బిక్షం బాధను వ్యక్తం చేశారు. శనివారం సాల్మన్ రాజు హత్యకు సంబంధించి గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చేసిన వాఖ్యలను వారు తప్పు పట్టారు. బాధిత కుటుంబానికి బాసటగా ఉండాల్సింది పోయి హేళనగా మాట్లాడటం బాధకరం అన్నారు. సాల్మన్ ఒక సామాన్య కార్యకర్త మాత్రమేనని చెప్పడం సీనియర్ నేతగా మీకు తగదన్నారు. ఎంపిలు, ఎమ్మెల్యేలు మాత్రమే మనుషులా..సామాన్య కార్యకర్తలను మీరు మనుషులుగా భావించడం లేదా...అని ప్రశ్నించారు. నియోజకవర్గం ఎమ్మెల్యేగా మీరు అండగా ఉండాలి..అదే విధంగా కుటుంబానికి సహాయం చేయాలన్నారు. మా నాన్నను రాజకీయ కక్షతో చంపిన టిడిపి నేతలను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

# స్వర్గీయ ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి





- సంక్షేమ పథకాల ఆధ్యులు... స్వర్గీయ ఎన్టీఆర్
- అనకాపల్లి లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి
- వాడవాడలా పలు సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు

**అనకాపల్లి, జనవరి 18 (మనసు లో మాట):** అనకాపల్లి జిల్లా లో ఆదివారం స్వర్గీయ ఎన్టీఆర్ 30 వ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పలు చోట్ల సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు చేపట్టారు. అనకాపల్లి పట్టణం లోని విజయరామరాజుపేట, ఎన్టీఆర్ సర్కిల్, ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి లలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో మెగా రక్తదాన శిబిరం లో 110 మంది రక్తదానం చేశారు. టీడీపీ సీనియర్ కార్యకర్త తో కలిసి మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, ఏపీయుఎఫ్ఐడి కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ రిక్షా తొక్కి టిడిపి శ్రేణులను ఉత్సాహన్ని నింపారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి లో గర్భిణీలకు, రోగులకు పండ్లు, రొట్టెలు వారు పంపిణి చేశారు. తదనంతరం రక్తదాతలను మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ,రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు, అనకాపల్లి నియోజవర్గం టిడిపి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ ,రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, టీడీపీ యువ నాయకులు డాక్టర్ పీలా శ్రీకాంత్, రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్, టిడిపి నాయకులు డాక్టర్ కె.కె.వి.ఎ నారాయణరావు, పోలవరపు త్రినాధ్, మాదంశెట్టి నీలబాబు, బొద్దపు ప్రసాద్, దేమునిగుమ్మం వెంకటేశ్వరస్వామి దేవస్థాన ఛైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, తుమ్మపాల ఎంపిటిసి చదరం నాగేశ్వరావు, కూటమి నాయకులు ఆళ్ళ రామచంద్రరావు, తాడి రామకృష్ణ, మళ్ళ సంతోషి, మీడియా కోఆర్డినేటర్ భానుచంద్ర (అభీ), తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల మెచ్చిన నాయకుడు ఎన్టీఆర్

**నక్కపల్లి జనవరి 18 మనసులో మాట..** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) గారి వర్ధంతి సందర్భంగా విజయవాడ క్యాంప్ కార్యాలయంలో హోంమంత్రి వంగలపూడి అనిత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడిగావెండితెరను ఏలిన కథానాయకుడిగానే కాకుండా, ప్రజలు మెచ్చిన ముఖ్యమంత్రిగా, పేదల సంక్షేమం కోసం అంకితభావంతో కృషి చేసిన మహానాయకుడిగా ఎన్టీఆర్ చరిత్రపుటల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారని అన్నారు. ప్రభుత్వం అంటే ప్రజలను భయపెట్టే యంత్రం కాదని, ప్రజలకు అండగా నిలిచే వ్యవస్థ అనే భావనను నాటిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. అలాంటి మహానాయకుడ్ని చూస్తూ తాను ఎదిగానని, ఈ రోజు ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీలో హోంమంత్రిగా బాధ్యతలు నిర్వహించే అవకాశం లభించడం తన జీవితంలో దక్కిన గొప్ప గౌరవమని మంత్రి అనిత పేర్కొన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. తెలుగు ప్రజల కలలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి అనిత స్పష్టం చేశారు.

## ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదు.. మహా శక్తి

- స్పీకర్ అయ్యన్నపాత్రుడు - నర్సీపట్నంలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ
- హాజరైన పలువురు రాజకీయ ప్రముఖులు
- రూ. 7.95 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**నర్సీపట్నం రూరల్, జనవరి 18, ( మనసులో మాట) :** విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారకరామారావు కేవలం ఒక వ్యక్తి కాదని, ఆయన ఒక మహా శక్తి అని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కొనియాడారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతిని పురస్కరించు కుని నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని బలిఘట్టం బీసీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని శనివారం ఘనంగా ఆవిష్కరించారు.
మార్కెట్ కమిటీ ఛైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా హాజరుకాగా, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, వి.ఎం.ఆర్.డి.ఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ తో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు.
రూ. 7.95 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. నర్సీపట్నం అగ్నిమాపక కేంద్రం నుంచి నాతవరం మండలం గన్నవరపు మెట్ట వరకు సుమారు 17 కిలోమీటర్ల మేర రోడ్ల మరమ్మతుల కోసం రూ. 7.2 కోట్లతో పనులకు శంకుస్థాపన చేశారు.అలాగే, ఉత్తర వాహిని సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద నిధుల కొరతతో అసంపూర్తిగా నిలిచిపోయిన కళ్యాణ మండపం నిర్మాణానికి వి.ఎం.ఆర్.డి.ఏ నిధులు రూ. 75 లక్షలు మంజూరు కావడంతో, ఆ పనుల పునఃప్రారంభానికి పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. నర్సీపట్నంలో ఆసుపత్రి, డిగ్రీ కళాశాల వంటి ఎన్నో అభివృద్ధి పనులకు ఎన్టీఆర్ ఎంతగానో సహకరించారని గుర్తుచేసుకున్నారు. పౌరాణికమైనా, సాంఘికమైనా ఏ పాత్ర వేసినా అందులో పరకాయ ప్రవేశం చేసి మెప్పించిన గొప్ప నటుడు ఎన్టీఆర్ అని ప్రశంసించారు. పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే (అతి తక్కువ సమయంలోనే) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత ప్రపంచ చరిత్రలో ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. మహిళలకు రాజకీయాల్లో రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా, ఆస్తిలో సగభాగం హక్కు కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే రూ. 400 కోట్లతో నర్సీపట్నాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని స్పీకర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, కార్యదర్శి లాలం కాశీ నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, జడ్పీటీసీ రమణమ్మ, స్థానిక మండల నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







## తెలుగు వారి ఆత్మగౌరవానికి, నర్సీపట్నం అభివృద్ధికి ప్రతీక ఎన్టీఆర్

- రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన మహనీయుడు
- నర్సీపట్నంలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి నివాళులర్పించిన టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్



**నర్సీపట్నం రూరల్, జనవరి 18, ( మనసులో మాట) :** తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ కొనియాడారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా నర్సీపట్నంలో గురువారం ఘనంగా నివాళు లర్పించారు. తొలుత పీనారిపాలెం సెంటర్‌లో పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి లాలం మురళీకృష్ణ ఆధ్వర్యంలో, అనంతరం ఎన్టీఆర్ స్టేడియంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి చింతకాయల విజయ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చింతకాయల విజయ్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ కేవలం ఒక వ్యక్తి కాదని, ఒక వ్యవస్థ అని అభివర్ణించారు. కిలో బియ్యం రూ. 2కే అందించడం, పేదలకు పక్కా ఇళ్లు నిర్మించడం, పటేల్-పట్వారీ వ్యవస్థను రద్దు చేసి మండల వ్యవస్థను తీసుకురావడం వంటి విప్లవాత్మక నిర్ణయాలు ఆయనకే సాధ్యమయ్యాయని అన్నారు. ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ సైతం.. చైతన్య రథం ద్వారా 9 నెలల్లోనే ప్రభుత్వాన్ని స్థాపించిన ఎన్టీఆరే దేశంలోనే 'మొట్టమొదటి పొలిటికల్ స్ట్రాటజిస్ట్' అని కీర్తించారని గుర్తు చేశారు. నర్సీపట్నం ప్రాంతానికి ఎన్టీఆర్ చేసిన సేవలను విజయ్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. 1983కి ముందు ఇక్కడ డిగ్రీ చదువుకునే సౌకర్యం లేదని, అయ్యన్నపాత్రుడు అభ్యర్థన మేరకు వెంటనే డిగ్రీ కళాశాలను ఎన్టీఆర్ మంజూరు చేశారని తెలిపారు. అలాగే పెంకుటింట్లో ఉన్న 40 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చడంతో పాటు, పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేసి ఏజెన్సీ ముఖద్వారమైన నర్సీపట్నానికి గుర్తింపు తెచ్చారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను చంద్రబాబు నాయుడు భుజాన వేసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నర్సీపట్నం నియోజకవర్గంలో పసుపు జెండా ఎగురవేసి, ఘన విజయం సాధించడమే ఎన్టీఆర్ కు మనం అర్పించే నిజమైన నివాళి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రమణమ్మ, టీడీపీ మండల నాయకులు, కౌన్సిలర్లు, ఇన్చార్జిలు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


## పాయకరావుపేటలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి




**పాయకరావుపేట జనవరి 18 మనసులో మాట..** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు పాయకరావుపేటలో టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వై జంక్షన్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు, పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు,రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి, గొర్రెల రాజబాబు,మజ్జూరి నారాయణరావు, గూటూరు శ్రీను,బొంది కాశీ విశ్వనాథ్, చింతకాయల రాంబాబు, ముంజులూరి దుర్గాప్రసాద్, చిరుకూరి పేర్రాజు పాల్గొన్నారు.

## భారతరత్న ప్రకటించాలి

- ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు



**మునగపాక, జనవరి 18, మనసులో మాట..** మండలంలో గల తిమ్మరాజుపేట గ్రామంలో స్వర్గీయ ఎన్టీ రామారావు 31 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర రోడ్లు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ నేటికీ రాష్ట్రంలో తిరుగులేని పార్టీగా మనుగడసాధిస్తుందని ఎంతో నీతి నిజాయితీలతో పరిపాలన సాగించిన స్వర్గీయ నందమూరి తారకరామారావుకు భారత ప్రభుత్వ తక్షణమే భారతరత్న అవార్డు ప్రకటించి అయినను గౌరవించాలని నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, బీవీ రమణ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చదువుకున్న బడికి పూర్వ విద్యార్థుల సాయం

- పలు అభివృద్ధి పనులకు 3 లక్షలు వ్యయం - వేగవంతంగా చేపడుతున్న పనులు




**దేవరాపల్లి, జనవరి 18, (మనసులో మాట) :** ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడే కలిశాము.. చదువులమ్మ చెట్టు నీడలో అన్న ఓ సినీ కవి చెప్పిన విధంగా 94 - 99 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు చదువుకున్న విద్యాలయానికి ఎంతో కొంత రుణం తీర్చుకోవాలన్న ఆలోచనతో ముందుకు వచ్చారు. ఒకటి కాదు, రెండు కాదు, మూడు లక్షల వ్యయంతో పాఠశాల అభివృద్ధికి సిద్ధపడ్డారు. చదువుకున్న బడికి ఏదో చేయాలన్న ఆలోచన రాగానే చేయి చేయి కలిపి వెంటనే ఆచరణలోకి దిగారు. పాఠశాలకు శాశ్వతంగా నిలిచిపోయే విధంగా పనులు చేపట్టాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు పాఠశాలలో సాంస్కృతిక కళావేదిక నిర్మాణం, పక్క పక్కన తరగతి గదుల మధ్యన ఉన్న ఖాళీ స్థలంలో అపరిశుభ్రతను తొలగించి ఆ స్థలంలో 135 అడుగుల సిమెంట్ ప్లాట్ పాం (అసెంబ్లీ గ్రౌండ్)ను నిర్మించా లని ప్రణాళిక వేశారు. విద్యార్థులకు సంక్రాంతి సెలవులు రావడంతో వెను వెంటనే పనులు ప్రారంభించా రు. ప్రస్తుతం దాదాపు పనులు పూర్తికానున్నాయి. పనులు పూర్తయిన వెంటనే జనవరి 26న జిల్లా కోఆర్డినేటర్ చేతుల మీదుగా ఆవిష్కరణకు సిద్ధమవుతున్నారు. అదే రోజు పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశం నిర్వహించను న్నట్లు 1994 -99 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు తెలిపా రు. ఇక్కడ జరుగుతున్న పనులను పూర్వ విద్యార్థి, మాజీ తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఉల్లి శ్రీను పర్యవేక్షిస్తు న్నారు. పూర్వ విద్యార్థు లు తమ సహకారం తో పాఠశాలకు శాశ్వత పనులు చేప ట్టేందుకు పాఠశాల ప్రిన్సిపాల్ విక్టర్ పాల్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పూర్వ విద్యార్థులకు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.





మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక





మాడుగుల లో ఎన్టీఆర్ 30వ వర్ధంతి

# ఎన్టీఆర్ తెలుగు ప్రజలపై చెరగని ముద్ర

### అలాగే 300 చిత్రాలు నటించి న ఘనత తనదే

**వి మాడుగుల జనవరి 18 (మనసులో మాట)..** విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) గారి 30వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం మండల కేంద్రమైన మాడుగులలో టిడిపి నాయకులు నిర్వహించారు ఈ సందర్భంగా పుప్పాల అప్పలరాజు, అద్దిపెల్లి జగ్గారావు తదితరులు మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన 'అన్నగారు' భౌతికంగా మనకు దూరమై నేటికి సరిగ్గా మూడు దశాబ్దాలు పూర్తయ్యాయి అన్నారు.

**ఎన్టీఆర్ తెలుగు ప్రజలపై చెరగని ముద్ర వేశారు...**
దాదాపు 300 చిత్రాలలో నటించి, ముఖ్యంగా రాముడు, కృష్ణుడు వంటి పౌరాణిక పాత్రల ద్వారా తెలుగువారికి ఆరాధ్య దైవంగా నిలిచారు. 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి, కేవలం 9 నెలల్లోనే అధికారాన్ని కైవసం చేసుకుని చరిత్ర సృష్టించారు.2 రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, మరియు పక్కా గృహాల వంటి పథకాలతో పేదల గుండెల్లో 'అన్న'గా నిలిచిపోయారు.ఢిల్లీ స్థాయిలో తెలుగు జాతి ప్రాధాన్యతను చాటిచెప్పి, వెనుకబడిన వర్గాలకు రాజకీయాల్లో పెద్దపీట వేశారు.ఆయన 1996 జనవరి 18న హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. ఆయన భౌతికంగా లేకపోయినా, ఆయన ఆశయాలు మరియు స్ఫూర్తి తెలుగు ప్రజలతో ఎప్పటికీ ఉంటాయని నేటి తరం స్మరించుకుంటోంది అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు టిడిపి మండల అధ్యక్షులు మందరపు సన్యాసిరావు, కింతలి పిఎసిఎస్ అధ్యక్షులు మరియు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఉండూరు దేవుడు, టిడిపి పట్టణ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీరావు, హాస్పటల్ కమిటీ సభ్యులు లెక్కల కాశిబాబు, మండల కార్యదర్శి పుప్పాల రమేష్, మండల సతీష్, అప్పాన భాస్కరరావు, చింతలాడ మూర్తి, ఢిల్లీ నానాజీ, మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ కు నివాళు లర్పించారు.

## ఘనంగా శ్రీ దుర్గాల అమ్మవారి తీర్థ మహోత్సవం



**వి మాడుగుల జనవరి 18 (మనసులో మాట)..** మాడుగుల మండలంలోని ఎం కోడూరు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ దుర్గాల అమ్మవారి తీర్థ మహోత్సవాన్ని ఆదివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారిని పట్టు వస్త్రం లతో, వెండి బంగారు ఆభరణాలతో,పూలమాలలతోనూ అలంకరించి కుంకుమ పూజలు అభిషేకములు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద చిడతల భజనలు ఆదిమవాసి దింసా నృత్యం ఏర్పాటు చేశారు. అమ్మవారిని గ్రామస్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని పూజలు నిర్వహించారు. రాత్రికి బుర్రకథ అంటే సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలను ఆలయ కమిటీ అందించింది.

# లచ్చన్నపాలెంలో తెదేపా ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి



**మాకవరపాలెం జనవరి 18 (మనసులో మాట)..** మాకవరపాలెం మండలం లచ్చన్నపాలెం గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.
ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆర్.వై. పాత్రులు ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్టీఆర్ గారి సేవలను స్మరించుకున్నారు. లచ్చన్నపాలెం గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ పోతల అప్పలనాయుడు, యూనిట్ ఇన్‌చార్జి పోతల రాంబాబు, మిల్క్ సొసైటీ మాజీ అధ్యక్షులు కన్నూరు వెంకటరమణ, మిల్క్ సొసైటీ అధ్యక్షులు చిటికెల శ్రీనివాసరావు, టిడిపి పార్టీ బూత్ కమిటీ ఇన్‌చార్జ్ పోతల రాధాకృష్ణ, పోతల శివరామ, లాలం సత్తిబాబు, మాసారు శ్రీనివాసు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎన్టీఆర్ గారికి ఘన నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ స్థాపకుడు ఎన్టీఆర్ గారు పేదల సంక్షేమం, తెలుగు జాతి గౌరవం కోసం అహర్నిశలు కృషి చేసిన మహానేత అని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు

# డి గొట్టివాడ పంచాయతీలో సొంత నిధులతో సిమ్మెంట్ బల్లలు ఏర్పాటు




**విమాడుగుల జనవరి 18 (మనసులో మాట)..** మండలలో డి గొట్టివాడ పంచాయతీ పరధిలో గొట్టి వాడ. ఒకే శ్రీ రాంపురం గ్రామాల్లో నియోజకవర్గ శాసన సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి. ఆశీస్సులతో స్థానిక తెలుగు దేశం గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు బొబ్బిలి సత్తి బాబు. గుమ్మాల గోవింద. లు ప్రజలు సౌకర్యార్థం తమ సొంత నిధులతో స్థానిక కూటమి నాయకుల సహాయ సహకారాలతో 40 సిమ్మెంట్ బల్లలను ఏర్పాటు చేసారు.ఈ రెండు గ్రామాల్లో ప్రజలు కూర్చునే ప్రదేశాల్లో వీటిని ఏర్పాటు చేయడంతో పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల్లో సొంత డబ్బులతో ఏర్పాటు చేయడంతో పలువురు అభినందిస్తున్నారు. శు క్రవారం సాయంత్రం ఈ బల్లలను స్థానిక కూటమి నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో జనసేన గ్రామ శాఖ అధ్యక్షుడు దండి రమణ. మాజీ సర్పంచ్ చుక్కల బాలరాజు.మరియు కూటమి నాయకులు ఎస్ రమణ. కె నూకరాజు. కొయ్యాల రమణ. ఆచారి. ఎస్ కొండబాబు. పుట్టా ప్రభాకర్. పాము గాటీలు. పాము రాజుబాబు. పాము వెంకటరమణ. పి సత్తిబాబు. వి సత్యం నాయుడు. ఎస్ రమణ బాబు. సి హెచ్ అప్పారావు. సి హెచ్ మోహన్. ఓంద్రు బీము నాయుడు. ఏ దొరబాబు. సానా పతి వెంకట రావు. ఎస్ బాబూజీ. సానా పతి గోసమ్మ నాయుడు.జనపరెడ్డి గోసన్న. గుడిసె పైడియ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్. రాయవరం మండలంలో ఎన్టీఅర్ కు ఘన నివాళి




**ఎస్. రాయవరం, జనవరి 18 (మనసులో మాట) :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, నవరసనట సార్వభౌముడు, స్వర్గీయ మాజీముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా మండలంలోని పలుగ్రామాల్లో తెలుగుదేశంపార్టీనాయుకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. అడ్డురోడ్డు జంక్షన్ వద్ద ఉన్న ఎన్టీఅర్ విగ్రహానికి మండలంలోపలువురు నాయుకులు పులమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ పేదప్రజలుకోసం ఏర్పాటు చేసినపార్టీ తెలుగుదేశం అన్నారు. అన్న ఎన్టీఆర్ ఆశయాలకుఅనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్వర్యం టిడిపిపార్టీ ఉన్నత స్థాయిలో పనిచేస్తుందన్నారు. తెలుగువారి ఆత్మ గౌరవప్రపంచానికిచాటిన ఘనత ఎన్టీఅర్ దేనన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి కె. వెంకట లక్ష్మి, జెడ్పీటిసి కె. దేవి,టిటిపి మండల అధ్యక్షుడు అబద్దం, మాజీమండల అధ్యక్షుడు వినోద్ రాజు టిడిపినేతలు గుర్రంరామకృష్ణ, అల్లునర్సింహామూర్తి, బోలిశెట్టి గోవిందరావు. సోమిరెడ్డినూకరాజు, కొణతాల శ్రీనివాసరావు, వంగలపూడిగోవిందరావు, అల్లు మోహన్, ఎన్. వెంకట్రాజు, ప్రత్తిపాటి సత్యనారాయణ, సుధాకర్, కోరా రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కూటమి నాయకులు



**నాతవరం జనవరి18( మనసులో మాట)..** నాతవరం ఈరోజు నాతవరం గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నాతవరం మెయిన్ రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కూటమి నాయకులు నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్టీఆర్ సినిమా చరిత్రలో మకుటం లేని మహారాజుని. సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు అనే సూక్తిని మొదటిసరిగా రాజకీయలకు పరిచయం చేసిన మానవతావాది... నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహానీయుడు ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగ్యస్వామ్యం కల్పించిన సమతవాది... స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త ఎన్టీఆర్ అని చెప్పారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి సుపరిపాలనతో అధికారం అంటే పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం పరిచిన మహనీయులు ఎన్టీ రామారావు కార్యకర్తలు అందరూ తన ఆశయాన్ని ఎన్టీఆర్ సూచనలు గుర్తులో పెట్టుకొని పార్టీకి పనిచేయాలని చెప్పారు. తాండవ మాజీ ప్రాజెక్టు చైర్మన్ పారుపల్లి కొండబాబు గారు స్టేట్ ఎస్సీ సెల్ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడియ్య గారు. మండల తెలుగు యువత ప్రెసిడెంట్ సాయి. తాండవ కాలువ డిసి నెంబర్ పారుపల్లి దాసు నేతల విజయకుమార్. గ్రామ పార్టీ ప్రెసిడెంట్ పైల సూరిబాబు. కోపరేటివ్ చైర్మన్ అపిరెడ్డి మాణిక్యం. అంకంరెడ్డి నాన్న బాబు. కోపరేటివ్ మాజీ ప్రెసిడెంట్ శెట్టిసత్యనారాయణ జీవిరెడ్డి రాజబాబు. ఇటంశెట్టి సీతారామమూర్తి శెట్టి లోవ.నానాజీ. గోపి. బంగారు సూరిబాబు ఎన్నారై పైల వెంకటరమణ. పారుపల్లి కిరణ్. సుర్ల నాగబాబు అపిరెడ్డి శివాజీ పినిరెడ్డి పండు. ఇటంశెట్ట అప్పలనాయుడు. శెట్టి నాయుడు. బూతు ఇన్చార్జిలు కార్యకర్తలు ఎన్టీ రామారావుకి నివాళులర్పించడం జరిగింది.

# స్నేహ బంధము ఎంత మధురం అది చెదిరిపోదు కరిగిపోదు జీవితాంతం

### - 2010, 2011 సంవత్సరంలో 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు




**మునగపాక, జనవరి 18, మనసులో మాట..** మునగపాక జిల్లా పరిషత్ హై స్కూల్లో 2010, 2011సంవత్సరంలో 10వ తరగతి చదివిన బ్యాచ్ విద్యార్థులు మునగపాక జిల్లా పరిషత్ హై స్కూల్లో ఆత్మీయ సమావేశం నిర్వహించుకు న్నారు. ఎన్నోసంవత్సరాలుగా ఎక్కడో సుదూర ప్రాంతాల్లో ఉద్యోగ వ్యాపారాల రీత్యా స్థిరపడిన వారంతా ఒకచోట చేరి ఆత్మీయ సమావేశం చేసుకున్నారు. ఎక్కడెక్కడో ఉండి ఒక చోటికి చేరి ఒకరినొకరు పలకరించి పులకరించి పోయారు. ఆత్మీయ లింగణం చేసుకున్నారు. చిన్ననాటి చిలిపి శ్రేష్టలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఏరా పిల్లలు ఎలా ఉన్నారు, ఏమి చేస్తున్నారు. ఆరోగ్యం ఎలా ఉంది అని కుశల ప్రశ్నలతో ముచ్చటించుకున్నారు. విద్య నేర్పిన గురువులను ఆట పట్టించిన వైనాన్ని నెమరు వేసుకున్నారు. స్నేహమేరా జీవితం, స్నేహమేరా శాశ్వతం అంటూ పాటల పాడుకున్నారు. విద్య నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించుకున్నారు. గురువుల ఆశీస్సులు పొందారు. పాఠశాలకు ఎంతో కొంత సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. మనతో చదువుకున్న కుటుంబాల పిల్లలకు ఇబ్బందులు ఉంటే వారికి సాయం చేయాలని ఆకాంక్షించారు. ఈ బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమావేశానికి ఆర్గనైజర్లుగా వంశీ, దిలీప్ కుమార్, రవిరాజ్, గిరీస్, కుమార్,ఆదివారం రోజంతా విద్యార్థులంతా తాము చదువుకున్న పాఠశాలలోనే ఆనందంతో సందడిగా గడిపారు.



## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీ రామారావు

**చీడికాడ, జనవరి 18, (మనసులో మాట)..** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ని చీడికాడ పిఎసిఎస్ అధ్యక్షులు గవిరెడ్డి జగన్నాథం అన్నారు మండలంలో అప్పలరాజు పురం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా పీఏసీఎస్ అధ్యక్షులు గవిరెడ్డి జగన్నాథం టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ ఈ సందర్భంగా జగన్నాథం మాట్లాడుతూ పేదలకు కూడు గూడు గుడ్డ అందించిన ఘనత ఎన్టీ రామారావుకే దక్కిందన్నారు పేదలకు కిలో రెండు రూపాయలు బియ్యం మద్యపానం నిషేధం అమలు చేసిన ఘనత ఎన్.టి.రామారావుకే దక్కిందన్నారు ఆయన ఆశయాలు కు అనుగుణంగా టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పనిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గవిరెడ్డి శ్రీనివాసరావు కురచా సురేష్ స్వామి రాళ్లపల్లి ఎర్రు నాయుడు దేముడు నాయుడు బొడ్డు నారాయణమూర్తి కాళ్ల అప్పలనాయుడు పాల్గొన్నారు

# కళా ప్రవీణ జాతీయ ప్రతిభా పురస్కారాలు

### ఎంపికైన శాస్త్రి, పెనుమత్స కృష్ణం రాజు, సౌజన్య కుమారి





**అనకాపల్లి టౌన్, జనవరి 18, మనసులో మాట..** తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ, గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్, శ్రీ శ్రీ కళావేదికల సంయుక్త సమాఖ్య ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కళా ప్రవీణ జాతీయ ప్రతిభా పురస్కారాలకు అనకాపల్లి ప్రాంతానికి చెందిన అధ్యాపకుడు, కవి, రచయిత, దర్శకుడు జి.ఎల్.శాస్త్రి, ఆధ్యాత్మిక ప్రవచనకర్త, అధ్యాపకురాలు అల్లాడ బాల సౌజన్యకుమారి, విద్య, సామాజిక సేవ, రచయిత, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ పెనుమత్స కృష్ణంరాజు లు ఎంపికయ్యారు. ఈ మేరకు శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు జి ఈశ్వరీ భూషణం ఆదివారం ఇక్కడ ఒక ప్రకటన విడుదల చేశారు. బుధవారం విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియం లో ప్రాచీన కవుల వారసులచే నిర్వహించే సాహితి, సంస్కృతిక పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమంలో వివిధ రంగాల్లో అక్షర సేవలు, సాహిత్యం, సంస్కృతిక సేవా కార్యక్రమాల రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో పలు రంగాల ప్రముఖుల చేతులు మీదుగా వీరిని సత్కరించి, అవార్డులు బహూకరిస్తున్నట్లు కళావేదిక జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం తెలియ జేశారు.

## పేద ప్రజల గుండెల్లో ఆరాధ్య దైవం స్వర్గీయ ఎన్.టి.రామారావు

### రాష్ట్ర రోడ్లు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు



**మునగపాక, జనవరి 18, మనసులో మాట..** అనకాపల్లి జిల్లా, యలమంచిలి నియోజకవర్గం, మునగపాక మండలం మునగపాకలో మునగపాక మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు విజయ్ ఆధ్వర్యంలో స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా ఘన నివాళుల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొని, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ కర్రి సాయికృష్ణ సహకారంతో పేదలకు 200 దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ప్రగడ నాగేశ్వరరావు స్వయంగా పేదల చేతుల మీదుగా దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ, మునగపాక పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జ్ విల్లూరి నూకనరసింగరావు, బిలా లక్ష్మణరావు, సబ్బి శ్రీనివాసరావు, బీసెట్టి నాగేశ్వరరావు, మొల్లి అప్పలరాజు, మల్ల శేషు పలువురు నేత్ర పాల్గొన్నారు



## నేడు జెబిపురం బి సింగవరం గ్రామాలలో పశు ఆరోగ్య శిబిరం

**చీడికాడ, జనవరి 18, (మనసులో మాట)..** మండలంలో జెబిపురం బి సింగవరం గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని చీడికాడ పశు వైద్యాధికారి రాఘవమ్మ తెలిపారు ఆమె ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఈ శిబిరంలో పశువులకు , దూడ పెయ్యలకు, గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు అందిస్తామని, గ్రామాలలో ఉన్న గొర్రెలు, మేకలు కోళ్లకు టీకా కార్యక్రమాలు నిర్వహించి అనారోగ్యంగా ఉన్న, ఎదకురాని, గర్భకోశ వ్యాధులున్న పశువులకు ఉచితంగా చికిత్సలు నిర్వహిస్తామన్నారు. ఈ పశు ఆరోగ్య శిబిరం లో నిర్వహించే కార్యక్రమాలు ఆవులు గేదెలు గొర్రెలు మేకలు పెయ్యలకు ఉచితంగా నట్టలు నివారణ మందులు పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు. ఉచితంగా గోమార్లు, పిడుదులు మందులు పంపిణీ చేస్తామన్నారు. గొర్రెలు మేకలు కోళ్లకు టీకాలు వేయడం జరుగుతుందన్నారు ఎద కు రాని, గర్భ కోశ వ్యాధులకు చికిత్సలు చేయడం జరుగుతుందన్నారు. అనారోగ్యం తో ఉన్న పశువులకు చికిత్సలు చేస్తామన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు

## పలుచోట్ల ఎన్టీఆర్ వర్ధంతి



**కోటవురట్ల (మనసులో మాట) జనవరి 18:** కోటవురట్లలో పలుచోట్ల ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. జల్లూరులో ఎన్టీఆర్ విగ్రహానికి జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, పాములవాకలో పీఏసీఎస్ చైర్మన్ వేచలపు భాస్కరరావు,కోటవురట్లలో ఎంపీటీసీ పుత్రేవు సూర్యారావు ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే బీకే పల్లిలో మండల టిడిపి అధ్యక్షుడు పెట్ల లింగన్నాయుడు,గొట్టివాడలో టీడీపీ నాయకుడు సుంకర బాబ్జి ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. కాశీనాయుడు మాట్లాడుతూ తెలుగువారి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన మహానీయుడు ఎన్టీఆర్ అన్నారు.ఆయన స్ఫూర్తితో పార్టీ శ్రేణులు పనిచేయాలన్నారు.ఆయన చూపిన బాటలో ముఖ్యమంత్రి చంద్రబాబు నడుస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీఆర్ అన్నారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా ఎన్టీఆర్ పనిచేసినట్లు పేర్కొన్నారు.
గత సంవత్సరం 4,650 మందిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు

## నేడు అల్లూరి జిల్లాలో డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు పర్యటన



**హుకుంపేట, జనవరి 18 (మనసులో మాట)..** ఉమ్మడి విశాఖపట్నం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (డీసీసీబీ) చైర్మన్ కోన తాతారావు సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లాలో పర్యటించనున్నారని హుకుంపేట సహకార సంఘం చైర్మన్ తంగుల మోహన్ దాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా పాడేరు, హుకుంపేట, జీకే వీధి మండలాల్లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను (పి ఏ సి ఎస్) ఆయన సందర్శించి, గిరిజన రైతాంగంతో నేరుగా ముఖాముఖి చర్చలు నిర్వహించనున్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న క్రాప్ రుణాలు, ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు కలిగిన రైతులకు అందుబాటులో ఉన్న బ్యాంకింగ్ సేవలు, ఆప్కాబ్‌నాబార్డ్ సహకారంతో అమలవుతున్న స్వయం ఉపాధి పథకాలపై రైతులతో అవగాహన కల్పిస్తారని తెలిపారు. గ్రామీణ ఆర్థికాభివృద్ధి, రుణాల సులభ లభ్యత, సహకార బ్యాంకుల బలోపేతం లక్ష్యంగా ఈ పర్యటన కొనసాగుతుందని, ప్రజాప్రతినిధులు మరియు బ్యాంకు అధికారులతో కలిసి స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని మోహన్ దాస్ వివరించారు. ఇది పూర్తిగా అధికారిక కార్యక్రమమని, ఉమ్మడి జిల్లాలోని జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

## తెలుగు వారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం

**- టీడీపీ మండల అధ్యక్షులు సతక బొంజు బాబు**



**హుకుంపేట, జనవరి 18 (మనసులో మాట)..** తెలుగు వారి ఆత్మగౌరవం కోసం ఆవిర్భవించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని హుకుంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సతక బొంజు బాబు అన్నారు. ఆదివారం హుకుంపేట మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి, తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బొంజు బాబు మాట్లాడుతూ తెలుగు జాతికి తరతరాలకు సరిపడే ఖ్యాతి, గౌరవాన్ని వారసత్వంగా అందించిన మహానీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. సినీరంగంలో తెలుగు వారి సత్తాను ప్రపంచానికి చాటిన నటసర్వభౌముడిగా, రాజకీయాల్లో ప్రజాస్వామ్యానికి కొత్త నిర్వచనం ఇచ్చిన ప్రజానాయకుడిగా ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. తెలుగుభాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ లక్ష్యంగా "తెలుగు వాడి ఆత్మగౌరవం"నే శ్వాసగా తీసుకుని తెలుగుదేశం పార్టీని స్థాపించిన దివ్యదర్శి ఎన్టీఆర్ అని అన్నారు. పేదల పక్షాన నిలబడి సంక్షేమ పాలనకు బాటలు వేసిన నాయకుడు ఎన్టీఆర్ అని, ఆయన ఆశయాలు తరతరాలకు మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు. ఎన్టీఆర్ చూపిన మార్గంలోనే తెలుగు జాతి అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తామని తెలుగుదేశం పార్టీ ప్రతిజ్ఞ చేస్తోందని తెలిపారు. టీడీపీ ప్రధాన కార్యదర్శి బొడ్డ శ్యామ్ సుందర్, సీనియర్ నాయకుడు మాజీ జీసీసీ చైర్మన్ శెట్టి లక్ష్మణుడు, మాజీ మండల అధ్యక్షుడు కొర్ర తులసీరావు, మాజీ ఎంపీటీసీలు పాడి బాలన్న, కంబిడి రాంబాబు, సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు సిరగం సూర్యకాంతం, మండల మహిళా అధ్యక్షురాలు అన్నపూర్ణ, మహిళా సీనియర్ నాయకురాలు సాగర సత్యవతి, పాతకోట గ్రామ కమిటీ అధ్యక్షుడు కొర్ర నరసింగరావు, బోయిని త్రినాథ్, తాడేపుట్టు సూపర్ సర్పంచ్ సోమేలి లక్ష్మయ్య, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు శంకర్, క్లస్టర్ ఇన్‌చార్జి జన్ని మత్స్యరాజు, యువ నాయకుడు పండు, తెలుగు రైతు అధ్యక్షుడు మాతే అప్పలకొండ, ఎస్టీ సెల్ అధ్యక్షుడు టీ సుబ్బారావు, ఉపాధ్యక్షుడు వి. కోటేశ్వరరావు, హుకుంపేట ఎంపీటీసీ కొమ్మ రమ, మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంక్షేమ సంఘాన్ని పటిష్టం చేయాలి

**- ప్రతి గ్రామంలో గ్రామ కమిటీ ఏర్పాటు చేయాలి**

**- జిల్లా యాదవ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సబ్బి శ్రీనివాసరావు**




**మునగపాక, జనవరి 18, మనసులో మాట..** మునగపాక మండల యాదవ సంఘం సమావేశం మండల అధ్యక్షులు మొల్లి సంతోష్ అధ్యక్షతన మునగపాక గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమముకు ముఖ్య అతిథిగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సబ్బి శ్రీనివాసరావు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామంలోనూ గ్రామ కమిటీలు ఏర్పాటు చేయాలని సంఘ సభ్యత్వాలు చేర్పించాలని ఈ నెల ఆఖరి నాటికి పిక్నిక్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎలమంచిలి నియోజకవర్గ కార్యదర్శి మొల్లి అప్పలరాజు వాడ్రాపల్లి, మండల ప్రధాన కార్యదర్శి పల్లారాజు రామగిరి, మండల గౌరవ అధ్యక్షులు పంచదారల చిన్న పైడయ్యా పాటిపల్లి, మండల ఉపాధ్యక్షుడు వెదురు తాతబాబు వెంకటాపురం, చొప్ప అప్పలనాయుడు వాడ్రాపల్లి, పళ్ళ సన్యాసిరావు పాటిపల్లి, మండల క్యాషీర్ కిల్లాడి నాయుడు రామగిరి. మండల కార్యదర్శిలు దేవర శివసూరి అప్పారావు మునగపాక, మొల్లి వెంకట్రావు వాడరాపల్లి, ధూళి పైడ్రాజు రామగిరి, వెదురు రాము రామగిరి, బంధం రఘురాం రామగిరి, కోయి శ్రీనివాసరావు నారాయడుపాలెం, కిల్లాని అప్పారావు నారాయడుపాలెం, సీమసిరి సంతోష్ పాటిపల్లి. మునగపాక గ్రామ యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు మొల్లి సన్యాసిరావు, పక్కుర్తి కాశి, కోళ్ల సీతారాం, బొల్లా రాము, దాఖరపు అచ్చి నాయుడు, మొల్లి రమణ, మొల్లి వెంకట, మొల్లి నూకరాజు, మునగపాక యాదవ్ సంఘం కుటుంబ సభ్యులు అందరు పాల్గొన్నారు.

## తెలుగు ఖ్యాతిని ఇనుమడింపజేసిన వ్యక్తి దివంగత నేత ఎన్టీఆర్



**కె. కోటపాడు, (మనసులో మాట) జనవరి 18:** ప్రపంచ నలుమూలల తెలుగు క్యాతిని ఇనుమడుంపజేసిన మహానేత దివంగత ఎన్. టి. రామారావు అని మాడుగుల శాసన సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావకుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా మండలంలో ఘనంగా నివాళు లర్పించారు. మండల కేంద్రం కోటపాడు మూడు రోడ్ల కోడళ్ళలో దొంగతనేత ఎన్టీఆర్ విగ్రహానికి సీనియర్ నాయకులు డోకల నరసింహమూర్తి , గ్రామ పార్టీ అధ్యక్షులు ఈర్లే రమేషు ఆధ్వర్యంలో జరిగాయి. అలాగే మండలంలో శివారు గొట్లాం గ్రామం లో ఎమ్మెల్యే బండారు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం శాసనసభ్యులు బండారు మాట్లాడుతూ పేదవాడి ఆకలి కేకల నుండి పుట్టుకొచ్చిన తెలుగుదేశం పార్టీని పేదల పార్టీగా వర్ణిస్తూ ప్రపంచం నలుమూలన దివంగత నేత పేరును స్మరించుకుంటూ ఉంటారని ఎమ్మెల్యే బండారు అన్నారు. క్లస్టర్ ఇన్చార్జ్ కొట్యాడ నారాయణరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ పి వి జి కుమార్. రుద్ర ఈశ్వరరావు, కంచిపాటి శ్రీను,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు జూ రెడ్డి రాము, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆర్. మహేష్, కసిరెడ్డి అప్పలనాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సోమవారం ఉదయం స్వామి వారి పెండ్లిరాట ఉత్సవం



**నక్కపల్లి జనవరి 18 మనసులో మాట.** తిరుమల తిరుపతి దేవస్థానముల అనుబంధ దేవాలయమైన అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతము పై స్వయం వ్యక్తం గా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి వార్షిక తిరు కళ్యాణ మహోత్సవములలో భాగంగా సోమవారం ఉదయం సాంప్రదాయబద్ధంగా నిర్వహించే పెండ్లి రాట ఉత్సవమునకు సంబంధించి దేవస్థానం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మాఘ శుద్ధ పాడ్యమి ఉత్తరాషాఢ నక్షత్ర యుక్త మీన లగ్నముందు ముహూర్తాన్ని అనుసరించి ఉదయం 11 గంటలకు స్వామివారి ఆలయంలో పెండ్లిరాట ఉత్సవాన్ని దేవస్థానం వైదిక సిబ్బంది నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 27వ తేదీ శుక్రవారం స్వామివారి వార్షిక కళ్యాణోత్సవం నిర్వహించనున్న నేపథ్యంలో ముందుగా ఈ పెండ్లి రాట ఉత్సవాన్ని నిర్వహించడం పూర్వం నుంచి వస్తున్న ఒక సాంప్రదాయమని ఆలయ ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వర ప్రసాదాచార్యులు చెప్పారు. స్వామివారి ఆలయంలో జరిగే ఉత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించ వలసిందిగా ఆయన కోరారు.

### ఎన్టీఆర్ 30వ జయంతి సందర్భంగా

## పాడేరులో ఘన నివాళులు

**- జిల్లా ఆసుపత్రిలో రోగులకు పాలు, రొట్టెల పంపిణీ**



**పాడేరు, జనవరి 18 (మనసులో మాట)..** స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ జయంతిని పురస్కరించుకుని అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో ఘన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పాడేరు పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి కిడారి శ్రావణ్ కుమార్, గిడ్డి ఈశ్వరి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎన్టీఆర్ ప్రజాసేవ, పేదల సంక్షేమానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేతగా ఎన్టీఆర్‌ను కొనియాడుతూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే తమ బాధ్యత అని తెలిపారు.

అనంతరం పాడేరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సందర్శించిన వారు అక్కడ చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. రోగులకు పాలు, రొట్టెలను పంపిణీ చేసి మానవతా భావాన్ని చాటారు. ప్రతి రోగి ఆరోగ్య పరిస్థితిని వ్యక్తిగతంగా అడిగి తెలుసుకుని, అవసరమైన వైద్య సదుపాయాలు అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని పరిశీలించారు. అలాగే ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో మాట్లాడి రోగులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, దారెలా సర్పంచ్ పాండురంగస్వామి, బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు, టీడీపీ సీనియర్ నాయకులు భవాని రాము, గోవింద్ మాస్టర్, చిట్టీ బాబు, మల్లేష్, మురళి, బుక్క జగదీశ్, మహిళా నాయకులు బొర్రా విజయరాణి, సుబ్బలక్ష్మి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.



## మూలపేటలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**- ఆవకాలవ చైర్మన్ ఆనంద సందేశ్ నాయుడు**

**మునగపాక, జనవరి 18, మనసులో మాట..** మండలంలో గల మూలపేట గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతి ని మూలపేట పంచాయతీ లో టీడీపీ నాయకులు జే కే బ్రదర్స్ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. టీడీపీ నాయకులు అనకాపల్లి అవకాలువ చైర్మన్ ఆడారి ఆనంద్ సన్యాసి నాయుడు చేతులు మీదుగా పూల మాల వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమం లో పెంటకోట మహేష్,ఆడారి రామకోటి,ఆడారి కాశీ బేశెట్టి మధు, శరగడం నాగేశ్వరావు,భీశెట్టి నగేష, కాంద్రుల ఆదినారాయణ,యల్లాపు రాజు,కనీసెట్టి బుజ్జి, మొల్లేటి రమణ, కనీసట్టి శివ, కె గణేష్, బొడ్డేటి మహేష్ కెడీలర్, కె రాము ఆళ్ల వెంకట్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

## జైనాయుడుపాలెంలో శ్రీశ్రీశ్రీ గౌరి పరమేశ్వరుల జాతర మహోత్సవం



**రోలుగుంట మనసులో మాట, జనవరి 18..** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం జె నాయుడుపాలెం గ్రామంలో సంక్రాంతి సంక్రాంతి సంబరాలులో భాగంగా గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలు గ్రామ ప్రజలను ఆకర్షించడానికి. మహిళలు, చిన్న పిల్లలతో కలిసి ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహించారు. సాంప్రదాయ ఆటలు, ముగ్గుల కళలతో గ్రామం మొత్తం రంగుల పందేలా మారింది. ఈ పోటీల్లో పాల్గొన్నవారికి బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేసి, అందరినీ ప్రోత్సహించారు. అలాగే, జనవరి 17న శనివారం గౌరీ పరమేశ్వరుల తీర్థ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వివిధ సాంస్కృతిక సాంప్రదాయ నృత్యాలు, కార్యక్రమాలు, కోలాటాలతో హైందవ సంప్రదాయం అద్దం పట్టేలా నిర్వహించారు. గ్రామస్తులు, చుట్టుపక్కల ఊర్ల నుంచి వచ్చిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. గౌరీ పరమేశ్వరుల వైభవ దర్శనం అందరినీ ఆనందంలో ముంచెత్తింది. మరుసటి రోజు, జనవరి 18న ఆదివారం గౌరీ పరమేశ్వరులకు భారీ స్థాయిలో సారీ, చీరలు సమర్పించి, మొక్కుబడులు తీర్చుకున్నారు. గ్రామ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన బంధువులు కలిసి భారీ నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తీర్థానికి విచ్చిన ప్రతి భక్తుడికి ఎటువంటి ఆటంకం లేకుండా అన్ని సదుపాయాలు క్రమబద్ధీకరించారు కార్యక్రమ నిర్వాహకులు. అలాగే, తీర్థంలో ఎలాంటి అసాంఘిక చర్యలు జరగకుండా కమిటీ సభ్యులు, పోలీస్ శాఖ అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. భద్రతా ఏర్పాట్లు బాగా ఉండటంతో కార్యక్రమం అంధకారం లేకుండా సుగమంగా జరిగింది. ఈ మహోత్సవాలు గ్రామంలో సామరస్యం, భక్తి భావాలను మరింత పెంచాయని స్థానికులు చెప్పుకొచ్చారు.

## అప్పల రాజు కుటుంబ సభ్యులుకు కాకినాడ జిల్లానేతలు పరామర్శ



**ఎస్.రాయవరం, జనవరి 18,(మనసులో మాట):** పిడియాక్ట్ క్రింద అరెస్టు అయిన సిపిఎం జిల్లాకార్యవర్గ సభ్యుడు ఎం. అప్పలరాజు కుటుంబసభ్యులును కాకినాడ జిల్లా సి ఐటియు అధ్యక్షుడు శేషుబాబతోపాటు జి. అప్పిరెడ్డి, పద్మ శ్రీనివాస్ తదితరులు ఆదివారం పరామర్శించారు. మండలంలోని ధర్మవరం గ్రామంలోని అప్పలరాజు ఇంటికివెళ్ళి ఆయన భార్య, తల్లి ని కలిసి వారికిధైర్యం చెప్పారు. ఈ సందర్బంగా స్థానిక విలేకర్లు తో శేషుబాబుమాట్లాడుతూ ప్రజలపక్షాన పోరాడే సిపిఎంనేత అప్పలరాజు నుఅరెస్టుచేయడం దుర్మార్గం అన్నారు. రౌడీషీటర్లు, గంజాయిస్మగ్లర్లు పైపెట్టే పిడియాక్ట్ నుప్రజలపక్షాన పోరాటంచేసే నాయుకుడుపై పెట్టిజైలుకు పంపడం ప్రభుత్వ కక్షసాధింపుచర్య అనిఅరోపించారు. వెంటనే అప్పలరాజునువిడుదల చేయాలనీ, లేకుంటే అప్పలరాజుఅరెస్టుకు నిరసనగా ఉద్యమం ఉధృతంచేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పాటిపల్లి పంచాయితీలు ఎన్టీఆర్ వర్ధంతి

**యూనిట్ ఇన్సర్చ్ ఆడారి జగన్నాధ రావు ఆధ్వర్యంలో**



**మునగపాక, జనవరి 18, మనసులో మాట..** ఎలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మరియు రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ప్రగడ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మంగళవారం పేట తాటిపల్లి గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొల్లేటి సత్యనారాయణ , మరియు టిడిపి గ్రామ శాఖ ఆడారి అబ్బాయి నాయుడు మరియు మండల జనసేన నాయకులు ఆడారి గోవిందరావు, మరియు పాటిపల్లి టిడిపి యూనిట్ ఇన్చార్జ్ జగన్నాధ రావు, మరియు జనసేన నాయకులు గొల్లవిల్లి త్రిమూర్తులు, మరియు బిజెపి నాయకులు బిశెట్టి అప్పలనాయుడు ,టిడిపి నాయకులు కోయిలడ పరుశురాం, టిడిపి గ్రామ సెక్రెటరీ కోయిలాడ రాజు మరియు టిడిపి అభిమానులు గ్రామ ప్రజలు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జరిగింది.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక






# గత సంవత్సరం 4,650 మందిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు


**విజయనగరం (మనసులోమాట) జనవరి 18 :** జిల్లాలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ జనవరి 18న వాహనదారులను హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురవ్వడం లేదా ఇతర వాహనాలను ఢీ కొట్టి ప్రమాదాలకు కారకులవుతున్నారన్నారు. ఇటువంటి వాహనదారులను కట్టడి చేసేందుకు ప్రతీ రోజూ నిర్వహిస్తున్న విజిబుల్ పోలీసింగులో ప్రత్యేకంగా డ్రైవ్ చేపడుతున్నామన్నారు. మద్యం సేవించి ప్రమాదాలకు కారకులవుతున్నారన్న విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తున్న న్యాయస్థానాలు కూడా మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులపై కఠిన చర్యలకు ఉపక్రమిస్తున్నాయన్నారు. ఇటీవల మద్యం సేవించి పోలీసులకు పట్టుబడిన డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో సుమారు 100 మంది నిందితులను జైలుకు పంపడం జరిగిందని, కొంతమందికి జైలు శిక్షతో పాటు రూ.10వేలు చొప్పున జరిమానా కూడా విధిస్తున్నారని తెలిపారు. మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులకు జిల్లా పోలీసులు కౌన్సిలింగు నిర్వహించి, రహదారి ప్రమాదాలకు కారకులు కావద్దని, ప్రమాదాలకు గురవ్వదని, తమపై ఆధారపడి జీవించే భార్య, పిల్లలు, ఇతరకుటుంబ సభ్యుల గురించి ఆలోచించాలని కౌన్సిలింగు నిర్వహిస్తున్నారని జిల్లా ఎస్పీ తెలిపారు. గత సంవత్సరం 4,650 మందిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదుచేసామన్న జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్.

# డోర్ టు డోర్ కార్యక్రమంలో ఉత్తమ యూనిట్ ఇన్‌చార్జ్‌గా కేతిరెడ్డి చిరంజీవి



**మాకవరపాలెం జనవరి 18 (మనసులో మాట)** మాకవరపాలెం మండలం: సూపర్ పరిపాలనలో తొలి అడుగుగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన డోర్ టు డోర్ కార్యక్రమంలో ఉత్తమ యూనిట్ ఇన్‌చార్జ్‌గా ఎంపికైన మాకవరపాలెం మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ కేతిరెడ్డి చిరంజీవి విశిష్ట గౌరవం అందుకున్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ తరపున అందజేసిన ప్రశంసా పత్రమును రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ చేతుల మీదుగా కేతిరెడ్డి చిరంజీవి స్వీకరించారు. గ్రామస్థాయి నుంచి ప్రజలతో నేరుగా మమేకమై పార్టీ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలకు చేరవేయడంలో కేతిరెడ్డి చిరంజీవి చూపిన అంకితభావం, కార్యదక్షతకు గుర్తింపుగా ఈ అవార్డు లభించిందని పార్టీ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేతిరెడ్డి చిరంజీవి అభినందించారు. ఈ గౌరవం మాకవరపాలెం మండలంలో టీడీపీ శక్తిని మరింత బలోపేతం చేస్తుందని వారు పేర్కొన్నారు.

# సీనియర్ తెలుగుదేశం నాయుకుడు మృతి



**ఎస్. రాయవరం, జనవరి18,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయుకుడు, ధర్మవరం మాజీ సర్పంచ్ తుమ్మల అప్పారావు అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. అప్పారావు ధర్మవరం గ్రామసర్పంచ్ గా, ఏటికొప్పాక సహకారచెక్కర ఫ్యాక్టరీ పాలకవర్గం సభ్యుడుగా పనిచేసారు. చెరుకురైతులు సమస్యలు పోరాడారు. తెలుగుదేశంపార్టీసీనియర్ నాయుకుడైన అప్పారావు గత కొంతకాలంగా అనారోగ్యం కుగురుఅయ్యారు. ఆయన మృతి కిగ్రామస్తులుతోపాటు పలువురు తెలుగుదేశం పార్టీనాయుకులు సంతాపంవ్యక్తంచేసారు.

# ఎన్టీఆర్ సేవలు ఎనలేనివి



**నక్కపల్లి జనవరి 18 మనసులో మాట..**స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి సేవలు ఎనలేనివని పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నక్కపల్లి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్టీ రామారావు వెండితెర్న ఏలిన నాయకుడే కాకుండా ప్రజలు మెచ్చిన జనరంజకమైన పాలన అందించి అందించి ప్రజల మనసులో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గింజల లక్ష్మణరావు, పాయకరావుపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, వెలగ శ్రీను, కర్రీ వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**ఉద్దండ పురం గ్రామంలో....**

మండలంలోని ఉద్దండ పురం గ్రామంలో ఆంజనేయస్వామి గుడి ప్రక్కగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ గొప్ప నాయకుడని పేద ప్రజల గుండెల్లో ఎప్పుడూ నిలిచి ఉంటారని అన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు తుమ్మల వెంకటరమణ, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుర్ర బాబ్జి, పీకేటి చినరాజారావు, తుమ్మల శ్యామ్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమం



**దేవరాపల్లి, జనవరి 18, (మనసులో మాట) :** టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు సేవలు చిరస్మరణీయమని టీడీపీ పార్టీ రావికమతం మండల పరిశీలకుడు, దేవరాపల్లి మండల మాజీ అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ అన్నారు. మండలంలోని ఎన్ గజపతినగరంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎం.అలమండ తెదేపా సీనియర్ నాయకుడు పోతల నాయుడు మాట్లాడుతూ భారతరత్న పురస్కారానికి ఎన్టీఆర్ కు అన్ని అర్హతలున్నా ఇంకా ఆలస్యం కావడం ఎంతో దురదృష్టకరమన్నారు. సంక్షేమ పథకాలకు ఆధ్యుడైన ఎన్టీఆర్ తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని చెప్పారు. అలాగే రైవాడలో వారాధి అప్పారావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆరాధ్యదైవం యుగపురుషుడు నందమూరి తారక రామారావు అని, తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు అన్న ఎన్టీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమాలలో పార్టీ సీనియర్ నాయకులు కర్రి నాయుడు, చల్లా నానాజీ, పాచిలి కృష్ణ, తమడాన ప్రసాద్, బండారు శ్రీరామ్మూర్తి, ముక్కు ఈశ్వరరావు, బొడ్డు నరసింహ పాత్రుడు, సిరికి సన్యాసినాయుడు, సిరికి శ్రీనివాసరావు, దాయిరి దేముడు, ములగుమ్మి నారాయణ, రైవాడలో గట్రెడ్డి కొండలరావు, చల్లా శ్రీను, చల్లా రామకృష్ణ, వారాది రమణ, వారది కృష్ణ, చెల్లి బోయిన తాతయ్యలు, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మండలంలో ఎన్టీఆర్ 30 వ వర్ధంతి వేడుకలు...

## కశింకోటలో ఎన్టీఆర్ కు నివాళులు అర్పించిన మాజీ శాసనసభ్యులు...పీలా గోవింద సత్యనారాయణ



**కశింకోట జనవరి 18 మనసులో మాట:** మాజీ ముఖ్యమంత్రి నవరస నటసార్వభౌముడు పద్మభూషణ్ అవార్డు గ్రహీత నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు మండలంలోనీ కశింకోట, జమాదుల పాలెం, ఏనుగు తుని నరసింగపల్లి చింతలపాలెం గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు . కశింకోట లో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.మండలంలో ఇతర గ్రామాల్లో విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి అమరహే ఎన్టీఆర్ అమరహే అంటూ జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేశారు. కొన్ని గ్రామాల్లో పేదలకు బట్టలు పంపిణీ చేశారు. స్వర్గీయ నందమూరి రామారావు రాజకీయ,సినిజీవితంలో ముఖ్య ఘట్టాలకోసం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు , వేగి గోపి,మహిళా నాయకురాలు పెదపాటి కళ్యాణి ,, జమాదులు పాలెం మాజీ సర్పంచ్ ఒమ్మి కోటేశ్వరరావు, జమాదుల పాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు మొల్లి రమణ, ఒమ్మి శ్రీనివాసరావు,గొంతిన చిరంజీవి, పిఎసిఎస్ అధ్యక్షులు మజ్జి కుమార్, కర్రి దుర్గి నాయుడు ,మండల ఐ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జెర్రిపోతుల నూకునాయుడు, చందనాల రాజు,ఆనల తాతీల్ నాయుడు, మరియు కూటమి నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం





**డుంబ్రిగూడ, జనవరి 18 (మనసులో మాట) :** మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం చాపరాయిలో రహదారి ప్రమాదాల నివారణపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారి భద్రతపై ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని డుంబ్రిగూడ ఎస్ఐ సురేష్ తెలిపారు. స్థానిక గిరిజనులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులకు రహదారి భద్రతకు సంబంధించిన ముఖ్య సూచనలు వివరించి, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం, అధిక వేగాన్ని నివారించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ.. చాపరాయి పర్యాటక కేంద్రంలో వారాంతాలు, పండుగ రోజుల్లో పర్యాటకుల రాకపోకలు అధికంగా ఉంటాయని తెలిపారు. ఈ సమయంలో అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతు న్నాయన్నారు. వాహనదారులు వేగ నియంత్రణ పాటిస్తూ, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా అనుసరించి సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. రహదారి భద్రతపై ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్యమని, చిన్న నిర్లక్ష్యం ప్రాణాపాయానికి దారి తీస్తుందని హెచ్చరించారు.

# సభక్తికంగా పురందర దాస ఆరాధన



**విజయనగరం (మనసులోమాట ):** జనవరి 18::ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ నిర్వహణలో మఠం వీధిలో గల సర్ వేణుగోపాలస్వామి మఠంలో కర్ణాటక సంగీత పితామహులు అయిన పురందర దాసుల ఆరాధన సభక్తికంగా జరిగింది. ముందుగా అర్చకులు హృషికేశాచార్య వేదోక్తంగా ఆరాధన పూజ, ఉపచారాలు నిర్వహించారు. అనంతరం కార్యదర్శి డాక్టర్ మండపాక రవి, కె .సుబ్బారావు, సుధాకర్ కాళ్ళ నిర్మల తదితరులు పురందర దాసుల చిత్రపటానికి పూలమాలలు వేసి హారతులు ఇవ్వగా సంగీత కచేరీలు ప్రారంభం అయ్యాయి. గాత్ర కచేరీలు చేసిన సుబ్బారావు భానుమతి, సుశీల, శారదాద్వయం, శ్రీవల్లి, సుబ్బారావు, ఆలపించగా వయొలిన్ పై ఎం .ఈశ్వరమ్మ, భానుహర్ష సహకరించగా, డాక్టర్ మండపాక రవి, మహేశ్వర రావు, మృదంగములపై సహకరించారు. సభ్యులు సంగీతాభిమానులు, కార్యవర్గ సభ్యులు, విద్యార్థులు విశేషంగా పాల్గొన్నారు. కార్యక్రమం ఆద్యంతం ఎంతో అత్యంత బాగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ధన్వాడ రమణరావు స్మృత్యర్థం వారి కుమారులు సుధాకర్ సమర్పించారు.

# కుశర్లపూడిలో ఘనంగా ఎన్టీఆర్ 30 వ వర్ధంతి వేడుకలు



**రోలుగుంట మనసులో మాట జనవరి 18.**అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం కుశర్లపూడిలో ఎన్టీఆర్ 30వ వర్ధంతిని పురస్కరించుకుని స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. దీనిలో భాగంగా రామతీర్థం మరియు మేలుకొలుపులు సందర్భంగా కుశర్లపూడి గ్రామంలో మాజీ సర్పంచ్ గండి తాతాజీ నాయుడు ఆధ్వర్యంలో కబడీ పోటీలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ గండి సింహాద్రి చేతుల మీదుగా నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ మరియు అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈరోజు జరిగిన కబడ్డీ పోటీలకు అనకాపల్లి, నర్సీపట్నం గుండుపాల, రోలుగుంట గ్రామాల వాసులు నాలుగు జట్లు పాల్గొనడం జరిగింది. దీంట్లో భాగంగా మొదటి బహుమతి అనకాపల్లి వారసులు చింతకాయల శేఖర్ కు 5 వేలు, గుండు పాల వాసులు గొర్లు శ్రీనివాసరావుకు 5 వేలు, రెండవ బహుమతి 3 వేలు, మూడవ బహుమతి 2 వేలు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గండి సింహాద్రి తనయుడు గండి తాతాజీ నాయుడు, గొల్లు కన్నబాబు, కేతిరెడ్డి గంగునాయుడు, కేతిరెడ్డి జోగునాయుడు, కేతిరెడ్డి ఆదిమూర్తి, గోల్లు రమణ, పోలిరెడ్డి రమణ, పోలిరెడ్డి మూలయ్య నాయుడు, కేతిరెడ్డి రాజబాబు, చుక్కల శివ, గగనం మురలి, గొల్లి నాగేశ్వరరావు,గొల్లు చిరంజీవి, గొర్లు రాజబాబు, ద్వారపురెడ్డి రామకృష్ణ, వానపల్లి చిన్నబ్బాయి, చుక్క సత్తిబాబు, ఎస్ ప్రకాష్,గున్నంపల్లి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు





# తిమ్మరాజుపేటలో సందడిగా ముగిసిన సంక్రాంతి సంబరాలు

## - సేవకులకు సత్కారం చేస్తున్న గ్రామ పెద్దలు

**మునగపాక, జనవరి 18, మనసులో మాట..** అనకాపల్లి జిల్లా మునగపాక మండలం , తిమ్మరాజుపేట గ్రామంలో నిన్న జరిగిన సంక్రాంతి సంబరాలలో భాగంగా, పిల్లలకు, పెద్దలకు ,ముగ్గుల పోటీ, ఉట్టి కొట్టు గిఫ్ట్ పట్టు, కుర్చీల ఆట, బాలు బాస్కెట్ ఆట, ఎంతో వైభవంగా, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో, నూతనముగా ఎన్నుకోబడిన చైర్మన్ శ్రీ కొయిలాడ సూరిబాబు అధ్యక్షతన ఎంతో ఘనంగా జరిగినది.అందులో భాగంగా ఇద్దరు వ్యక్తులకు గ్రామ సేవకులుగా దొడ్డి కోటేశ్వరరావు, కాంద్రేగుల శ్రీను లకు సన్మానం చేయడం జరిగింది.గ్రామములో ప్రతి కార్యక్రమానికి నిస్వార్థంగా, ఇటువంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా, మీది నాది అనే తేడా లేకుండా, అన్ని కార్యక్రమాలలోనూ అనగా పుట్టుక, చావు పెళ్లి ప్రతీ కార్యక్రమానికి హాజరవుతూ తన సేవా కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తూ ఉన్నారు.మరియు నూతన చైర్మన్ గారికి సన్మాన కార్యక్రమం గ్రామ పెద్దల సమక్షంలో వైభవముగా జరిగినది. ఈ కార్యక్రమమునకు గ్రామ పెద్దలు, పిల్లలు, బంధువులు పాల్గొన్నారు .ఆట పోటీలు, ముగ్గుల పోటీలలో గెలుపొందిన పిల్లలకు, పెద్దలకు, బహుమతి ప్రధానోత్సవం చైర్మన్ గారి చేతుల మీదుగా ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమమునకు హాజరైన వారందరికీ చైర్మన్ ధన్యవాదములు తెలియజేశారు.

# నాలుగు గ్రామాలలో వైభవంగా తీర్థ మహోత్సవాలు



**దేవరాపల్లి, జనవరి 18, (మనసులో మాట) :** మండలంలోని పలు గ్రామాలలో గ్రామ దేవతలు, పేరంటాలమ్మ తీర్థాలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. నాగయ్యపేటలో గండి మారమ్మ అమ్మవారు, వాకపల్లిలో శ్రీరాములు, ఏ.కోత్తపల్లి, ముత్యమాంబ, వేచలం పైడితల్లి అమ్మవారి తీర్థాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ నాలుగు గ్రామాలలో తీర్థ మహోత్సవాలకు అధిక సంఖ్యలో ప్రజలు తరలి రావడంతో గ్రామీణ ప్రాంతాలు కళకళలాడాయి. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా ఆయా గ్రామాల కమిటీలు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ తీర్థాలను పురస్కరించుకొని నాగయ్య పేటలో కబడ్డీ పోటీలు, వాకపల్లిలో కబాడీ, వాలీబాల్ పోటీలు, ఏ. కొత్తపల్లిలో ముగ్గుల పోటీలు, మహిళల కోలాటం, విడతల పోటీలు నిర్వహించారు. ఆయా గ్రామాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. తీర్థం సందర్భంగా గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్ఐ వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

# దేవరాపల్లిలో ఎన్టీఆర్ కు ఘన నివాళి



**దేవరాపల్లి, జనవరి 18, (మనసులో మాట) :** మండల కేంద్రంలో ఆదివారం స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, కార్య కర్తలు నివాళులర్పించారు. సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మండల టీడీపీ అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రు నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ ఆయన రాజకీయ ప్రస్థానం, పేదల పట్ల చూపిన మమకారాన్ని నేతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అలమండ, దేవరాపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు గొర్లె గోవింద, పూడి సత్య రావు, గుల్లిపల్లి మురళి, గుల్లిపల్లి అర్జున రావు, అల్లు శ్రీనివాసరావు, కొల్లి ఈశ్వరరావు, సబ్బవరపు మాలిబాబు, పేరు నాయుడు, గవిరెడ్డి సింహ, బండారు అప్పలనాయుడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లక్ష్మినారాయణనగర్ లో ఎన్టీఆర్ వర్ధంతి



**అనకాపల్లి, జనవరి 18 (మనసు లో మాట):** అనకాపల్లి లక్ష్మి నారాయణనగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఆదివారం ఎన్టీఆర్ 30 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ సర్కిల్, రింగ్ రోడ్డు , మార్కెట్ యార్డ్ , పార్క్ సెంటర్ లలో గల ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి టిడిపి రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి దాడి రత్నాకర్ ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం లక్ష్మీనారాయణ నగర్ లోని టిడిపి పార్టీ కార్యాలయం లో ఎన్టీఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి మాజీ మంత్రి దాడి వీరభద్రరావు తదితరులు ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ తో తనకు ఉండే అనుభవాలను, అనుభూతులను పంచుకున్నారు. దాడి రత్నాకర్ మాట్లాడుతూ ఎన్టీ రామారావు జీవితం అందరికీ ఎంతో ఆదర్శప్రాయ మన్నారు. సీనియర్ టిడిపి నేతలు ప్రసంగిస్తూ అనకాపల్లి నియోజకవర్గంలో ఎన్టీఆర్ పేరు తో శాశ్వత నిర్మాణాలు చేపట్టిన ఘనత దాడి వీరభద్రరావు కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్ విల్లూరి పైడారావు, యువనాయకులు శిలపరశెట్టి బాబి, ఆళ్ల ప్రవీణ కుమార్, దొడ్డి రమణ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# వేసవి తాగునీటి కష్టాలకు చెక్

## ఫిబ్రవరి 1 నుంచి 'సమ్మర్ క్రాష్' కార్యక్రమం జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి ఆదేశం

విజయనగరం, (మనసులోమాట )::జనవరి 18: జిల్లాలో రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రజలకు తాగునీటి ఎద్దడి కలగకుండా ముందస్తు జాగ్రత్తగా 45 రోజుల పాటు 'సమ్మర్ క్రాష్' కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఫిబ్రవరి 1వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఈ ప్రత్యేక డ్రైవ్ ద్వారా జిల్లాలోని అన్ని ఆవాస ప్రాంతాల్లోని చేతి పంపులు, తాగునీటి పథకాలను యుద్ధ ప్రాతిపదికన తనిఖీ చేసి, మరమ్మతులు చేపట్టాలని స్పష్టం చేశారు. కలెక్టర్ తన ఆదేశాల్లో ప్రధానంగా తాగునీటి వనరుల పనితీరుపై దృష్టి సారించారు. జిల్లా పరిషత్, మండల పరిషత్ మరియు గ్రామ పంచాయతీల సమన్వయంతో క్షేత్రస్థాయిలో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. చేతి పంపులు చెడిపోయిన పక్షంలో మండల పరిషత్ నిధులతో 48 గంటల్లోగా వాటిని పునరుద్ధరించాలని, ఇందుకు అవసరమైన స్పేర్ పార్టులను ముందే మండల కేంద్రాల్లో సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. అవసరమైతే థర్డ్ పార్టీ ద్వారా అదనపు మెకానిక్‌లను నియమించుకోవాలని తెలిపారు. గ్రామీణ నీటి సరఫరా పథకాల మరమ్మతులకు గ్రామ పంచాయతీ ఫైనాన్స్ కమిషన్ నిధులను, సిపిడబ్ల్యు పథకాలకు జిల్లా పరిషత్ నిధులను వినియోగించి నిరంతర సరఫరాను నిర్ధారించాలని పేర్కొన్నారు. భూగర్భ జలాలు తగ్గిన ప్రాంతాల్లో చేతి పంపులకు అదనంగా రెండు పైపులు వేయాలని, ఎండిపోయిన బోర్ల విషయంలో సాధ్యమైనంత వరకు లోతు పెంచే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. తీవ్ర నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో రెవెన్యూ, ఎంపిడిఓ మరియు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో కూడిన బృందం ప్రైవేట్ వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకోవాలని, మరీ అనివార్యమైతేనే చివరి ఆప్షన్‌గా ట్యాంకర్ల ద్వారా నీటి రవాణా చేపట్టాలని తెలిపారు. తాగునీటి వనరులను వాల్టా చట్టం కింద రక్షించాలని, నీటి నాణ్యతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, ముఖ్యంగా పశువుల దాహార్తిని కూడా పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ గుర్తించిన సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను జిల్లా స్థాయి 'డ్రౌట్ మానిటరింగ్ సెల్' కు నివేదించి తక్షణ పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదేశించారు. పత్రికల్లో వచ్చే వార్తలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, క్షేత్రస్థాయిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు.

# అనకాపల్లి లో పేకాట, కోడిపందాల స్థావరాలపై పోలీసుల దాడులు

## 7 మంది అరెస్ట్,7,150 నగదు స్వాధీనం



**అనకాపల్లి టౌన్, జనవరి 18 మనసులో మాట..** అనకాపల్లి రూరల్ ఎస్.ఐ. జి.రవికుమార్ తన సిబ్బందితో కలిసి గోపాలపురం గ్రామంలో జూదం (పేకాట) ఆడుతున్న స్థావరంపై మెరుపు దాడి నిర్వహించారు.

7 గురు వ్యక్తులను అరెస్టు చేసి.: రూ.7,150/- నగదు స్వాధీనం చేసుకున్నారు..ఈ సందర్భంగా జూదం, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. గ్రామాల్లో ఎక్కడైనా ఇలాంటి పనులు జరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# ఎన్టీఆర్ కు ఘన నివాళి



**విజయనగరం (మనసులోమాట) జనవరి 18:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ డా. నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఈరోజు విజయనగరం పట్టణంలో నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ శ్రీ కిమిడి నాగార్జున , శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఈ సందర్భంగా కోట జంక్షన్ లో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు, తదుపరి 100 మంది పేదవారికి చీరలు పంపిణీ చేశారు. తదుపరి నగరపాలక సంస్థ కార్యాలయం జంక్షన్ లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం కాళ్లనాయుడు మందిరం జంక్షన్ లో గల ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాళ్ళనాయుడు మందిరం జంక్షన్ లో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం కలెక్టరేట్ జంక్షన్ లో గల ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన తరువాత 100 మందికి భోజనం పాకెట్లను పంపిణీ చేశారు. అదేవిధంగా పట్టణంలో గల నిరాశ్రయుల వసతి గృహంలో ఒకరోజు మూడుపూటలా భోజనం ఏర్పాటు చేయడం జరిగింది.

# వాడవాడలా నందమూరి తారక రామారావు 30 వర్ధంతి



**అచ్యుతాపురం జనవరి 18 మనసులో మాట.** ఎలమంచిలి నియోజవర్గం అచ్చుతాపురం మండలం ఏం జగన్నాధపురం గ్రామంలో నియోజకవర్గ ఐటీడీపి కన్వీనర్ పతివాడ చిన్నయ్య నాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 30 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది . అలాగే అచ్యుతాపురం గ్రామంలో గ్రామంలో కూని శెట్టి రమణ , అలాగే చీమలపల్లి గ్రామంలో మామిడి శివ అప్పారావు, అలాగే హరిపాలెం గ్రామంలో సూర్యనారాయణ, అలాగే పలు గ్రామాలలో ఎన్టీఆర్ 31 వర్ధంతిని మండలంలోని అన్ని గ్రామాలలో వర్ధంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జరుపుకున్నారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ రాజాన రమేష్ కుమార్ అచ్చుతాపురంమండలపార్టీ అధ్యక్షులు శ్రీ పీలా తులసీరామ్ హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుములాల చాటిచెప్పిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు రాజాన నానాజీ, లాలం రాము, కాండ్రేగుల వెంకటరమణ,మాజీ ఎంపీటీసీపీ పీలా కాసు బాబు గ్రామ పార్టీ అధ్యక్షులు బుదిరెడ్డి కన్నబాబు,గౌతు రాంబాబు, సేనా పతివెంకటేష్,భీముని రామ గణేష్ బీముని నాయుడు, బి. అయ్యప్ప ఎస్ . కోటి మరియు ఇతరకూటమి నాయకులు అందరూ నివాళులు అర్పించారు.

## ధర్మవరం హైస్కూల్ పూర్వ విద్యార్థుల

# అపూర్వ కలయిక

### - గురువులు ను ఎడ్లబండి పై ఊరేగించిన పూర్వ విద్యార్థులు





**ఎస్. రాయవరం, జనవరి18 (మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం ధర్మవరం అగ్రహారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2009 -2010 సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమావేశం ఆదివారం పాఠశాల అవరణలో నిర్వహించారు విద్యార్థులు ఉపాధ్యాయులను ఎడ్ల బండి పై ఊరేగింపు జరిపి స్వాగతించడం గ్రామస్తులను, ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ఆనాటి ప్రధానోపాధ్యాయులు, ప్రస్తుత మండల విద్యాశాఖ అధికారి శ్రీరామమూర్తి పూర్వ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సంస్కారం, వినయం, విధేయత కలిగి ఉండాలని తల్లిదండ్రులను, పెద్దవారిని గౌరవించాలని సూచించారు. పాఠశాల వ్సనర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని, ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మంది విద్యార్థులు జాయిన్ అయ్యేలా సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. 15 ఏళ్ళతరువాత కలిసిన పూర్వ విద్యార్థులంతా కుశల ప్రశ్నలు, ఆత్మీయ పలకరింపులుతో ఉత్సాహం గా గడిపారు. ఈసందర్భంగా ఉపాధ్యాయ లను సత్కరించారు.

# రైతులకు కూటమి ప్రభుత్వం అన్యాయం చేస్తుంది

### - రైతు సంఘం అధ్యక్షుడు కర్రి అప్పారావు



**అచ్యుతాపురం జనవరి 18 మనసులో మాట.** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం తిమ్మరాజుపేట గ్రామంలో గత మూడు నెలలుగా యూరియా పిండి లేక రైతులు బ్లాకులో కట్ట అయిదు వందల వరకు కొనుక్కోవలసిన పరిస్థితి ఏర్పడ్డాయి ప్రస్తుతం చెరకు, నువ్వులు పశుగ్రాసం అపరాలు యూరియా అవసరమైనది కానీ వ్యవసాయ శాఖ మండల ఏవో నిద్రపోతున్నారు రెండు నెలలుగా ఎంత ఒత్తిడి చేసిన పిఎసిఎస్ గాని రైతు భరోసా కేంద్రాన్ని హీరో ఇవ్వడం లేదు దీని మీద రైతులు గ్రామ సెంటర్లో నిరసన దీక్ష చేపట్టారు.




# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**చీడికాడ, జనవరి 18 (మనసులో మాట)..** 2003 - 2004 సంవత్సరంలో విజయ రామ రాజుపేట హై స్కూల్లో చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం హై స్కూల్లో కలుసుకున్నారు ఈ సందర్భంగా వారు హై స్కూల్లో చదివిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు ప్రతి ఏడాది కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు

# ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ




**మునగపాక, జనవరి 18, మనసులో మాట..** మునగపాక మండలం గవర్ల అనకాపల్లి,తోటాడ పంచాయతీ లో (జంక్షన్)లో స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి ని గ్రామాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్బంగా వక్తలు ఎన్టీఆర్ ఈ రాష్టానికిసినీ రంగం లోనూ చేసిన సేవలను కొనియాడారు.ఈ సందర్బంగా పంచాయతీ లో పారిశుధ్య కార్మికులకు బట్టల వితరణ చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాజీ మండల అధ్యక్షులు శ్రీ కోయిలాడ వెంకట్.క్లస్టర్ ఇంచార్జి దొడ్డి రమేష్, మాజీ సర్పంచ్ డీవీఎం నాయుడు, ఎంపీటీసీ శ్రీ దాడి శ్రీనివాసరావు.శ్రీ చదరం భాస్కర రావు,అవకాలువ చైర్మన్ జెకె నాయుడు..సీనియర్ నాయకులుఆళ్ల మహేశ్వర రావు.బొడ్డెడ రాము. దాడి రమణ బాబు. పి బాగేశ్వరరావు....హై స్కూల్ కమిటీ చైర్మన్ కరణం సంతోష, డి ఓం నూక అప్పారావు.. దేవారపు నానాజీ.కోయిలడ జగదీష్ పాల్గొన్నారు .ఈ కార్యక్రమం తోటాడ పంచాయతీ తెలుగుదేశం గ్రామాశాఖ అధ్యక్ష.. కార్యదర్శి లు శ్రీ దాడి గంగాజీ,శ్రీ ఆళ్ల సాంబశివరావుల ఆధ్వర్యంలో జరిగింది.

# మాజీ పీసీసీ అధ్యక్షుడు రుద్రరాజు జన్మదిన వేడుకలు



**చీడికాడ, జనవరి 18, (మనసులో మాట)** అఖిలభారత కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యుసి సభ్యులు మాజీ పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పుట్టిన రోజు వేడుకలు చీడికాడలో కాంగ్రెస్ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్ స్వగృహంలో వారి కుటుంబ సభ్యులు మధ్య ఆదివారం ఘనంగా జరిగాయి రుద్రరాజు బర్డే కేక్ ను డిసిసి అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్రయమంలో శ్రీనివాస్ కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్కా జోగారావు బండారు ఎరుకినాయుడు యువకలు పాల్గొన్నారు అనంతరం అందరికీ స్వీట్స్ పంచారు

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

### - టీడీపీ నాయకులు శ్రీను



**కశింకోట,జనవరి 18( మనసులో మాట ):** సంక్రాంతికి ప్రతి గ్రామంలో క్రీడలను జరిపించి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని మోసయ్యపేట గ్రామ టీడీపీ అధ్యక్షుడు దుద్దెట్టి శ్రీను అన్నారు. ఆదివారం మండలంలోని మోసయ్యపేట గ్రామంలో సీతారాముల వారి తీర్థ మహోత్సవం శ్రీను ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే ఆటల్లో రాణించడం ద్వారా ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ప్రభుత్వం క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఆణిముత్యాలను వెలికి తీయడానికి ఇటువంటి టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయన్నారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో కరుణి గంగరాజు, సర్వసిద్ధి నాగేశ్వరరావు,అల్లు రామకృష్ణ తదితరులు ఉన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
సోమవారం 19 జనవరి 2026


# కారణజన్ముడు ఎన్టీఆర్

▸▸ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఘన నివాళి

▸▸ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 18:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు కారణ జన్ముడు, యుగ పురుషుడు, పేదల పెన్నిధి అని నివాళులర్పించారు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు). ఎన్టీఆర్ పేరు వినబడగానే సంక్షేమ పథకాలకు ఆద్యులు అని తెలుగు ప్రజలందరికీ గుర్తుకు వస్తుందన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు... పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక్క తెలుగువారే అసంభవాన్ని సంభవం చేయగలరని, తెలుగు పౌరుషం దావాగ్నిలా ప్రజ్వరిల్లి అక్రమాలు, అన్యాయాలను దహించగలదని మన ఎన్టీఆర్ రుజువు చేశారని అన్నారు. తెలుగు జాతి పేరు వింటేనే గుర్తొచ్చే తొలి నాయకుడు ఎన్టీఆర్. తెలుగు ఆత్మగౌరవం అంటే ఆయనే గుర్తుకు వస్తారన్నారు. రైతు కుటుంబంలో పుట్టి తెలుగు సినిమా చరిత్రలో శిఖరాగ్రానికి ఎదిగిన ఘనత ఆయనదని కొనియాడారు. పార్టీ పెట్టి తొమ్మిది నెలల్లో ముఖ్యమంత్రి అయిన రికార్డు కూడా ఆయనకే సొంతమన్నారు. వెండి తెర, రాజకీయాలను రెండూ ఏలిన ఏకైక నాయకుడు దేశ చరిత్రలో ఎన్టీఆర్ లాంటి మరొకరు లేరన్నారు. ఏ రంగమైనా, ఆయన అడుగుపెట్టిన చోట సువర్ణాధ్యాయమే రాశారన్నారు.

**ఎన్టీఆర్ సంస్కరణలు..**

ఎన్టీఆర్ తెలుగు వారి జీవితాల్లో శాశ్వత ముద్ర వేసుకున్నారని అన్నారు. 1983–89 మధ్య ఎన్టీఆర్ ముఖ్యమంత్రి పాలనలో అధికార వికేంద్రీకరణ, మహిళా సాధికారత, పేదల సంక్షేమం వంటి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గుర్తు చేశారు. ఈ సంస్కరణలు తెలుగు ప్రజల జీవితాల్లో శాశ్వత ముద్ర వేశాయని అన్నారు. దేశ వ్యాప్తంగా సంక్షేమ పాలనకు ఆద్యుడిగా పేరుపొందారని ప్రస్తావించారు.

**అధికార వికేంద్రీకరణ..**

పటేల్–పట్వారీ వ్యవస్థ రద్దు చేసి మండల వ్యవస్థ (రెవెన్యూ మండలాలు, మండల పరిషత్‌లు) ప్రవేశ పెట్టారు. జిల్లా, మండల పరిషత్తులు, నగర పాలక సంస్థల్లో ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించారన్నారు. దేశంలో తొలి సారి మహిళలకు ఆస్తిలో సమాన హక్కు (1984 చట్టం) కల్పించారని గుర్తు చేశారు. విద్య, ఉద్యోగాల్లో 30 శాతం రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేశారన్నారు.

**పేదల సంక్షేమం..**

కిలో రూ.2ల బియ్యం, వృద్ధులు–వితంతువులకు రూ.30ల పెన్షను, మధ్యాహ్న భోజనం, నిరుపేదలకు భూ వసతి, ఇళ్ల నిర్మాణానికి రూ.6 వేల సహాయం ప్రారంభించారని, బలహీన వర్గాల రిజర్వేషన్లు 25 నుంచి 44 శాతానికి పెంచారన్నారు. గిరిజనులకు భూమి, ఉద్యోగాలు, వైద్య సేవలు కల్పించారని గుర్తు చేశారు.

ఎన్టీఆర్ తెలుగు వారి గుండెల్లో ఎప్పటికీ కొలువై ఉంటారని.... ఆయన ఆదర్శాలు తమకు మార్గదర్శకాలు,“ అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ వారి బాటలోనే నడుస్తూ ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిత్యం ప్రజల సంక్షేమం... రాష్ట్రాభివృద్ధి కోసం ఏం చేయాలో అనే తపనతో పని చేస్తున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఆకతాయిల ఆగడాలను ఉపేక్షించేది లేదు

**ప్రజల విజ్ఞప్తి పై నగరంలోని 14వ డివిజన్‌లో పర్యటించిన సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 18:** రాజమహేంద్రవరం నగరంలో ఎక్కడైనా సరే ఆకతాయిల ఆగడాలను సహించేది లేదని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) హెచ్చరించారు. స్థానిక 14వ డివిజన్‌లోని ఆంధ్ర నగర్, రెల్లి పేటల్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో ఆకతాయిల ఆగడాలు ఎక్కువగా ఉన్నాయని స్థానిక ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే వాసు లా అండ్ ఆర్డర్ పోలీసులతో పర్యటించి ఆయా ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయాలని, అనుమానం ఉన్న ఆకతాయిలను అదుపులోకి తీసుకోవాలని సూచించారు. స్థానిక ప్రజల మేలు కోసం శాంతి భద్రతలు మెరుగు పరచాలన్నారు. అలాగే ఆంధ్ర నగర్ సమీపంలో ఆకతాయిలకు అడ్డాగా మారిన ఒక పెంకుటిల్లును తొలగించాలని, విపరీతంగా పెరిగిన తుప్పలు, మొక్కలను తొలగించి సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు. స్థానిక కూటమి నాయకులు, ప్రజలు ఆయన వెంట ఉన్నారు.



నేడు కలెక్టరేట్‌లో

# రెవెన్యూ క్లినిక్

**- పీజీఆర్ఎస్ యథావిధిగా నిర్వహణ**

**- ఇంచార్జి కలెక్టర్ మేఘా స్వరూప్**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 18:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, అలాగే సీసీఎల్ఏ–ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జారీ చేసిన సూచనల మేరకు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్)లో ముఖ్యంగా భూమి సంబంధిత ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించేందుకు తూర్పు గోదావరి జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ పీజీఆర్ఎస్ కు ఏర్పాట్లు చేసినట్లు ఇంచార్జి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ తెలిపారు.

రాజమహేంద్రవరం తూర్పు గోదావరి జిల్లా కలెక్టరేట్‌లోని ప్రత్యేక హాల్‌లో రెవెన్యూ అధికారుల సమక్షంలో ఈ రెవెన్యూ క్లినిక్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ‘ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీకోసం (పీజీఆర్ఎస్)’ కార్యక్రమంతో పాటు ఈ రెవెన్యూ క్లినిక్ యథావిధిగా కొనసాగుతుందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని మండలాల తహశీల్దార్లు, రాజమహేంద్రవరం, కొవ్వూరు డివిజన్ల రెవెన్యూ డివిజనల్ అధికారులు సోమవారం ఉదయం 9.30 గంటలకు కలెక్టరేట్‌లో నిర్వహించే రెవెన్యూ క్లినిక్‌కు ల్యాప్‌టాప్, కంప్యూటర్ ఆపరేటర్, అవసరమైన రెవెన్యూ రికార్డులతో తప్పని సరిగా హాజరు కావాలని ఆదేశించారు. అదే విధంగా పట్టాదారు పాసు పుస్తకాలలో నమోదైన తప్పులను సరిదిద్దేందుకు కలెక్టరేట్ లో మండలాలు వారీగా ప్రత్యేక పరిశీలన కార్యక్రమాన్ని ఆయా రెవెన్యూ అధికారుల సమక్షంలో చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

**పీజీఆర్ఎస్ యథావిధిగా నిర్వహణ..**

‘మీ కోసం’ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టరేట్ నుంచి డివిజన్, మండల, మున్సిపల్, గ్రామ, వార్డు సచివాలయాల వరకు యథావిధిగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా మండల స్థాయిల్లో సంబంధిత డిప్యూటీ తహశీల్దార్, రీ–సర్వే డిప్యూటీ తహశీల్దార్‌లు పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని వెల్లడించారు. ప్రజలు తమ వినతులను వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని, నమోదు చేసిన అర్జీల స్థితిగతులపై సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు.

**9552300009 వాట్సప్ గవర్నెన్స్..**

వాట్సప్ గవర్నెన్స్– ‘మన మిత్రా’ యాప్ ద్వారా పౌర సేవలు ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా, వేగంగా అందించేందుకు 9552300009 వాట్సప్ గవర్నెన్స్ ‘మన మిత్రా’ యాప్ ద్వారా 36 ప్రభుత్వ శాఖలకు చెందిన పౌర సేవలు అందుబాటులో ఉన్నాయని మేఘా స్వరూప్ తెలిపారు. ప్రజలు ఈ సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని కోరారు.



# సంక్రాంతి జూదాల్లో.. యువత చిత్తు

▸▸ అప్పులు చేసి మరీ పోగొట్టుకున్న ప్రజలు ▸▸ కోడి పందేలు, గుండాట, పేకాట లపై రూ. 100 కోట్లు వ్యాపారం

**ముమ్మిడివరం (మనసులో మాట) జనవరి 18:** సంక్రాంతి జూదాల్లో యువత చిత్తయ్యారు. అప్పులు చేసి జూదం ఆడిన యువత ఓడిపోయింది. సంక్రాంతి మూడు రోజుల పాటు ముమ్మిడివరం నియోజకవర్గం వ్యాప్తంగా జరిగిన కోడి పందేలు, గుండాట, పేకాటల్లో పాల్గొని డబ్బు పోగొట్టకున్న వారిలో అధిక సంఖ్యలో యువతే.. సంక్రాంతి మూడు రోజులు కోడి పందేలు, గుండాటలో ముమ్మిడివరం తో పాటు రాష్ట్ర నలుమూలలతో పాటు హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ, విశాఖపట్నం, కడప, కర్నూల్, వరంగల్, ఖమ్మం నుంచి వచ్చిన సాఫ్ట్‌వేర్, ఇతర ఉద్యోగులు, వ్యాపారం చేస్తున్న యువత డబ్బు లెక్క చేయకుండా ఉత్సాహంగా పాల్గొన్నారు. కొన్ని చోట్ల అమ్మాయిలు కూడా తగ్గేదేలే అన్నట్లుగా కోడి పందాలు, గుండాటల్లో డబ్బులు పోగొట్టుకున్నారు. గతంలో యువత సంక్రాంతికి ఏర్పాటు చేసే క్రికెట్, వాలీబాల్, ఇతర క్రీడాల్లో ఎక్కువగా పాల్గొనేది. రాను రాను యువత సంక్రాంతికి క్రీడల్లో కాకుండా కోడి పందేలు, గుండాట వైపు మళ్లుతున్నారు. ఈ సంక్రాంతి మూడు రోజులు అదే జరిగింది. ముమ్మిడివరం నియోజకవర్గం లో ఎక్కడ ఏ కోడి పందేల బరి చూసినా యువత ఎక్కువగా కనిపించింది.

**అప్పు ఎలా తీర్చాలి:**

జూదాల్లో డబ్బు గెలిచిన కొందరు సంతోషంగా ఉండగా డబ్బు పోగొట్టుకున్న యువకుల్లో అప్పులు తీర్చడంపై ఆందోళన మొదలైంది. రూ.వేల నుంచి రూ.లక్ష వరకు అప్పులు ఉన్నాయి. లోన్ యాప్‌లు, అప్పులు ఇచ్చిన వారి నుంచి ఒత్తిడితో యువకులు చాలా ఇబ్బంది పడే పరిస్థితి. పండగ అంటే కుటుంబసభ్యులతో సంతోషంగా గడిపిన క్షణాలు. సంక్రాంతి జూదాల్లో డబ్బు పోగొట్టుకున్న యువత ఏడాదంతా కష్టపడినా అప్పు తీర్చగలమా? అనే ఆందోళనలో ఉన్నారు.

**జోరుగా కోడి పందేలు, గుండాట:**

ముమ్మిడివరం చెందిన చైతన్య (పేరు మార్చాం) హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. సంక్రాంతికి సొంతూరు వచ్చి కోడి పందేల్లో పాల్గొని రూ.లక్ష వరకు పోగొట్టుకున్నాడు. రెండు నెలల జీతం సొమ్మును కేవలం మూడు రోజుల్లో జూదాల్లో సమర్పించుకున్నాడు. సంక్రాంతి మూడు రోజులు ఎంజాయ్ చేయడం ముఖ్యమే కాని డబ్బు పోగొట్టుకునేలా ఎంజాయ్ చేయడం సరికాదు అని డబ్బులు పోయాక చెబుతున్నాడు. మురముళ్ల కి చెందిన మరో యువకుడు ప్రైవేట్ ఉద్యోగి. జీతం తక్కువైనా కోడి పందేలు, గుండాట కోసం అప్పు చేశాడు. అప్పు చేసిన వేల రూపాయిలు పోగొట్టుకున్నాడు. పందేల్లో వచ్చిన దాని కంటే పోయిన సొమ్ము ఎక్కువగా ఉండడంతో చేసిన అప్పు తీర్చడం కోసం ఆందోళన పడుతున్నాడు.

**జూదాలు 100కోట్ల వ్యాపారం:**


ముమ్మిడివరం నియోజకవర్గం వ్యాప్తంగా మూడు రోజుల జరిగిన కోడి పందేలు, గుండాటలు, ఇతర జూదాల్లో రూ.80 నుంచి రూ.100 కోట్లకు పైగా నగదు, ఆన్‌లైన్ ద్వారా వ్యాపారం జరిగింది. ఈ జూదాల వ్యాపారంలో 70 శాతం మంది యువత డబ్బు పొగట్టుకుంటే 10 శాతం మంది యువత పందేల్లో డబ్బులు సంపాదించారు. యువత రూ.70 కోట్ల నుంచి రూ. 80 కోట్ల వరకూ పందేల్లో కాసింది. జేబుల్లో డబ్బు లేని వారికి నిర్వాహకులు ప్రత్యేకంగా మనుషులను పెట్టి క్యాష్ ఏర్పాటు చేయించారు. ఫోన్ పే, గూగుల్ పే సౌకర్యం కల్పించి నగదు అందించేవారు. పలు రకాల లోన్ యాప్‌ల నుంచి రుణాలు తీసుకుని పందేలు కాశారు. మరికొందరు అధిక వడ్డీకి అప్పులు చేశారు. వస్తువులు తాకట్టుపెట్టి మరి డబ్బు పొగొట్టుకున్నారు.

# భక్తిశ్రద్ధలతో బల్లల పండుగ

**- రాజమహేంద్రవరంలోని శేషయ్య మెట్టలో జరిగిన బల్లల పండుగ ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్**

**- స్థానిక సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది**

**- పర్యాటక కేంద్రంగా రాజమహేంద్రవరం అభివృద్ధికి మరింత కృషి చేస్తామని హామీ**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 18:** చారిత్రక రాజమహేంద్రవరంలోని శేషయ్య మెట్ట రజక కల్యాణ మండపంలో రజక సేవా సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించిన ‘బల్లల పండుగ‘ మహోత్సవంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆదివారం నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్థానికులతో కలిసి మంత్రి ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాజమండ్రి అంటేనే కళలు, సంస్కృతి, ఆత్మీయతలకు నిలయమని కొనియాడారు. “తరతరాలుగా వస్తున్న ‘బల్లల పండుగ‘ వంటి వినూత్న సంప్రదాయాలు సమాజంలో ఐక్యతను, సోదర భావాన్ని పెంపొందిస్తాయి. వృత్తి ధర్మాన్ని కాపాడుకుంటూనే ఇలాంటి స్థానిక ఉత్సవాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది“ అన్నారు. రజకులు ఆర్థికంగా నిలదొక్కుకొని మరింత ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. అధునాతన సౌకర్యాలతో ధోబీ ఘాట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. సాంస్కృతిక నగరమైన రాజమహేంద్రవరాన్ని పర్యాటక రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. గోదావరి తీర ప్రాంతాన్ని, ఇలాంటి చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అంతకు ముందు శేషయ్య మెట్ట ప్రాంత ప్రజలు మంత్రి దుర్గేష్ కి ఘన స్వాగతం పలికారు. ఈ పండుగలో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. స్థానిక ప్రజలతో ముచ్చటించిన మంత్రి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు , పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జేఏసీ విజయానికి ఒక్క అడుగు..

**- దూకుడు పెంచుతున్న వర్కింగ్ జర్నలిస్టులు**

**- మళ్ళా నేటి నుండి ‘రిలే‘ దీక్షలు**

**- పక్కా కార్యాచరణతో పోరు బాట**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 18:** రాజమండ్రి ప్రెస్ క్లబ్ కు ఎన్నికలు జరపాలనే ప్రధాన డిమాండుతో వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ చేస్తున్న ఆందోళనకు అధికార యంత్రాంగంలో సానుకూల స్పందన కనిపిస్తోంది. అయితే ఎటు నుంచి సమస్యను పరిష్కరించాలనే మీమాంస కారణంగా కాస్త జాప్యం జరుగుతోందనే ప్రచారం జరుగుతోంది. కాకపోతే అధికారులు పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టే వరకూ ఆందోళన అయితే విరమించేది లేదని జేఏసీ కరాఖండిగా తేల్చి చెబుతోంది. సంక్రాంతికి ముందు జేఏసీ నాయకత్వంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించిన వర్కింగ్ జర్నలిస్టులు..మూడు రోజులు వరుసగా నిర్వహించారు. ఆ తరువాత అధికారుల సూచనల మేరకు, అలాగే సంక్రాంతి పండుగలను దృష్టిలో ఉంచుకుని తమ ఆందోళనకు కాస్త విరామం ప్రకటించి..మళ్ళా ఫుల్ జోష్ తో నేటి (సోమవారం) నుంచి రిలే దీక్షలకు సన్నద్ధమవుతోంది. అయితే ఎంత కాలం ఈ రిలే దీక్షలు చేస్తారో చేయనివ్వండి..తమకేమీ నష్టం లేదని ప్రగల్భాలు పలుకుతున్న ఒక వర్గానికి తగిన విధంగా ఆందోళనను ఉధృతం చేసి..తన చర్యల ద్వారానే సమాధానం చెప్పాలని జేఏసీ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఆదివారం రాత్రి ‘రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్‘ (ఆర్పీసీ) కార్యాలయంలో ఆర్పీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ అధ్యక్షతన వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ ప్రతినిధులు సమావేశమై పలు నిర్ణయాలు తీసుకుంది. ఈ సమావేశంలో అజెండాలోని అంశం ఒకటే. ప్రెస్ క్లబ్ కు ఎన్నికలు జరపాలని. అదే అంశాన్ని ప్రధానంగా తీసుకుని జేఏసీ తన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసే దిశగా వర్కింగ్ జర్నలిస్టులు చేతులు కలిపి ముందడుగు వేయాలని స్పష్టమైన నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే మూడు రోజుల పాటు రిలే దీక్షలతో చాలా వరకూ కదలిక కనిపించిందని, మరికొన్ని రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు కొనసాగించి..అటు తరువాత అవసరమైతే ‘ఆమరణ నిరాహార దీక్ష‘ కు ఉపక్రమించేందుకు జేఏసీ తగిన ఏర్పాట్లు చేసుకుంటున్నట్టు సమాచారం. సోమవారం ఒకవైపు జేఏసీ ప్రతినిధులు జిల్లా అధికారులను మరోసారి కలిసి విన్నవించడంతో పాటు, మరో వైపు రిలే దీక్షలు యథావిధిగా కొనసాగించాలని సోమవారం రాత్రి జేఏసీ నిర్ణయించుకుంది. ఆరు నూరైనా రాజమండ్రి ప్రెస్ క్లబ్ కు ఎన్నికలు నిర్వహించే వరకూ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేసి, అధికారులలో కదలిక వచ్చేలా చేయాలని సమావేశంలో జేఏసీ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. కేవలం విజయానికి ఒక్క అడుగు దూరంలో ఉన్నామనే ఆత్మవిశ్వాసంతో జేఏసీ అడుగులు పట్టుదలతో ముందుకు వేస్తోంది. విజయం తథ్యమని చెబుతున్నారు. అయితే జేఏసీ కార్యాచరణలో ఎటువంటి మార్పులు, నిర్ణయాలు తీసుకుందనే విషయం మాత్రం రహస్యంగానే ఉంచుతోంది. ఎటువంటి నిర్ణయాలతో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తుందనేది వేచి చూడాల్సిందే. జేఏసీ ప్రతినిధులు మాత్రం గాంధేయ మార్గంలో శాంతియుతంగానే తమ ఆందోళన కొనసాగిస్తామని మాత్రం చెబుతున్నారు. ప్రెస్ క్లబ్ కు ఎన్నికలు నిర్వహించే వరకూ క్లబ్ కార్యకలాపాలు జరగకుండా అధికారులు ఆధీనంలోకి తీసుకోవాలనేది జేఏసీ ప్రధాన డిమాండ్లలో మరొకటి. మరి అధికారులు ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.



## బిడ్డని సంకలో పెట్టుకుని ట్రాఫిక్ క్లియర్

- రంగంపేట పోలీస్ స్టేషన్ కి చెందిన మహిళా కానిస్టేబుల్
- మహిళా కానిస్టేబుల్‌న్ని అభినందించిన ప్రయాణికులు

**సామర్లకోట (మనసులో మాట) జనవరి 18..** సామర్లకోట లో భారీ ట్రాఫిక్ జామ్. సామర్లకోటలో శనివారం భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు తీవ్ర అగచోట్ల గురవుతున్నారు. ఇంతలో ఒక మహిళా కానిస్టేబుల్ బిడ్డను సంకలో పెట్టుకుని ట్రాఫిక్ క్లియర్ చేయటం ప్రయాణికులను ఒకింత ఆశ్చర్యానికి గురి చేసింది. ట్రాఫిక్ ను క్లియర్ చేస్తున్న మహిళా కానిస్టేబుల్ కు సామర్లకోట తో సంబంధం లేకపోవడం విశేషం. ఆమె రంగంపేట పోలీస్ స్టేషన్ కు చెందిన మహిళ కానిస్టేబుల్ అయినప్పటికీ, ట్రాఫిక్ పరిస్థితిని గుర్తించి వెంటనే బాధ్యతగా ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు చర్యలు చేపట్టింది. ఒకపక్క బిడ్డను చంకలో పెట్టుకుని మరో పక్క ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న మహిళా కానిస్టేబుల్ సేవల పట్ల ప్రజలు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు

## అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరికి రూ. 49 వేలు సహాయం చేసిన మంత్రి సుభాష్




**అమలాపురం (మనసులో మాట) జనవరి 18..** తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరు వ్యక్తులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ. 49 వేలు ఆర్థిక సహాయం అందించి వారికి అండగా నిలిచారు. వివరాల్లోకి వెళితే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం విలస-కొప్పిశెట్టి వారి పాలెం కు చెందిన రాయుడు శ్రీనువాస్ గత కొంతకాలంగా కిడ్నీ, క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. తన ఆర్థిక, అనారోగ్య స్థితిని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొని శ్రీనువాస్ కి రూ. 25 వేలు ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందించారు. అలాగే అమలాపురం రూరల్ మండలం వేమవరప్పాడుకు చెందిన రాయుడు పెదబాబు పుట్టుకతో దివ్యాంగుడు. ఏ పని చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్న అతని దయనీయ పరిస్థితిని చూసి చలించిన మంత్రి సుభాష్ స్థానిక ఎస్ ఏ ఎఫ్ నాయకులతో కలిసి రూ. 24 వేలు ఆర్థిక సాయం అందించారు. మంత్రి సుభాష్ తో పాటు ఎస్ ఏ ఎఫ్ నాయకులు కూడా సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుకు రావడం పట్ల మంత్రి సుభాష్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి చినబాబు, ఉప్పలగుప్తం మండలం ఎస్ఏఎఫ్ అధ్యక్షులు విత్తనాల సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి గుత్తుల నాగేశ్వరరావు, బొంతు మోహనరావు, రాయుడు సత్య ఋషి, అనిశెట్టి శ్రీనివాస్, అప్పారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు అద్యుడు ఎన్టీఆర్

- తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానాయకుడు ఎన్టీఆర్
- ఎన్టీఆర్ వర్ధంతి సభలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్





**రామచంద్రపురం(మనసులో మాట) జనవరి 18..** తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానటుడు, సంక్షేమ పథకాలకు ఆద్యుడు అయిన మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటుడు నందమూరి తారక రామారావు సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా స్థానిక బైపాస్ రోడ్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, కొత్తూరులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం , జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, తదితరుల నాయకులు సమక్షంలో మంత్రి సుభాష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్‌టీఆర్ పార్టీ పెట్టిన అనతి కాలంలోనే రికార్డు స్థాయిలో ముఖ్యమంత్రి గా రికార్డు సాధించారన్నారు. ఎన్టీఆర్ పాలనకు కేంద్రంగా మారి ఢిల్లీ రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగారని ప్రశంసించారు. పేద ప్రజల పాలిట దేవునిగా, రాజకీయవేత్తలకు దార్శనిక నాయకుడుగా, రాజకీయాల్లో ప్రజా పాలనకు నాంది పలికిన యుగ పురుషుడని కొనియాడారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా అనేక విప్లవాత్మక పథకాలను అమలు చేసి కోట్లాది మంది హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లిన నాయకుడు ఎన్‌టీఆర్ అన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ఆయన ప్రవేశపెట్టిన సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలు నేటి తరానికి మార్గదర్శకమన్నారు. ఎన్‌టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొంటూ, ప్రజల కోసం నిరంతరం పని చేయాలని పిలుపునిచ్చారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలుగు జాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ పేరు శాశ్వతంగా తెలిసిపోతుంది నిలిచిపోతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పట్టణ టిడిపి అధ్యక్షుడు ఉండవెల్లి శివ, రూరల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీ న ం బ ా బ ం , కాజులూరు మండల అధ్యక్షుడు చవ్వాకుల నారాయణమూర్తి, కే గంగవరం మండల అధ్యక్షుడు మేడిశెట్టి రవికుమార్, కొమన వీర్రాజు, ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు, గరికపాటి సూర్యనారాయణ, కడియాల రాఘవన్, మేడిశెట్టి సూర్యనారాయణ, నారపురెడ్డి బలరాం, దంగేటి గౌరీ శంకర్, చందమామ వాసు, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, జగన్, మహిళా నాయకులు జాస్తి విజయలక్ష్మి, వయిట్ల గజలక్ష్మి, బళ్ల లక్ష్మి, కూటమి పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొని ఎన్‌టీఆర్‌కు నివాళులు అర్పించారు.

## బిఎస్ఎన్ఎల్ విశ్రాంతి ఉద్యోగులకు పెన్షన్ సవరణ జరగాలి






**అమలాపురం( మనసులో మాట) జనవరి 18..** బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల వేతన సవరణతో సంబంధం లేకుండా ఏడవ వేతన సవరణకు అనుగుణంగా విశ్రాంతి ఉద్యోగులకు పెన్షన్ సవరణ చేయాలని ఆలిండియా బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రెసిడెంట్ ఎస్ ఎన్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం అమలాపురం అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అసోసియేషన్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 ఫైనాన్స్ బిల్లులో ప్రవేశపెట్టిన 1992 సిసిఎస్ పెన్షన్ రూల్స్ సవరణను సమావేశం ఏకగ్రీవంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. పెన్స్ నరులంతా ఐక్యతతో పోరాడితే మనకు విజయం చేకూరుతుందని ఆయన అన్నారు. బిఎస్ఎన్ఎల్ అసోసియేషన్ 500 మంది సభ్యులు లతో 2009లో ప్రారంభమైందని నేడు 80 వేల మందికి పైగా సభ్యులలో అసోసియేషన్ ముందుకు దూసుకెళ్తుందన్నారు. మన బలాన్ని ప్రభుత్వం గుర్తించిందన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షునిగా ఎస్ఎన్ రాజకుమార్ కార్యదర్శిగా భాస్కరరావు ట్రెజరర్ గా ఏవి బాపిరాజులను జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ కార్యక్రమంలో అమలాపురం రాజోలు ముమ్మిడివరం బిఎస్ఎన్ఎల్ విశ్రాంతి ఉద్యోగులు మెంబర్లు కార్య కర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలకు ఎన్టీఆర్ వల్లే ప్రాధాన్యత

- పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప



**పెద్దాపురం (మనసులో మాట) జనవరి 19;** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ ఎన్టీ రామారావు కృషి ఫలితంగానే బడుగు బలహీన వర్గాలకు గుర్తింపు ప్రాధాన్యత లభించిందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. పెద్దాపురంలో ఆదివారం నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి సభలో పాల్గొని ప్రసంగించారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని, సత్తాను భారతదేశానికి మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ మాత్రమేనన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపనతో జాతీయ పార్టీలకు చెక్ పెట్టడమే కాకుండా, పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత ఎన్టీ రామారావుకే దక్కిందన్నారు. ముందుగా ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పేద ప్రజలకు దుప్పట్లు, బట్టలు, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాజా సూరిబాబు రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ నేతలు పాలకుర్తి శ్రీనివాస్ చౌదరి, అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, రేలంగి వెంకట్రావు, జలధాని సుబ్రమణ్యం, అరుణ్ వంశి, పడాల వీరబాబు, గోల్టి సత్యనారాయణ, రంది సత్యనారాయణ,నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ లో ముగిసిన ఎన్‌సిసి శిబిరం




**గండేపల్లి (మనసులో మాట) జనవరి 18..** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో 18 ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ శిబిరం ముగింపు సందర్భంగా, కమాండింగ్ ఆఫీసర్ మేజర్ కె. మహమ్మద్ ఆసిఫ్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ క్యాడెట్ల సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు విజ్ఞానవంతంగా ముగిసాయి. సుబేదార్ మేజర్ శ్రీనివాస రావు మాట్లాడుతూ సమాజం పట్ల ఎలాగా బాధ్యత వ్యవహరించాలో తెలియజేశారు

ఈ కార్యక్రమంలో వివిధ అంశాలలో క్రీడల్లో క్యాడెట్లకు బహుమతి ప్రధానం చేశారు

ఈ శిబిరం ద్వారా క్యాడెట్లలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం మరియు నాయకత్వ లక్షణాలు ప్రోత్సహించబడుతాయని

ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాసరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో పిఐ స్టాఫ్, ఏఎన్ ఓ లు, సీటీవోలు,స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ డి. కిషోర్, జి. హరీష్ రెడ్డి, కేర్ టేకర్ బొర్రా సురేష్ పాల్గొన్నారు.



## హుకుంపేట లో ఎన్టీఆర్ కు ఘన నివాళి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 18:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా హుకుంపేటలో ఆ పార్టీ శ్రేణులు, అభిమానులు ఘన నివాళులర్పించారు. హుకుంపేట గ్రామ పంచాయతీ డీ బ్లాక్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెండ్యాల రామకృష్ణ, దుద్దిపూడి రమేష్, వల్లేపల్లి సుబ్రహ్మణ్యం, యలమాటి శ్రీరామకృష్ణ, గారపాటి నాగేశ్వరరావు, అడబాల గోపాలకృష్ణ, సోమేశ్వరరావు, చక్రయ్య, దుర్గాప్రసాద్, తిరుపతి రాము, నాని, జనసేన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విధ్వరేన్య ధర్మ ప్రబోధ న పీఠంలో ఘనంగా జ్ఞాన యజ్ఞ



**గండేపల్లి (మనసులో మాట) జనవరి 18..** గండేపల్లి మండలం మురారి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ విధ్వరేన్య ధర్మ ప్రబోధన పీఠంలో ఐదు రోజులు పాటు జ్ఞాన యజ్ఞ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు నిర్వాహకులు సాదు ప్రసాద్ వరణ్య మాట్లాడుతూ స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసు నామ సంవత్సర పుష్య బహుళ త్రయోదశి శుక్రవారం ఉదయం 6, 14 ని; లకు ధను" చంద్ర ప్రవేశ సాధన పర్వం నుండి కార్యక్రమాలు ప్రతిరోజు వేద పఠనం, హోమం, ప్రాతం, అర్చన హారతి , విజ్ఞుల చే ప్రవచనం, భజన వలి నిర్వహించడం ఐదవ రోజు చివరి రోజు కావడంతో ఆదివారం అశేష జనవాహినితో అన్న వితరణ జరిగిందని తెలిపారు. అదేవిధంగా తిరువీధి మహోత్సవం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమాలకు గ్రామంలోని భక్తజనంతో పాటు వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**ముమ్మిడివరం (మనసులో మాట) జనవరి18:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 30 వర్థంతిని ఆదివారం ముమ్మిడివరం లో నిలువెత్తు ఎన్టీఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ దాట్ల సుబ్బరాజు.ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపనతోనే రాజకీయలలో సమూలమార్పులు జరిగాయని, అట్టడుగు వర్గాలు అనేక మంది నేడు రాజకీయంగా ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే అది ఎన్టీఆర్ వేసిన బాటే అన్నారు. నేడు తెలుగుదేశం పార్టీ ఇంత బలంగా ఉందంటే ఎన్టీఆర్ ఆశయాలను నేటికీ కొనసాగిస్తూ, చంద్రబాబు నేతృత్వంలో కొనసాగుతున్న కృషే కారణమని సుబ్బరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, గాదిరాజు సూరిబాబు రాజు, గొలకోటి దొరబాబు, గుద్దటి జమి, అర్థాని శ్రీను, దాట్ల బాబు, విళ్ల వీరాస్వామి నాయిడు, దొమ్మేటి రమణ కుమార్, బొక్కా రుక్మిణి, వి. అమ్మాజీ లతో పాటు టిడిపి,జనసేన నాయకులు లతో పాటు కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కు ఘన నివాళి

అర్పించిన ఏలేశ్వరం కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ వైభోగల సుబ్బారావు



**ఏలేశ్వరం( మనసులో మాట) జనవరి 18..** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఏలేశ్వరం మండలంలో పలు గ్రామాలలో నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు ఏలేశ్వరం పట్టణములోని మాల కొండయ్య ఆసుపత్రి వద్ద ఉన్నా నందమూరి తారక రామారావు విగ్రహానికి ఏలేశ్వరం కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ వైభోగుల సుబ్బారావు మాజీ ఎంపిటిసి సభ్యులు బూర్ల సత్తిబాబు తెలుగుదేశం పార్టీ నాయకులు బెల్లాన్ని శ్రీను వాకాడ కనకరాజు రేఖ గంగాధర్ వైబోగుల చిన్ని పెనుగొండ నాగేశ్వరరావు విసరపు శ్రీను వైభోగల సూర్యనారాయణ బాలిశెట్టి శ్రీను వీరబాబు తదితరులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వైభోగుల సుబ్బారావు మాట్లాడుతూ ఆనాడు కిలో రెండు రూపాయలు బియ్యం ఇచ్చి పేదల ఆకలిని తీర్చిన మహానుభావుడు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నాంది పలికిన మహా నాయకుడు అని కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి గా రాష్ట్రంలో ఎన్నో సంస్కరణలు తెచ్చి ఎంతో మంది పేదవాళ్లలో వెలుగు నింపాలని రాజకీయం అంటే తెలియని పరిస్థితిలో రాజకీయం అంటే ఇలా ఉంటుందని వెల్లడి చేసిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ రాష్ట్ర చేసిన ఎన్నో ప్రయోజనాలను ఈ సందర్భంగా నెంబరు వేసుకున్నారు.



## పండుగలు సంతోషంగా ముగిశాయి కదా..

- సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోండి
- తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిశోర్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 18:** ఆహ్లాదకరంగా, సంతోషంగా పండగ ముగించుకుని తిరుగు ప్రయాణ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సురక్షితంగా తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిశోర్ పిలుపునిచ్చారు. సంక్రాంతి సంబరాలు ముగిశాయి. తూర్పుగోదావరి జిల్లా ప్రజలు తిరిగి తమ గమ్యస్థానాలకు బయలుదేరుతున్నారు. అయితే మీ తిరుగు ప్రయాణం సంతోషంగా సాగాలని, ప్రతి ఒక్కరూ క్షేమంగా తమ ఇళ్లకు చేరుకోవాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ ప్రయాణీకులు పాటించాల్సిన జాగ్రత్తలపై తగు సూచనలు ఇచ్చారు. పండుగ ముగించుకుని వారి గమ్యస్థానాలకు చేరుకునే ప్రజలు రహదారి భద్రత నియమాలను పాటిస్తూ క్షేమంగా గమ్య స్థానాలకు చేరాలని అన్నారు. ఇది రోడ్లపై రద్దీ ఎక్కువగా ఉండే సమయం కాబట్టి వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలని, గమ్యాన్ని వేగంగా చేరడం కంటే గమ్యం క్షేమంగా చేరడం ముఖ్యం అని సూచించారు. వీలైనంతవరకు రాత్రిపూట ప్రయాణాలు చేయరాదన్నారు. సుదీర్ఘ దూరం ప్రయాణించే వాహనదారులు, ముఖ్యంగా రాత్రి వేళల్లో నిద్రమత్తుగా లేదా అలసటగా అనిపిస్తే వెంటనే వాహనాన్ని "బస్ బే" వంటి సురక్షితమైన చోట ఆపి విశ్రాంతి తీసుకోండి అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు.

మద్యం సేవించి గాని, సెల్ ఫోన్ మాట్లాడుతూ గానీ వాహనాలు నడపరాదన్నారు.

బస్సుల్లో, రైళ్లలో ప్రయాణించే వారు అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, తమ విలువైన వస్తువులను, పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. మీ ప్రయాణ మార్గంలో ఎక్కడైనా ఏదైనా ఇబ్బంది కలిగినా, లేదా ప్రమాదం జరిగినా స్థానిక పోలీసు స్టేషన్ లేదా పోలీసు పెట్రోలింగ్ వాహనాలకు లేదా డయల్ 112 కి సమాచారం అందించడం ద్వారా తూర్పు గోదావరి జిల్లా పోలీసుల తక్షణ సహాయం పొందవచ్చుని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు. నేషనల్ హైవే హెల్ప్ లైన్ నెంబర్ 1033 నెంబర్ కు కూడా సంప్రదించవచ్చునని తెలిపారు. పండుగ తెచ్చిన ఉత్సాహం ప్రయాణంలోనూ కొనసాగాలని, తొందరపాటుతో చేసే చిన్న పొరపాటు మీ కుటుంబ సభ్యులకు తీరని వేదన మిగిల్చకూడదు.. అందుకే ప్రయాణంలో "క్రమశిక్షణ పాటించండి" అని ఎస్పీ డీ నరసింహ కిశోర్ కోరారు.

## వేమన పద్యాలతో సామాజిక చైతన్యం ఉంది..

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ విశ్రాంతి జనరల్ మేనేజర్ ప్రసాద్ నాయుడు



**కాకినాడ (మనసులో మాట) జనవరి 18..** సమాజంలోని అన్ని సమస్యలను బిన్న కోణంలోంచి దర్శించి వాటిని తన పద్యాలలో ప్రదర్శించి సామాజిక చైతన్యానికి తోడ్పడిన ప్రజాకవి యోగివేమన అని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ విశ్రాంతి జనరల్ మేనేజర్ ప్రసాద్ నాయుడు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో యోగి వేమన జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూఢనమ్మకాలను నిక్కచ్చిగా వేమన ఖండించారని అన్నారు. మతం పేరిట సామాన్యులకు జరిగే మోసాలు నిలదీశారని అన్నారు. మనుషుల మధ్య తిరుగుతూనే మానవ జీవిత సత్యాసత్యాలను నిత్య అన్వేషి సహన శీలంతో దర్శించి విమర్శించిన వివేకి యోగివేమన అని అన్నారు. వేమన పద్యాలు లోక నీతులు అని ప్రసాద్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, అడబాల రత్న ప్రసాద్, న్యాయవాది యనమల రామం, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, తురగా సూర్యారావు, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన

# మహాపురుషుడు ఎన్టీఆర్

### సంక్షేమానికి, సినీరంగానికి కొత్తబాటలు వేసిన సంఘసంస్కర్త

### నందమూరి తారక రామారావు జీవితం స్ఫూర్తిదాయకం - రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి





**ఏలూరు/నూజివీడు, జనవరి 18 (మనసులో మాట)..** నూజివీడు పట్టణంలో ఆదివారం హనుమాన్ జంక్షను రోడ్డులోని పోతిరెడ్డిపల్లి రోడ్డు టర్నింగు వద్దఉన్న ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు విగ్రహానికి, న్యూ ఎంప్లాయిస్ కాలనీ విగ్రహానికి రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం రెడ్ క్రాస్ సంస్థ ద్వారా నిర్వహించిన బ్లడ్ క్యాంపులో పాల్గొని రక్తదాతలను అభినందించి, పండ్లను అందించారు. నూజివీడు పట్టణం గవర్నమెంటు ఏరియా హాస్పిటల్‌లో పేషంట్లకు పండ్లును పంపిణీ చేశారు. లైన్ తండా గ్రామంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ యన్టీఆర్ మనకు దూరమై 30 ఏళ్ళు అయ్యిందని అయినా కూడా ఎవ్వరూ మర్చిపోలేని మహామనిషి అన్నారు. ఆయన అసాధారణ జీవితం దూరదృష్టితో కూడిన ఆయన నాయకత్వంతో ఆంధ్రప్రదేశ్ పై తిరుగులేని చెరగనిముద్ర వేశారన్నారు. అన్ని వర్గాలు ప్రజలకు ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు అని, ఈ రోజు అందరూ యన్టీఆర్ ను స్మరించు కుంటారన్నారు. భారతదేశ రాజకీయాలలో చెరగని శాశ్వత ముద్రవేశారని, తమిళనాడులో యంజిఆర్, ఆంధ్రప్రదేశ్ లో యన్టీఆర్ రాజకీయాలలో కొత్త బాటలు వేసి బడుగు, బలహీన వర్గాలు సంక్షేమానికి, అభివృద్ధికి తనదైన ముద్ర వేశారని అన్నారు. బడుగు, బలహీన వర్గాలు ఇబ్బందులు తొలగించేందుకు కరణాలు వ్యవస్థను రద్దుచేసి విఆర్వో వ్యవస్థ తీసుకువచ్చారని అన్నారు. మండలాలు, మండల ప్రజా పరిషత్తు, జిల్లా ప్రజా పరిషత్తులు ద్వారా సంక్షేమం, అభివృద్ధి ప్రజల చెంతకు తీసుకువచ్చి, ప్రజలు మెచ్చుకునే స్థాయిలో సేవలు అందించారన్నారు. కిలో రూ 2 బియ్యం, నిరుపేదలకు ఇంటి నిర్మాణాలు, అతి చౌకగా జనతా వస్త్రాలు, పింఛన్లు, పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో నిరుపేద వర్గాలు ప్రజలకు మంచి లబ్ధిని చేకూర్చారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మహిళలు అభివృద్ధి చెందాలని మహిళలకు రిజర్వేషన్లు కల్పించి రాజకీయాలు, విద్య, ఉపాధి, ఉద్యోగ, స్థానిక సంస్థలు, చట్టసభలల్లో సముచిత స్థానాలు కల్పించారని అన్నారు. మహిళలకు ప్రత్యేకంగా తిరుపతిలో పద్మావతి మహిళా యూనివర్సిటీ స్థాపించి మహిళలు విద్యకు పెద్దపీట వేశారని అన్నారు. మహిళలకు ఆస్తిలో 50 శాతం వాటా ఇవ్వాలని చట్టం చేసి పగడ్బందీగా అమలు చేశారని అన్నారు. ఎన్టీఆర్ రైతు కుటుంబంలో జన్మించి అంచెల అంచెలుగా ఎదిగిన వ్యక్తి అన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్టీఆర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. తెలుగు ప్రజలు హృదయాలలో ఎన్టీఆర్ స్థిరస్థాయిగా నిలిచి పోయారని తెలిపారు. ఎన్టీఆర్ రాజకీయరంగ ప్రవేశం తరవాత పేద ప్రజలు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ప్రజలలో ధైర్యం నింపారన్నారు. మహా నాయకులను స్ఫూర్తిగా తీసుకోవాలని దేశానికి, రాష్ట్రానికి, పుట్టిన గ్రామానికి సేవలు అందించుటకు మంచి స్ఫూర్తి కలుగుతుందని అన్నారు. సామాన్యుడి స్వరం రాజకీయాల్లో వినిపించాలనే సంకల్పంతో 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఎన్టీఆర్ కేవలం తొమ్మిది నెలల్లోనే ప్రజల ఆశీస్సులతో అధికారాన్ని చేపట్టి భారత రాజకీయ చరిత్రలో అరుదైన ఘనతను సాధించారని తెలిపారు. తెలుగు ప్రజలు ఆత్మగౌరవం, స్వాభిమానం, స్వయంకృషి అనే మూల సూత్రాలతో రాజకీయాల్లోకి వచ్చి వ్యవస్థలో మార్పుకు నాంది పలికారని అన్నారు. అధికార వికేంద్రీకరణ, గ్రామీణాభివృద్ధి, మహిళా సంక్షేమం, పేదలు సంక్షేమమే లక్ష్యంగా అనేక ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేశారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ ప్రజలు విశ్వాసాన్ని కోల్పోకుండా ప్రజలు మధ్యేనిలిచి ప్రజాస్వామ్య విలువలు పరిరక్షణ కోసం పోరాడిన ధీరనాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ఆయన రాజకీయ ప్రస్థానం నేటి తరానికి, రాబోయే తరానికి ఆదర్శప్రాయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పిటల్ వైద్యాధికారులు, ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, కూటమి నాయకులు, యన్టీఆర్ అభిమానులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, గిరిజన నాయకులు, తండా ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కాట్రావులపల్లి లో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**జగ్గంపేట (మనసులో మాట) జనవరి 18..** విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, మకుటం లేని మహారాజు స్వర్గీయ ఎన్టీఆర్ కీర్తి తెలుగుజాతి ఉన్నంతవరకూ అజరామరంగా నిల్చి ఉంటుందని కాట్రావులపల్లి గ్రామ టిడిపి అధ్యక్షుడు ముసిరెడ్డి నాగేశ్వరరావు అన్నారు. మహానుభావులు కొందరే ఉంటారని, చరిత్ర సృష్టించడం కోసమే ఎన్టీఆర్ వంటి మహనీయులు పుడతారని ఆయన అన్నారు. నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా కాట్రావులపల్లి సెంటర్ లో ముసిరెడ్డి నాగేశ్వరరావు, సుంకర సీతారామయ్య ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. గ్రామ టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజ అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుల్లో చిరస్మరణీయుడు నందమూరి తారకరామారావని అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించడం, తొమ్మిది నెలల కాలంలోనే చరిత్ర సృష్టించి అధికారంలోకి తీసుకురావడం ఆయనకే చెల్లిందని, తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని పెంపొందించిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. కనీస అవసరాలు, కనీస సౌకర్యాలు పేద ప్రజలకు అందాలని రాజకీయాల్లోకి వచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. భూస్వాముల పాలన, జమీందారుల పాలనను ప్రజా పరిపాలనగా మార్చిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ప్రజా ప్రతినిధులు అంటే హైదరాబాదులోనే ఉంటారు, ప్రజలకు కనపడరు, ఎన్నికలు ఎప్పుడు వస్తే అప్పుడు మాత్రమే కనపడతారు అనే నానుడి ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రాకముందు ఉండేదని, దానిని మార్చి సామాన్యులను ఎందరినో రాజకీయాల్లోకి తీసుకువచ్చి, విద్యావంతులు ఎందరినో రాజకీయాల్లోకి తీసుకువచ్చి, రాజకీయాల్లో ఓనమాలు తెలియని వారిని ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా చేసిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందన్నారు. సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడంలో ఎన్టీ రామారావుకు ఎన్టీరామారావే సాటి అని కీర్తించారు. ఆనాడు ఆయన తీసుకున్న నిర్ణయాలు ఈనాటికి మన రాష్ట్రానికే కాదు దేశానికి ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, పేదలకు పక్కా గృహాల నిర్మాణం, సగం ధరకే చీర, ధోవతీ పథకం,రూ.50కే హార్స్ పవర్ విద్యుత్తు అందించడం, సింగిల్ విండో విధానంలో సహకార పరపతి సంఘాల్లో తక్కువ వడ్డీకే రుణాలు అందజేత, కరణం, మున్సబ్ వ్యవస్థల రద్దు, మండల వ్యవస్థ ఏర్పాటు, మహిళలకు ఆస్తి హక్కు కల్పించడం వంటి అనేక నిర్ణయాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయన్నారు. మహిళలకంటూ గుర్తింపు వచ్చింది అంటే ఎన్టీ రామారావు తీసుకున్న నిర్ణయాలే కారణమన్నారు. ఆనాడు ఆయన తీసుకున్న నిర్ణయాలే నేటికీ శిరోధార్యంగా ఉన్నాయని అన్నారు. నాడు ఎన్టీఆర్ వృద్ధులకు, వితంతువులకు పింఛన్ అందించే పథకం తీసుకొచ్చారని, నాడు ఆయన ఇచ్చిన రూ.30ల పింఛన్ నేడు రూ.4వేలకు చేరిందన్నారు. పింఛన్ అయినా, పేదలకు బియ్యం పంపిణీ అయినా, జనతా వస్త్రాలైన, తెలుగు గ్రామీణ క్రాంతిపథం అయినా పేద ప్రజలే దేవుళ్ళుగా పరిపాలన చేసిన వ్యక్తి ఎన్టీ రామారావు అని కొనియాడారు. ఆయన పరిపాలించింది కేవలం 7 ఏళ్ల 8నెలల కాలం అయినా అది ఒక చరిత్రగా నిలిచిందని, ఎన్టీ రామారావు పరిపాలన అంటే చరిత్రలో సువర్ణాక్షరాలుగా నిలిచిందన్నారు. నదుల అనుసంధానం కోసం తమిళనాడుకు తెలుగు గంగతో నీళ్లు ఇచ్చినా, నేడు జరుగుతున్న ప్రాజెక్టులకు సంకల్పం చేసినా ఎన్టీఆర్ తీసుకున్న నిర్ణయాలే అన్నారు. సూర్య చంద్రులు ఉన్నంతవరకు ఎన్టీఆర్ పేద ప్రజలకు చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కంటే రామారావు, రాయపాటి బాబురావు, బిక్కిన బాబి, రాయుడు శివ, కోటంశెట్టి బూరయ్య,నేతివెంకటరాయుడు, రాయపాటి బాబురావు,షేక్ మొగల్వల్లి, జ్యోతుల రాము, తోట రాము,చిన్నాల తాతబ్బాయి, కుండల గోవిందు, తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## కళలకు తాను ఎల్లప్పుడు ప్రోత్సాహం అందిస్తా..

### దేవి గౌరీ శంకరుల రథోత్సవ ఈవెంట్ ప్రోగ్రామ్స్, కళాకారులకు కంబాల రూ 4.8 లక్షలు విరాళం

### రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు





**గోకవరం (మనసులో మాట), జనవరి 18 :** కళాకారులు, కళలకు తాను ఎల్లప్పుడు ప్రోత్సాహం అందిస్తానని విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు అన్నారు. కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో దేవి, గౌరీశంకరుల రథోత్సవాలు సందర్భంగా శనివారం రాత్రి నిర్వహించిన పలు ఈవెంట్స్ ప్రోగ్రామ్స్ లో కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలిత గౌరీ సెంటర్లోని జబర్దస్త్ టీం బుల్లెట్ భాస్కర్ ప్రోగ్రాంను సందర్శించి, తిలకించారు. ఈ ప్రోగ్రాంకు కంబాల శ్రీనివాసరావు 2లక్షల 30వేలు రూపాయలు, కళాకారులకు 20వేలు రూపాయలు విరాళం అందించారు. అనంతరం దేవి సెంటర్లోనే డీజే ఈవెంట్ ప్రోగ్రామును సందర్శించారు. ఈ ప్రోగ్రాంకు లక్ష 50వేలు రూపాయలు, కళాకారులకు 20వేలు రూపాయలు విరాళం అందించారు. అలాగే శివాలయం వద్ద నిర్వహించిన హరిచంద్ర నాటకాన్ని తిలకించారు. ఈ నాటకం వేసిన 12 మంది కళాకారులకు ఒక్కొక్కరికి 5,000 రూపాయలు చొప్పున 60,000 రూపాయలు విరాళం అందించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాకారులకు, కళలకు తాను ఎప్పుడు అండగా ఉంటానని తెలిపారు. మన ప్రాచీన, సంస్కృతి, సాంప్రదాయ కళలను, పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందని పేర్కొన్నారు. వచ్చే ఏడాది కూడా ప్రోగ్రామ్స్ మరింత ఘనంగా నిర్వహించుకోవచ్చని, దీనికి కావలసిన సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు. ఆయా ఆలయాల కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాసరావుని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, పలు ఆలయాల కమిటీ సభ్యులు, గ్రామస్తులు మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబుకి స్వాగతం

### పలికిన మాజీ జెడ్పిటిసి నులుకుర్తి వెంకటేశ్వరరావు

**కాకినాడ (మనసులో మాట) జనవరి 18..** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారం పర్యటన సందర్భంగా కాకినాడ రూరల్ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రికి పార్టీ శ్రేణులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు ముఖ్యమంత్రికి సాదరంగా ఆహ్వానం పలికిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు నాయకత్వంపై తమకున్న అచంచల విశ్వాసాన్ని చాటుకున్నారు. పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడంలో చంద్రబాబు అనుసరిస్తున్న విధానాల వల్లే ఇటువంటి దిగ్గజ సంస్థలు కాకినాడకు తరలివస్తున్నాయని నులుకుర్తి వెంకటేశ్వరరావు కొనియాడారు.

## కోనసీమ ను కమ్మేసిన మంచు దుప్పటి



**ముమ్మిడివరం (మనసులో మాట) జనవరి 18:** పక్రుతి అందాల సీమ కోనసీమ లో ముమ్మిడివరం ను పొగ మంచు కమ్ముకుంది. గత వారం రోజులుగా ముమ్మిడివరం ప్రాంతంలో పొగ మంచు ఎక్కువగా ఉండటంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకపక్క పెరుగుతున్న చలి తీవ్రత, మరోపక్క పొగమంచుతో వాహనాల్లో ప్రయాణించడానికి కూడా ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకొంది. సాధారణంగా నవంబర్, డిసెంబర్ నెలలో ఈ కోనసీమ ప్రాంతంలో దట్టమైన పొగ మంచు ఉండేది. ఇప్పుడు అందుకు భిన్నంగా వాతావరణంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. రాత్రి 8 గంటల నుంచి దట్టమైన పొగ మంచు కమ్ముకొని మరుసటి రోజు ఉదయం 9 గంటలైనా లైనా వీడడం లేదు. అయితే ప్రకృతి ప్రేమికులు మాత్రం పొగమంచును ఆస్వాదిస్తున్నారు.

## కొత్త జిల్లాలకు కేంద్ర గెజిట్ నోటిఫికేషన్ వచ్చిన తర్వాత జరిగే పరిణామాలు

**కాకినాడ (మనసులో మాట) జనవరి 18..** కేంద్ర ప్రభుత్వం కొత్త జిల్లాలపై గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేకంగా రాష్ట్ర గెజిట్ నోటిఫికేషన్ జారీ చేస్తుంది. అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఉద్యోగులను ఉమ్మడి జిల్లా మరియు విడిపోయిన జిల్లాల మధ్య పోస్టుల వారీగా విభజించడం జరుగుతుంది. ఇకపై ఉద్యోగ నియామకాలు పూర్తిగా జిల్లా వారీగా నిర్వహించ బడతాయి. ఉమ్మడి జిల్లా నుంచి విడిపోయిన జిల్లాలకు ఉపాధ్యాయ సిబ్బందిని సబ్జెక్టుల వారీగా పోస్టుల కేటాయింపుతో విభజిస్తారు. ఉదాహరణకు తూర్పుగోదావరి జిల్లా నుంచి కాకినాడ జిల్లా విడిపోయిన సందర్భంలో కాకినాడ జిల్లాలో ఎంతమంది పోస్టులు ఉండాలి తూర్పుగోదావరి జిల్లాలో ఎంతమంది పోస్టులు ఉండాలన్నది నిర్ణయించి విభజిస్తారు. ఉపాధ్యాయులు తాము ఏ జిల్లాలో పనిచేయాలనుకుంటున్నారో ఆప్షన్ ఇచ్చుకునే అవకాశం కల్పించి,ఆ ఆప్షన్ ఆధారంగా ఆయా జిల్లాలకు బదిలీలు చేస్తారు. అవసరమైన మేరకు ఆప్షన్లు రాకపోతే, తక్కువ సీనియార్టీ ఉన్న ఉపాధ్యాయులను విడిపోయిన జిల్లాకు బదిలీగా పంపిస్తారు. పోస్టులు లేని పరిస్థితిలో, ఆప్షన్ ఇచ్చినప్పటికీ దానికి ఉపయోగం ఉండదని గమనించాలి.ఒకసారి క్యాడర్ వారీగా జిల్లా పునర్విభజన పూర్తయ్యి, ఆప్షన్లు ఇచ్చిన తరువాత, ఆయా ఉద్యోగులు ఆ జిల్లాల పరిధిలోనే భవిష్యత్తులో బదిలీలు పొందాల్సి ఉంటుంది. ఉదాహరణకు, కోనసీమ జిల్లాలో ఉపాధ్యాయులు తక్కువగా ఉన్నట్లయితే,తూర్పుగోదావరి జిల్లా నుంచి కొంతమంది ఉపాధ్యాయులు ఆప్షన్ లేదా బదిలీ ద్వారా కోనసీమ జిల్లాకు వెళ్లాల్సి ఉంటుంది.

పునర్విభజన తర్వాత ఉద్యోగులు తమకు కేటాయించిన జిల్లాను సొంత జిల్లాగా భావించి, ఆ జిల్లాలోనే భవిష్యత్తు బదిలీలకు అర్హులు అవుతారు.

## తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్

### - మాజీ ఎమ్మెల్యే వర్మ



**పిఠాపురం, (మనసులో మాట) జనవరి 18:** తెలుగు జాతి గర్వించదగ్గ మహానాయకుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం పిఠాపురం నియోజకవర్గంలో ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ పిఠాపురం పట్టణంలోను మండలం లోను ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిఠాపురం పట్టణంలోని బంగారమ్మ రావిచెట్టు సెంటర్, మిరపకాయల వీధి, ఇందిరా నగర్ సహా మండలంలోని విరవాడ, కుమారపురం గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు వర్మ పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్టీఆర్ అంటే కేవలం మూడు అక్షరాలు కాదని, తెలుగువారి ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. "సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు" అనే నినాదంతో ప్రజాహితం కోసం పరితపించిన మహనీయుడు ఎన్టీఆర్ అని, ఆయన ప్రతి పేదవాడి గుండెల్లో తీపి జ్ఞాపకమని అన్నారు. వర్ధంతిని పురస్కరించుకుని పలు చోట్ల పేదలకు పండ్లను పంపిణీ చేశారు.తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని తమ ప్రియతమ నాయకుడికి ఘన నివాళులు అర్పించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## కాకినాడలో సోమవారం యధావిధిగా పిజిఆర్ఎస్

- ప్రజా సమస్యల పరిష్కారానికి మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- ఇంచార్జి జిల్లా కలెక్టర్ అపూర్వ భరత్

**కాకినాడ (మనసులో మాట) జనవరి 18..** అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ అపూర్వ భరత్ విజ్ఞప్తి చేశారు. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం జనవరి 19 వ తేది న కలెక్టరేట్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవనిశీఖి.ఎ. ఖజూ.గ్రశీజ.అఅ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించు కోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్**

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం ఉదయం 10.00 గంటలకు రెవెన్యూ క్లినిక్ నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల తహసీల్దార్లు తప్పనిసరిగా ఉదయం 10.00 గంటలకు కలెక్టరేట్‌లో నిర్వహించే రెవెన్యూ క్లినిక్‌కు హాజరై వినతులను స్వీకరిస్తారని తెలిపారు. అలాగే ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించేందుకు సంబంధిత ఏఓ, డీటీ లు అందుబాటులో ఉంటారని తెలిపారు.
తహసీల్దార్ కార్యాలయాల్లో నిర్వహించే రెవెన్యూ క్లినిక్‌కు మండల సర్వేయర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు తమకు సంబంధించిన అన్ని రికార్డులతో తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు.
రైతులు మరియు ప్రజలు తమ భూసంబంధిత సమస్యలు, రెవెన్యూ సమస్యలను ఈ రెవెన్యూ క్లినిక్ ద్వారా పరిష్కరించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## కర్ణాటక సంగీత ప్రముఖ వాగ్గేయకారుడు పురందరదాసు




**కాకినాడ (మనసులో మాట) జనవరి 18..** కర్ణాటక సంగీతానికి పితామహుడు, కవి, సంస్కర్త అయిన పురందరదాసు ప్రముఖ వాగ్గేయకారుడు అని విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో పురందరదాసు ఆరాధన దినోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సమానత్వం, కరుణ వంటి సందేశాలను ఆయన సంగీతం ద్వారా వ్యాప్తి చేశారని అన్నారు. ఆయన సాహిత్యం సరళంగా ఉన్నప్పటికీ లోతైనదన్నారు. సాధారణ ప్రజలతో ప్రతిధ్వనించే పదబంధాలు, ఉపమానాలను ఉపయోగించే వారని అన్నారు. సంఘంలో ఉన్న అన్ని తరగతుల వారికి చెందిన అంశాలపై కీర్తనలు రచించారన్నారు. ఆయన నాలుగు లక్షల 75 వేల కీర్తనలు రచించగా వాటిలో 225 బహుళ ప్రాచుర్యం పొందినవి ముద్రించారని అన్నారు. అదేవిధంగా 100 కీర్తనలు ఆంగ్లంలో కూడా అచ్చు వేశారని అన్నారు. పుష్య బహుళ అమావాస్య రోజున ఆయన సమాధి కావడంతో ఆయనను స్మరించుకుంటూ ఆరాధన దినోత్సవంగా జరుపుకుంటామని వెంకటేశ్వరరావు తెలిపారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, అడబాల రత్న ప్రసాద్, యనమల రామం, తురగా సూర్యారావు, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ముగిచిన పందెం

- సంక్రాంతి లో పందెం రాయుళ్ళు జోరు - కోనసీమ లో ఎటు చూసినా పందెం బరులు
- రాజకీయ నాయకులు కను సన్నుల్లో పందేలు - రాజకీయం ముందు మోకరిల్లిన పోలీసులు





**ముమ్మిడివరం (మనసులో మాట) జనవరి 18:** సంక్రాంతి సందడి ముగిసింది. వచ్చిన ప్రయాణికులు, పందెం రాయుళ్లు తిరుగుముఖం పట్టారు. మరోవైపు మూడు రోజులుగా అరుపులు, కేకలు, కేరింతలు, డ్యాన్స్‌లు, మ్యూజికల్, డబ్బు మిషన్ల లెక్కింపుల సౌండ్, వాహ నాలతో కిటకిటలాడిన పార్కింగ్ ప్రదేశాలు ఆదివారం నిశ్శబ్దం నెలకొంది. శనివారం కూడా పందేలకు అనుమతి ఇస్తారని ఎదురుచూసిన నిర్వాహకులకు నిరాశే మిగిలింది. పట్టణం, గ్రామం అన్న తేడా లేకుండా ఈ సారి ప్రతి ఊరిలోను బరులు వేశారు. గతంతో పోలిస్తే బరుల సంఖ్య పెరిగాయి. పందెం రాయుళ్ల సంఖ్య రెట్టింపు అయ్యింది. అయితే పెద్ద బరుల నిర్వాహకులు కోట్ల లాభాలను చవిచూస్తే.. చిన్న చిన్న బరులు నష్టాలను మూటగట్టుకున్నాయి. ఈ ఏడాది హైటెక్ కోడిపందేల బరులతో చిన్న,చితకా శిబిరాలు వెలవెలబోయాయి. కోనసీమ జిల్లాలో అమలాపురం, కొత్తపేట, మురముళ్ల, కాట్రేనికోన, పి. గన్నవరం, రాజోలు, సఖినేటి పల్లి, అయినవిల్లి, రామచంద్రపురం నియోజకవర్గాల్లో భారీగా ఏర్పాటు చేసిన హైటెక్ బరుల వైపే పందేంరాయుళ్లు మొగ్గు చూపారు. జిల్లా అంతటా కోడిపందేలు జోరుగానే సాగినా చిన్న,చితకా బరులు ఏర్పాటు చేసిన నిర్వాహకులు మూడు రోజుల పందేల్లో అధికశాతం నష్టపోయారు. కొంతమంది గుండాట, పేకాట శిబిరాలతో కాస్త గట్టెక్కారు. బెల్టు షాపుల ద్వారా మద్యం తరలించి అదనంగా రేట్లు పెంచి అమ్మడం, నాన్‌వెజ్ వంటకాలు, బిర్యానీల విక్రయాలే వీరిని ఆదుకున్నాయి. గతంలో లేని విధంగా ఊహించని రీతిల్లో ఎక్కడికక్కడ సమీప గ్రామాల్లో ఓ మోస్తరు పందేలు జోరుగా సాగినా చాలాచోట్ల నిర్వాహకులకు నిరాశే ఎదురైంది. ముమ్మిడివరం లో రాజుపాలెం , గేదెల్లంక, అన్నంపల్లి, అమలాపురం లో కామన గురువు, కొత్తపేట లో మందపల్లి,అయినవిల్లి లో ముక్తేశ్వరం, ఉప్పల గుప్తం లో గొల్లవిల్లి ప్రాంతాల్లో సంక్రాంతి రోజున పందేలు ఊపందుకోలేదు. భోగి రోజున పరవాలేదని పించినప్పటికీ సంక్రాంతి, కనుమ రోజుల్లో పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో కొన్ని శిబిరాల్లో గుండాట, పేకాటలతోనే శిబిరాలను నడిపించేశారు. దాదాపుగా 75 బరుల వరకు చిన్న, చితకా ఏర్పాట్లు చేసిన వారు అతికష్టం మీద బయట పడ్డారు. భట్నవిల్లి, పేరూరు, గేదెల్లంక, మందపల్లి గ్రామాల్లో ఈ సారి పందేలు జోరుగా సాగలేదు.

**షరా మామూళ్లే:**

గ్రామ, మండల కేంద్రాల్లో కోడిపందేల బరులు ఏర్పాటు చేసుకునే విషయంలో స్థానిక ప్రజా ప్రతినిధులు అనుచరగణం, కాస్త పేరొందిన నాయకులే అనుమతిలిచ్చేసి వసూళ్ల దందాలకు దిగారు. అటువైపుగా పోలీసులు పండుగ మూడు రోజులు కన్నెత్తి చూడకుండా నడుచుకునేలా డీల్స్ మాట్లాడారు. ఊరికి దూరంగా అయితే ఒక రేటు, దగ్గరగా అయితే మరో రేటు ఫిక్స్ చేసి వసూళ్లకు పాల్పడ్డారు. దీంతో నిర్వాహకులు రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు వరకు చోటా, మోటా నాయకు లకు ఏకమొత్తంగా సమర్పించుకున్నారు. చివరకు బరుల నిర్వాహకుల సంగతి ఎలా ఉన్నా పందేల పేరుతో దాదాపు అన్నిచోట్ల చోటా, మోటా నాయకులు సొమ్ములు దండుకున్నారు.

**పందేల్లో చిన్నగొడవ.. రూ.14 లక్షల నష్టం**



**ఈసారి కలిసిరాని బరులు:**

కోనసీమ జిల్లా లో ఈసారి గ్రామాల్లో కోడిపందేల బరులు నిర్వాహకులకు నష్టాలను మిగిల్చాయి. గత పందేలతో పోలిస్తే ఈ ఏడాది సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం [illegible] పందేంరాయుళ్లను ఆహ్వానించారు. అధిక పందేలు గెలుపొందిన వారికి బుల్లెట్లు నుంచి కారు వరకు [illegible] ప్రకటించారు. పేరూరు లో నిర్వహించిన కోడి పందేలలో అనాతవరం వాసి బుల్లెట్ గెలుచుకున్నారు. ఎక్కడెక్కడ నుంచో వచ్చిన పందెం రాయుళ్ల సపోర్టు పందేలను (బయట నుంచి వచ్చినవారు) సైతం ఆర్గనైజ్ పందేలుగా మార్చారు. ఆర్గనైజ్ వైపు కాకుండా పందేలను సాధారణంగా చూడడానికి వచ్చిన పందేరాయుళ్ల వైపు హెచ్చు పందేలు పట్టారు. దీంతో బయట నుంచి వచ్చినవారు లాభపడగా, సాధారణ పందెంరాయుళ్లు నష్టపోవాల్సి వచ్చింది. సంక్రాంతి కోడిపందెం వరిస్తుందని కొందరు అప్పులు చేసి మరీ పందేలు వేసి డబ్బు పోగొట్టుకున్నారు.

**మూడు నెలల జీతం పందెంపాలు:**

తెలంగాణకు చెందిన రమేష్ బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. నెలకు రెండు లక్షల జీతం వరకు వస్తుంది. సంక్రాంతికి అమలాపురం చెందిన మిత్రుడి ఇంటికి వచ్చాడు. పేరూరు లో ఏర్పాటు చేసిన కోడి పందేల్లో పాల్గొని రూ.4 లక్షలు, పేకాట లో మరో రూ.2 లక్షలు పోగొట్టుకున్నాడు. మూడు నెలల జీతం సొమ్మును కేవలం మూడు రోజుల్లో జూదంలో సమర్పించుకున్నాడు. సంక్రాంతి మూడు రోజులు ఎంజాయ్ చేయడం ముఖ్యం, డబ్బు ముఖ్యం కాదని అతను చెప్పడం కొసమెరుపు.

## సత్తెమ్మ తల్లి జాతర ముగింపు వేడుకలో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్

**జగ్గంపేట (మనసులో మాట) జనవరి 18..** కాకినాడ జిల్లా పెద్దాపురంలో ఉన్న శ్రీ సత్తమతల్లి శక్తిపీఠం అధిపతి సత్తిబాబు శర్మ ఆధ్వర్యంలో జరిగిన 52వ సత్తమ్మ తల్లి జాతర ముగింపు వేడుకలలో జగ్గంపేట జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం వేద పండితులు మరియు



శ్రీ సత్తెమ్మ తల్లి శక్తి పీఠం అధిపతి సత్తిబాబు శర్మ తుమ్మలపల్లి రమేష్ ను సత్కరించి ఆశీస్సులు

అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, వైసిపి పెద్దాపురం ఇంచార్జ్ దవులూరి దొరబాబు, నెక్కంటి సాయి ప్రసాద్, మాదారపు వీరబాబు, కాయల మణికంఠ, అడబాల వీరబాబు,గంధం శ్రీను, తోట సీతయ్య,గోకేడ పండు,కొలమూరి బుజ్జి తదితరులు పాల్గొన్నారు

# అన్న ఎన్టీఆర్ స్ఫూర్తి తెలుగువారి గుండెల్లో సజీవం

- తెలుగు వారి ఆరాధ్య దైవం ఎన్టీఆర్
- కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ 30 వ వర్ధంతి




**కాకినాడ (మనసులో మాట) జనవరి 18..** తెలుగువారి ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు స్ఫూర్తి తెలుగువారి గుండెల్లో ఎల్లప్పుడూ సజీవంగా ఉంటుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న నందమూరి తారక రామారావు వారి 30 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో కాకినాడ సిటీ నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.
శాంతినగర్ సీకోటి అప్పలకొండ నివాసం నందు నిర్వహించిన కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు, శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్ చేతుల మీదుగా పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. అనంతరం గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ నందు శ్రీ నందమూరి బసవతారకం రామారావు బస్ షెల్టర్ నందు పేదలకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. దుమ్ములపేట, పరలోవపేట, ఫ్రెజర్ పేట, పేర్రాజుపేట, జగన్నాధపురం బవునారాయణ సెంటర్, జే. రామారావు పేట, కొత్తపేట కామేశ్వరి నగర్, పాత బస్టాండ్, ప్రాంతాల నందు ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు స్థానిక నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ తెలుగు జాతి ముద్దుబిడ్డ అన్న ఎన్టీఆర్ అని, అటు సినిమా రంగాన్ని ఇటు రాజకీయ రంగాన్ని ఏలిన యుగ పురుషుడని, ఆనాడు ఎన్టీఆర్ గారు ముందుచూపుతో ఆలోచించి చేసిన పథకాలే ఆదివారం ప్రతి పేదవాడికి శ్రీరామరక్షగా ఉన్నాయని అందుకే ఎన్టీఆర్ ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, తెలుగు జాతి యొక్క ఖ్యాతిని భారతదేశానికి తెలియజేసి తెలుగువాడి ఆత్మగౌరవాన్ని కాపాడిన వ్యక్తి ఎన్టీఆర్ అని, భారతదేశంలో ఎన్నో రాజకీయ పార్టీలు ఉన్నప్పటికీ పేదవాడికి పట్టెడు అన్నం పెట్టాలనే ఉద్దేశంతో ఆ రోజుల్లో రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం ప్రారంభించిన మహనీయుడు అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి పేదవాడికి కూడూ, నీడ, గుడ్డ ఉండాలనే ఉద్దేశంతో ఎన్నో ఉన్నతమైన కార్యక్రమాల చేసిన ఘనత ఒక్క ఎన్టీఆర్ కే దక్కుతుందని, అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గ్రంధి నారాయణరావు, వాసిరెడ్డి ఏసుదాసు, బూరిగ ఆశీర్వాదం, సీకోటి అప్పలకొండ, గదుల సాయిబాబా, బచ్చు శేఖర్, పంతాడి రాజు, ఎం ఏ తాజుద్దీన్, తుమ్మల రమేష్, ఎం.డి ఆన్సర్, పలివెల రవి అనంత కుమార్, ఒమ్మి బాలాజీ, బంగారు సత్యనారాయణ, గద్దం పూర్ణ చంద్రశేఖర్, ఎం డీ ఖాన్, నల్లూరి శ్రీనివాస్, ఎస్ కే రహీమ్, ఏ వి డి మెంటారావు, గుత్తుల రమణ, గోపిశెట్టి భూరయ్య, ఎన్టీఆర్ అశ్రీఫ్ ఆలీ, చింతలపూడి రవి, పొంగా బుజ్జి, పలివెల లక్ష్మి, బత్తుల భవాని, కోడూరు పెద్ద, అమల కంటి బలరాం, రెడ్డనం సత్తిబాబు, మల్లాడి గంగాధరం, పాలిక నాని, గుమ్మల్ల చిన్నా, పులుపుకూర శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## జగ్గంపేటలో ఎన్టీఆర్ 30 వ వర్ధంతి

రక్తదాన శిబిరం ఏర్పాటుచేసిన ఎమ్మెల్యే నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు నవీన్

**జగ్గంపేట (మనసులో మాట) జనవరి 18..** జగ్గంపేటలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథులుగా హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. జగ్గంపేట సెంటర్లో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగ్గంపేట టిడిపి కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 150 మంది టీడీపీ నాయకులు, రక్తదానం చేయగా ఈ రక్తాన్ని కాకినాడ శ్రీ యువసేన రక్త నిధి కేంద్రం సతీష్ ఆధ్వర్యంలో రక్తాన్ని సేకరించారు. రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు రక్తాన్ని ఇచ్చి శిబిరాన్ని ప్రారంభించారు. తాళ్లూరు వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్, ఎన్టీఆర్ వీరాభిమాని దాపర్తి సీతారామయ్య స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే ఒక ధ్రువతార ఎన్టీఆర్ కోల్పోయి 30 సంవత్సరాలు గడిచిందని ఆయన తెలుగు ప్రజల గుండెల్లో ఉన్నారని ఆయన వర్ధంతి సందర్భంగా సేవలను గుర్తించి ప్రతి పంపించే విధంగా నడుచుకోవాలని ఈరోజు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఈరోజు 150 మంది రక్తదానం చేశారని ఇటువంటి మహనీయుడు ఆత్మ కు శాంతి చేకూరాలని ఆయన ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, బస్వా వీరబాబు, అడబాల భాస్కరరావు, ఉంగరాల రాము, కొత్త కొండబాబు, పోతుల మోహనరావు, వీరం రెడ్డి కాశిబాబు, పిల్ల చంటిబాబు, తోట రవి, కుంచె రాజా, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, బుర్రి సత్తిబాబు, తోట గాంధీ, కంటిపూడి సత్యనారాయణ, నీలం శ్రీను, అనుకూల శ్రీకాంత్, క్లీన్ అండ్ బ్యూటిషన్ కార్పొరేషన్ డైరెక్టర్ గెద్దాడ సత్యవేణి, మండల మహిళా అధ్యక్షురాలు నకిరెడ్డి సూర్యవతి నాలుగు మండలాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పండగ సెలవులుతో స్వామివారి దర్శనానికి వేలాది గా తరలివచ్చిన భక్తులు



**గోకవరం (మనసులో మాట), జనవరి 18 :** గోకవరం మండలం తంటికొండ గ్రామంలో కలియదైవంగా వేంచేసిన ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో శనివారం తెల్లవారుజామున నుంచి మేలుకొలుపు, మధ్యాహ్నం 12 గంటలకు పల్లకి సేవ, పంచ హారతులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ స్వామివారి దర్శనానికి ముక్కనుమ పర్వదినం, పండగ సెలవులు ఆఖరి రోజు అవడంతో వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమానికి తంటికొండ గ్రామానికి చెందిన నారా అమ్మన రాజా కుటుంబ సభ్యులు రూ 57 వేలు శ్రీ స్వామివారికి సమర్పించారు. భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం జరిగిందని దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర తెలిపారు

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

- జిల్లా పార్టీ ఆధ్వర్యంలో
- ఎన్టీఆర్ సేవలను కొనియాడిన ప్రధాన కార్యదర్శి కాశి నవీన్ కుమార్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 18:** తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహా నటుడు, మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా రాజమహేంద్రవరంలో తూర్పు గోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాశి నవీన్ కుమార్ అధ్యక్షతన ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాశి నవీన్ కుమార్ మాట్లాడుతూ పౌరాణిక పాత్రల ద్వారా తెలుగు సంస్కృతీ, సంప్రదాయాలను విశ్వ వ్యాప్తంగా చాటిన మహా నటుడిగా, అలాగే రాజకీయ రంగంలో పేదలు, మహిళలు, వెనుకబడిన వర్గాల సంక్షేమానికి అనేక సంస్కరణలు తీసుకొచ్చిన యుగ పురుషుడిగా ఎన్టీఆర్ చిర స్థాయిగా నిలిచారని కొనియాడారు. ముఖ్యంగా మహిళల గౌరవం, స్వాభిమానాన్ని కాపాడే దిశగా మహిళా సంక్షేమ పథకాలు ఎన్నో ప్రవేశపెట్టి తెలుగు ఆడపడుచుల అన్నగా ప్రజల హృదయాల్లో నిలిచారని గుర్తు చేశారు. కిలో బియ్యం రూ.2లకే పథకం ద్వారా పేదవాడి ఆకలి తీర్చిన గొప్ప మానవత్వం కలిగిన నాయకుడన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి అధ్యక్షతన ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా మనమంతా పనిచేయాలని టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆయన సేవలను గుర్తించి, కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డుతో గౌరవించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రవి యాదవ్, కొత్తల కిషోర్, సిర్రా ప్రకాష్, కొప్పిశెట్టి రాంబాబు, ఎలిశెట్టి తాటబాబు, గోర్సా సత్యనారాయణ, సూరిబాబు, దేవుడు, చిన్ని, సూర్యనారాయణ, బొత్స రామారావు, నిర్మల్ కుమార్ యాదవ్, బొమ్మనవొయ్న నాగేంద్ర నాథ్, వనచర్ల సుజాత, సిద్దబత్తుల సునీత, సావిత్రి, పైలా కుమారి తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## తెలుగు ప్రజల ఆరాధ్యదైవం ఎన్టీఆర్

### టిడిపి గుంటూరు జిల్లా యస్టీ సెల్ ప్రధానకార్యదర్శి మేడారామకృష్ణ

**పల్నాడు, జనవరి 18,( మనసులో మాట):** కారణజన్ముడు, యుగ పురుషుడు, పేదల పెన్నిధి, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి సినీ వినీలాకాశంలో ధృవతారగా వెలిగి, రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడైన అన్న ఎన్టీఆర్ తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన ఆయన మనందరికీ ప్రాతఃస్మరణీయుడు. కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతుకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, రాయలసీమకు సాగు, తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఉమ్మడి రాష్ట్రాలలో ఎవరైనా ఉన్నారు అంటే ఒక నందమూరి తారక రామారావు మాత్రమేనని అన్నారు. 30వ వర్ధంతి నాడు నందమూరి రామారావు ఆ మహనీయుడు మనకు ఆదర్శం. ఆయన వేసిన బాట అనుసరణీయమని మేడా రామకృష్ణ అన్నారు.

## బాదం మాధవరావు సేవలు చిరస్మరణీయం




**పిఠాపురం, ( మనసులో మాట) జనవరి 18:** మహాదాత బాదం మాధవరావు తృతీయ వర్ధంతి పిఠాపురంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం బాదం మాధవరావు వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక పీఠికాపుర వైభవం గ్రంథాలయం నందు అభ్యుదయ కళావేదిక ఆధ్వర్యంలో బాదం మాధవరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాదం మాధవరావు చేసిన సేవలను పలువురు కొనియాడుతూ.. విద్యాదాతగా ఎన్నో విద్యాలయాలకు స్థలాలు కేటాయించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. సేవ సంస్కరణలకు స్ఫూర్తి ప్రదాత గా అనునిత్యం సమాజ అభ్యున్నతికి పాల్పడిన వ్యక్తి బాదం మాధవరావు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భరతనాట్య, సంగీత గురువులు డాక్టర్ పిల్లా సత్యనారాయణ,వింజమూరి గాయత్రి, సభ్యులు పెమ్మరాజు సత్య రామచంద్రరావు, గట్టి శ్రీకృష్ణదేవరాయలు, కేవీవీఎస్ ప్రసాద్ మాస్టారు, కొమనాపల్లి అప్పారావు, ఫైండా శ్రీనివాసరావు, వారణాసి కామేశ్వర శర్మ, చిన్నారి సతీషు,బావిశెట్టి లక్ష్మీనారాయణ, లింగంపల్లి రవీంద్రబాబు, చింతపల్లి సింహాద్రి, నాగేశ్వరరావు,కొండేపూడి శంకరరావు,అల్లవరపు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారి ఖ్యాతిని విశ్వమంతా చాటి చెప్పిన విశ్వవిఖ్యాత, టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్



**గోకవరం (మనసులో మాట), జనవరి 18 :** తెలుగువారి ఖ్యాతిని విశ్వమంతా చాటి చెప్పిన విశ్వవిఖ్యాత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి గోకవరం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘన నివాళులు అర్పించారు. ఆదివారం మండల కేంద్రమైన గోకవరంలోని స్థానిక దేవి చౌక్ సెంటర్లో దివంగత నందమూరి తారక రామారావు విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు

## సంస్కృతాంధ్ర పండితులు తాళ్లూరి మాతృమూర్తి కి ఘన నివాళులు



**గుంటూరు, జనవరి 18:** సంస్కృతాంధ్ర పండితులు ప్రకాశం జిల్లా తిమ్మసముద్రం శ్రీ గోరంట్ల వెంకన్న సంస్కృత కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డా తాళ్లూరి ఆంజనేయులు మాతృమూర్తి శతాధిక వృద్ధురాలు, దివంగత శ్రీమతి సరస్వతి (102) చిత్రపటానికి పలు రంగాల ప్రముఖులు, బంధుమిత్రులు ఘనంగా నివాళులర్పించారు. కారంచేడు స్వగృహం లో ఆదివారం జరిగిన పెద్ద కర్మ కు ఆంజనేయులు చిన్ననాటి స్నేహితులు, రాష్ట మాజీ మంత్రి డా. దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఆ కళాశాల విద్యార్థి సంఘ పూరవాధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు, సీనియర్ జర్నలిస్ట్ ఎస్ కొండలరావు, హోటల్స్ అధినేత ఎస్ నారాయణరెడ్డి తదితరులు చిత్రపటం వద్ద నివాళులర్పించి, ఆంజనేయులు మాస్టారు ను పరామర్శించి తమ ప్రగడ సంతాపం తెలిపారు.

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి దాడిశెట్టి రాజా



**రౌతులపూడి, (మనసులో మాట) జనవరి 18:** ఇటీవలే అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులను వైయస్సార్సీపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ గిరిబాబు తో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా సంఘటన వివరాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దాడిశెట్టి రాజా మాట్లాడుతూ ఈ అగ్ని ప్రమాద బాధితులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని వాళ్లకి పక్కా ఇల్లు కట్టించి ఇవ్వాలని రాజా డిమాండ్ చేశారు. అనంతరం 36 కుటుంబాలకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. నర్సాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణమరాజు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున బాధితుల ఒక్కో కుటుంబానికి 5000 రూపాయలు చీరలు పంపిణీ చేశారు. రౌతులపూడి జడ్పిటిసి గొల్లు లక్ష్మణమూర్తి ( చిన్న దివానం), వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి జమీలు, రౌతులపూడి మండలం వైయస్సార్సీపి అధ్యక్షులు చింతకాయల వీర వెంకట సత్యనారాయణ, రౌతులపూడి ఉపసర్పంచ్ వాసిరెడ్డి భాస్కర్ బాబు, మాజీ జడ్పిటిసి చెన్నాడ సత్తిబాబు, మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి, ఎస్ అగ్రహారం సర్పంచ్ సర్వం శ్రీనివాస్, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గొల్లు వెంకటరమణ, ఎస్ పైడిపాల సర్పంచ్ జిగిరెడ్డి సత్తిబాబు, ఎంపీటీసీ రాయి ప్రసాద్, రౌతులపూడి మండల వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహనీయునికి ఘన నివాళి

### - టిడిపి రూరల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి)




**కాకినాడ (మనసులో మాట) జనవరి 18..** కాకినాడ రూరల్ నియోజకవర్గం కొవ్వాడ గ్రామంలో రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ల ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ రూరల్ నియోజకవర్గం కో కో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ బాబి విచ్చేసి కొవ్వాడ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం పారిశుద్ధ కార్మికులకు సాలువుతో సత్కరించి ఫ్రూట్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు.. ప్రభంజనం అదొక సంచలనం. తెలుగువాడి విశ్వరూపం వెండితెరపై రారాజుగా వెలుగొందారు రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారు తెలుగుదనానికి ప్రతిరూపంగా నిలిచారు తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైంది సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్లని నినదించారు.కోట్లాది హృదయాల్లో కొలువైన ఎన్టీఆర్ నిత్యస్ఫూర్తి అని తెలిపారు.

## చాంద్రమానం ప్రకారం 11వ మాసమైన మాఘమాసం ప్రారంభం




**కాకినాడ (మనసులో మాట) జనవరి 18..** కార్తీక మాసం లో దీపానికి ఎంత ప్రాముఖ్యత ఉంటుందో, మాఘమాసంలో స్నానానికి అంత ప్రాముఖ్యత అంత ప్రాధాన్యత ఉంది. ఈ మాసం అంతా తెల్లవారు ఝామునే లేచి స్నానం ఆచరించటం ప్రధానం. ఆ తరువాత సూర్య భగవానుడికి పూజ విశేషం. దుఃఖ దారిద్ర్యనాశాయ శ్రీ విష్ణోస్తోషణాయచ ప్రాతః స్నానం కరోమ్యద్య మాఘే పాపవినాశనం " అనే ఈ శ్లోకాన్ని పఠిస్తూ, నదులలోగాని, చెరువులలో గాని ,బావులవద్దగాని, స్నానం చెయ్యడం విశేషం. పైన చెప్పిన ప్రదేశాలలో కుదరకపోతే ,కనీసం ఇంట్లో స్నానం చేస్తునప్పుడు, గంగ,గోదావరి, కావేరి వంటి పుణ్య నదులను తలుచుకుంటూ స్నానం ఆచరించవలెను.స్నానాంతరం ఏదైనా ఆలయానికి వెళ్ళడం మంచిది.ఈ మాసంలో శివాలయంలో నువ్వులనూనెతో దీపాలను వెలిగించవలెను. ఈ మాసంలోని ఆదివారాలు సూర్య ఆరాధనకు ఎంతో ఉత్కృష్టమైనవి. అసలు మాఘ మాసం లో ప్రతి వారు సూర్యుడికి అర్ఘ్యం ఇచ్చుకోవాలి. ఉపనయనం అయిన వారు మంత్రంతో అర్ఘ్యం ఇస్తారు. అలాకాని పక్షంలో ప్రతి ఒక్కరు ప్రొద్దున్నే సూర్యోదయ సమయంలో, శుచిగా , సూర్యుడి నామాలు చెబుతూ అర్ఘ్యం ఇచ్చుకోవాలి.కనీసం ప్రతి ఆదివారం తప్పనిసరిగా సూర్యోదయ సమయంలో సూర్యుడిని ఆదిత్య హృదయంతో స్తుతించడం వల్ల, అన్ని అనారోగ్యాలు నశించి, ఆయురారోగ్యాలను కలుగ చేస్తాడు సూర్య భగవానుడు. ఇది శాస్త్ర వచనం. అలాగే ఈ మాసంలో రథ సప్తమితో పాటు చాలా విశేషమైన రోజులు ఉన్నాయి. శ్రీ పంచమి, వరచతుర్దశి , వరుణ షష్టి, భీష్మ అష్టమి, భీష్మ ఏకాదశి, మాఘ పూర్ణిమ.

## సంక్రాంతి ముగిసిన చరిత్ర సృష్టిస్తున్న మన శంకర వర్రప్రసాద్ గారు

### - మహిళల మణులు ఆదరభిమానమే

### - సినిమా థియేటర్లు హౌస్ ఫుల్ కు నిదర్శనం



**గోకవరం (మనసులో మాట), జనవరి 18 :** సంక్రాంతి ముగిసిన సినిమా థియేటర్లు హౌస్ ఫుల్ తో చరిత్ర సృష్టిస్తున్న మన శంకర వరప్రసాద్ గారు అంటూ మెగాస్టార్ అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకర్ వరప్రసాద్ గారు మూవీ రిలీజ్ అయి వారం రోజులు కావస్తున్న యంగ్ హీరోలకు దీటుగా పోటీ వచ్చినప్పటికి ఊహకి అందని విధంగా చిన్న సెంటర్లు కూడా నాలుగు షోలు ఉదయాన్నే హౌస్ ఫుల్ అవ్వడం టిక్కెట్లు అయిపోయాయి అనడం ఎన్నో సంవత్సరాల నుంచి ఎవరికి వినిపించని మాట చిరంజీవి నటించిన మన శంకర్ వరప్రసాద్ గారు ఆ రోజులు గుర్తు చేస్తున్నాయి అని మెగా అభిమానులు, ప్రేక్షకులు పేర్కొంటున్నారు. గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలోని గోపికృష్ణ మల్టీప్లెక్స్ లో రోజుకి నాలుగు షోలు వేస్తున్న ప్రతిరోజు ఉదయం 9 గంటలకే నాలుగు షోలు హౌస్ ఫుల్ అవ్వడం ఇది మెగా రికార్డ్ అని ఎవరివల్ల సాధ్యం కాదని పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా థియేటర్ యాజమాన్యం మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లగా ఎన్నడూ చూడని విధంగా ఉదయాన్నే నాలుగు షాలుకి టికెట్లు బుక్ అవడం ఇదే మొదట మూవీ అని థియేటర్ యాజమాన్యం డంకాపదంగా తెలియజేస్తున్నారు.

**ఇది ఫ్యాన్ ఇండియా మూవీ కాదు..**

ఇది ఫ్యాన్ ఇండియా మూవీ కాదు అయినప్పటికీ ఇప్పటివరకు 300 కోట్లు గ్రాసు 130 కోట్లు షేర్ మొత్తం 430 కోట్లు వసూలు చేసిన మెగా మ్యాజిక్ మూవీ మన శంకర వరప్రసాద్ గారు అని, ఏది ఏమైనా మహిళలు తలుచుకుంటే ఏదైనా చేయగలరు అని అందుకు మన శంకరా వరప్రసాద్ గారు మూవీకి మహిళల మణులు ఆదరభిమానమే నిదర్శనం అన్నారు.ఇదే మాదిరిగా ఇంకొక రెండు రోజులు ఉంటే 500 నుంచి 600 కోట్ల రూపాయలకు మన శంకర వరప్రసాద్ గారు మూవీ వసూలు చేయటం ఖాయమని పలువురు సినీ ప్రేమికులు, మెగాస్టార్ అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు



### గత ప్రభుత్వంలో ఉద్యోగులపై పెట్టిన కేసులను రద్దు చేయండి

## సిఎం కి విజ్ఞప్తి

### ఏపీ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఎం రవికుమార్

**కాకినాడ (మనసులో మాట) జనవరి 18..** కాకినాడ నగరానికి శనివారం విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు , చేయూత సంస్థ వ్యవస్థాపకులు యం.రవికుమార్, కాకినాడ జిల్లా అధ్యక్షులు ఎస్.కె.వి. భాషా, రాష్ట్ర కార్యదర్శి యం. ఏ.అలీం బృందం విజ్ఞప్తి చేశారు .ఈ సందర్భంగా ఇటీవల కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ( సిపిఎస్ ) ఉద్యోగులకు డి ఎ సుమారు 1100 కోట్ల రూపాయలు విడుదల చేసినందులకు కృతజ్ఞతలు తెలిపారు .ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ( ఓ పి ఎస్ )పునరుద్ధరణ కోసం తగు చర్యలు తీసుకోవాలని, గత ప్రభుత్వంలో ఉద్యోగుల పై పెట్టిన కేసులను కొట్టివేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయు లతో ఏర్పాటు చేసిన సామాజిక సేవా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న చేయూత సంస్థ సేవలను చేయుతరవి, సీఎంకు వివరించారు. అంతేకాకుండా చేయూత సేవా ప్రణాళిక ప్రత్యేక బ్రోచర్ని సీఎం కు అందజేశారు. వాటిలో పొందుపరిచిన అంశాలను పరిశీలించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేయూత సంస్థ అధినేత డా.రవికుమార్ ను అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న విద్య అభివృద్ధి విషయాలను అమలు చేయడమే కాక సామాజిక సేవ ద్వారా కూడా వాటి ఫలితాలను క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లడానికి ఉపాధ్యాయ సంఘాలు చేస్తున్న కృషిని సి ఎమ్ అభినందించారు. ఉద్యోగ బాధ్యతను నిర్వహిస్తూ సేవ రంగం ద్వారా కూడా తమ వంతు బాధ్యతలను నిర్వహిస్తున్న చేయూత బృందాన్ని సీఎం కొనియాడారు .ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖరం కూడా చేయూత సంస్థ చేస్తున్న విశేష సేవా కార్యక్రమాలను సీఎంకు వివరించారు.

## కొత్త అల్లుడికి సరికొత్తగా విందు భోజనం



**పెదపూడి, (మనసులో మాట) జనవరి 19;** ఆత్మీయ అనురాగాలకు, పసందైన వంటకాలతో విందు భోజనాలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎంతో ప్రసిద్ధి. ప్రస్తుత కాకినాడ జిల్లా పెదపూడి మండలం కరకుదురు గ్రామానికి చెందిన జనసేన అధ్యక్షుడు పాఠంశెట్టి వెంకటేష్ కు ఇటీవల కడప మండలం కు చెందిన శివపార్వతి వివాహమైంది. కోరుమిల్లి గ్రామానికి చెందిన ఎర్రంనీడి సత్యనారాయణ రాణి దంపతులు సంక్రాంతి పురస్కరించుకుని తమ అల్లుడైన పాఠం శెట్టి వెంకటేష్, కుమార్తె శివపార్వతి లకు పసందైన 250 రకాల వంటకాలతో విందు భోజనం అందించారు. సంక్రాంతిని పురస్కరించుకుని సాంప్రదాయ బద్ధంగా అరిటాకులో 250 రకాల వంటకాలతో అందించిన విందు భోజనాన్ని వెంకటేష్, శివ పార్వతి ఆనంద భరితంగా లొట్టలు వేసుకుంటూ ఆరగించారు. వెంకటేష్ శివపార్వతి దంపతులు పెద్దలు సత్యనారాయణ రాణి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు

## పెదపూడిలో వైభవంగా ఎన్టీఆర్ వర్ధంతి



**పెదపూడి (మనసులో మాట) జనవరి 19;** కాకినాడ జిల్లా పెదపూడి లో ఆదివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ ఎన్టీ రామారావు వర్ధంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మండల కూటమి కన్వీనర్ పుట్టా గంగాధర్ చౌదరి, యూత్ నేత ఆరుమిల్లి అమ్మన్న చౌదరి ఆధ్వర్యంలో పెదపూడి ఎన్టీఆర్ భవన్లో వర్ధంతి వేడుకలను నిర్వహించారు. అనపర్తి నియోజకవర్గం కన్వీనర్ నల్లమిల్లి మనోహర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. భారతదేశ చరిత్రలో సరికొత్త రాజకీయాలను సృష్టించిన మహానేత ఎన్టీ రామారావు మాత్రమేనని మనోజ్ రెడ్డి అభివర్ణించారు. బడుగు బలహీన వర్గాలకు, యువతకు రాజకీయ ప్రాధాన్యత గుర్తింపు అందించిన మహానేతగా ఎన్టి రామారావు కే విశిష్ట ఖ్యాతి దక్కిందని పుట్టా గంగాధర్ చౌదరి అన్నారు. ఏఎంసీ చైర్మన్ జుత్తుక సూర్య కుమారి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిబిరి శెట్టి గణేష్, కోరా రామన్న చౌదరి, సానా శ్రీనివాసరావు, కరకుదురు దత్తుడు,ఆరుమిల్లి వాసు, మందపల్లి సత్యనారాయణ, కుమారప్రియం సొసైటీ చైర్మన్ ప్రత్తిపాటి భద్రరావు, ఎలిదిండి సుబ్రమణ్యం, కాకర రామాంజనేయులు, పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# నేడు పిజిఆర్ఎస్


**పిఠాపురం, ( మనసులో మాట ) జనవరి 18:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కార్యక్రమం ఈరోజు పిఠాపురం పట్టణంలో పాత బస్టాండ్ వద్దగల పాడా కార్యాలయంలో జరుగుతుందని ప్రాజెక్టు డైరెక్టర్ పి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన కార్యక్రమంలో అర్జీదారులు వివిధ సమస్యలపై ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేశారు. ప్రజా ఫిర్యాదులు పరిష్కార వ్యవస్థ పిజిఆర్ఎస్ కి నేరుగా హాజరు కాలేని వారికోసం ఆన్లైన్ లో అర్జీలు నమోదు చేసుకునేందుకు సదుపాయం ఉన్నట్లు తెలిపారు. ఆన్లైన్ లో మీకోసం ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ ఎవవనశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవాలని తెలిపారు.

# తణుకులో సందడి చేసిన "మన శంకర వరప్రసాద్" మూవీ టీం



**తణుకు జనవరి18 (మనసులో మాట)..** తణుకు పట్టణంలో "మన శంకర వరప్రసాద్" సినిమా యూనిట్ సందడి చేసింది. ఈ సందర్భంగా సినిమా దర్శకుడు అనిల్ రావిపూడి తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ నివాసానికి మర్యాదపూర్వకంగా విచ్చేశారు. దర్శకుడు అనిల్ రావిపూడి సహా మూవీ టీంను ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సాదరంగా స్వాగతించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం వారిని తన నివాసానికి ఆహ్వానించి ఆతిథ్యం అందించారు. ఈ భేటీ సందర్భంగా సినిమా రంగం, కళా సాంస్కృతిక అంశాలపై స్నేహపూర్వకంగా చర్చ జరిగింది. పట్టణంలో సినిమా యూనిట్ రాకతో అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది.

# ధనమ్మ తల్లి ఆలయానికి పోటెత్తిన భక్తులు




కపిలేశ్వరాపురం (మనసులో మాట) జనవరి 18 కపిలేశ్వరపురం మండలం కేదార్లంక గ్రామంలో కొలువైన శ్రీ దనమ్మ తల్లి ఆలయానికి భక్తులు పోటెత్తారు. సంక్రాంతి పండగ వెళ్లిన తర్వాత వచ్చిన అమావాస్య ఆదివారం కావడంతో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుండి వేలాదిగా భక్తులు తరలి వచ్చి, అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళలు అమ్మవారికి కుంకుమ, చీర, రవికెలు, గాజులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి ఆలయ ప్రాంగణం, భక్తులు సౌకర్యార్థం నెలకొల్పిన షెడ్లు భక్తులు తో కిటకిటలాడింది. అమ్మవారికి సమర్పించిన కోళ్లు, మేకలు తో చేసిన వంటకాలు మాంసాహార ప్రియులు బంధు, మిత్రులు తో కలసి సామూహికంగా విందు ఆరగించారు.

### సూర్యచంద్రులు ఉన్నంత వరకు ఎన్టీఆర్ చేసిన

# సేవలు నిలిచే ఉంటాయి

### - తెలుగుజాతి చరిత్రలో ఎన్టీఆర్ కీర్తి అజరామరం

### - ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**కొత్తపేట( మనసులో మాట) జనవరి 18..** విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, మకుటం లేని మహారాజు స్వర్గీయ ఎన్టీఆర్ కీర్తి తెలుగుజాతి ఉన్నంతవరకూ అజరామరంగా నిల్చి ఉంటుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మహానుభావులు కొందరే ఉంటారని, చరిత్ర సృష్టించడం కోసమే ఎన్టీఆర్ వంటి మహనీయులు పుడతారని అన్నారు. నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా కొత్తపేట బస్టాండ్ సెంటర్ లో, వాడపాలెంలో ఎన్టీఆర్ విగ్రహాలకు ఆయన, ఆకుల రామకృష్ణ నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పేదలకు వస్త్రదానం, అన్నదానం చేశారు. గవర్నమెంట్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, జ్యూస్ లతో కూడిన కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుల్లో చిరస్మరణీయుడు నందమూరి తారకరామారావు, అని అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించడం, తొమ్మిది నెలల కాలంలోనే చరిత్ర సృష్టించి అధికారంలోకి తీసుకురావడం ఆయనకే చెల్లిందని, తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని పెంపొందించిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. కనీస అవసరాలు, కనీస సౌకర్యాలు పేద ప్రజలకు అందాలని రాజకీయాల్లోకి వచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. భూస్వాముల పాలన, జమీందారుల పాలనను ప్రజా పరిపాలనగా మార్చిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ప్రజా ప్రతినిధులు అంటే హైదరాబాదులోనే ఉంటారు, ప్రజలకు కనపడరు, ఎన్నికలు ఎప్పుడు వస్తే అప్పుడు మాత్రమే కనపడతారు అనే నానుడి ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రాకముందు ఉండేదని, దానిని మార్చి సామాన్యులను, విద్యావంతులను రాజకీయాల్లోకి తీసుకువచ్చి, రాజకీయాల్లో ఓనమాలు తెలియని వారిని ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా చేసిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందన్నారు. సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడంలో ఎన్టీ రామారావుకు ఎన్టీరామారావే సాటి అని కీర్తించారు. ఆనాడు ఆయన తీసుకున్న నిర్ణయాలు ఈనాటికి రాష్ట్రానికి, దేశానికి ఆదర్శంగా ఉన్నాయన్నరు. రెండు రూపాయలకే కిలో బియ్యం, పేదలకు పక్కా గృహాల నిర్మాణం, సగం నరికే చీర, ధోవతీ పథకం,రూ.50కే హార్స్ పవర్ విద్యుత్తు అందించడం, సింగిల్ విండో విధానంలో సహకార పరపతి సంఘాల్లో తక్కువ వడ్డీకే రుణాలు అందజేత, కరణం, మున్సబ్ వ్యవస్థల రద్దు, మండల వ్యవస్థ ఏర్పాటు, మహిళలకు ఆస్తి హక్కు కల్పించడం వంటి అనేక నిర్ణయాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయన్నారు. మహిళలకంటూ గుర్తింపు వచ్చింది అంటే ఎన్టీ రామారావు తీసుకున్న నిర్ణయాలే కారణమన్నారు. ఆనాడు ఆయన తీసుకున్న నిర్ణయాలే నేటికీ శిరోధార్యంగా ఉన్నాయని అన్నారు. నాడు ఎన్టీఆర్ వృద్ధులకు, వితంతువులకు పింఛన్ అందించే పథకం తీసుకొచ్చారని, నాడు ఆయన ఇచ్చిన రూ.30ల పింఛన్ నేడు రూ.4వేలకు చేరిందన్నారు. పింఛన్ అయినా, పేదలకు బియ్యం పంపిణీ అయినా, జనతా వస్త్రాలైన, తెలుగు గ్రామీణ క్రాంతిపథం అయినా పేద ప్రజలే దేవుళ్ళుగా పరిపాలన చేసిన వ్యక్తి ఎన్టీ రామారావు అని కొనియాడారం. ఆయన పరిపాలించింది కేవలం 7 ఏళ్ల 8నెలల కాలం అయినా అది ఒక చరిత్రగా నిలిచిందని, ఎన్టీ రామారావు పరిపాలన అంటే చరిత్రలో సువర్ణాక్షరాలుగా నిలిచిందన్నారు. నదుల అనుసంధానం కోసం తమిళనాడుకు తెలుగు గంగతో నీళ్లు ఇచ్చినా, నేడు జరుగుతున్న ప్రాజెక్టులకు సంకల్పం చేసినా ఎన్టీఆర్ తీసుకున్న నిర్ణయాలే అన్నారు. సూర్య చంద్రులు ఉన్నంతవరకు ఎన్టీఆర్ పేద ప్రజలకు చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. కొత్తపేటలో 2019 ముందు అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు రూ. 5లకే భోజనం అందించే వాళ్ళమని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అన్నా క్యాంటీన్లు రద్దుచేసి, పేదల చేతుల్లో అన్నం ముద్ద నేలపాలయ్యేలా చేశారని, తిరిగి త్వరలోనే కొత్తపేటలో అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తామని, తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీ లు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి ఎన్టీఆర్



**గండేపల్లి (మనసులో మాట) జనవరి 18..** బడుగు బలహీన వర్గాలకు క్రీస్తు శేషులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు అన్నారు. ఆదివారం దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు వర్ధంతి పురస్కరించుకొని గండేపల్లి గ్రామంలో ఆదివారం జాతీయ రహదారి పక్కనే ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఎన్ టి రాజా పురం గ్రామంలో సొసైటీ చైర్మన్ కంటిపూడి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఉన్న పేద ప్రజలకు సుమారు 50 మందికి దుస్తులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా మురారి గ్రామంలో గ్రామ ఉపసర్పంచ్ ఆస్తి వసంత్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్లం రెడ్డి రామకృష్ణ,మండల యువత అధ్యక్షుడు సుంకువల్లి రమేష్, వెంపాటి రాజు, పోతుల బుల్లిదొర, రెడ్డి సుబ్బారావు, ముంగర సూర్యారావు, గ్రామ టిడిపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ యన్.టి.రామారావు 30 వర్ధంతి సందర్భంగా..

# తెలుగు జాతి గుండెల్లో చెరగని ముద్ర అన్నా ఎన్టీఆర్

### - సీనియర్ టిడిపి నాయకుడు పైలా సత్యనారాయణ



**ఏలేశ్వరం (మనసులో మాట) జనవరి 18..** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఏలేశ్వరం నగర పంచాయతీ మాజీ ఉపాధ్యక్షుడు టిడిపి నాయకుడు పైల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివారం ఆయన స్వగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పైలా సత్యనారాయణ మాట్లాడుతూ నిలువెత్తు స్ఫురద్రూపం, తెలుగుజాతి గుండెల్లో చెరగని జ్ఞాపకం. వాచకం ఆయన ప్రత్యేకంఅన్నారు. ఆయన కంఠంలో స్వరవిన్యాసం, నట విన్యాసం ఏకకాలంలో ప్రస్ఫుటంగా ప్రకటితమవుతాయన్నారు. క్రమశిక్షణకు పర్యాయపదం. రాముడు,కృష్ణుడు, రావణుడు, దుర్యోధనుడు తదితర పౌరాణిక పాత్రల్లో నటించి తెలుగు వారి గుండెల్లో చిరస్మరణీయుడిగా నిలచారని తెలిపారు . తెలుగు దేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పాలనాపగ్గాలు చేపట్టి పేదప్రజల గుండెల్లో గూడుకట్టుకున్న రాజకీయ దురంధరుడని కొనియాడారు. జానపదం, సాంఘికం, పౌరాణికం అనే తేడా లేకుండా అన్ని పాత్రల్లో జీవించిన విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు,నిర్మాత, దర్శకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు నిరూపించుకున్నారని వ్యాఖ్యానించారు.

# ఏలేశ్వరం లో అధ్వానంగా పారిశుద్ధ్యం

### - వార్తకు స్పందించిన ఏలేశ్వరం నగర పంచాయతీ అధికారులు






**ఏలేశ్వరం (మనసులో మాట) జనవరి 18..** ఏలేశ్వరం పట్టణంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని మనసులో మాట పత్రికలో వెలువడిన వార్తకు ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ సూర్య ప్రకాష్ ర స్పందించి ఆదివారం ఉదయమే ఆ ప్రాంతంలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించేందుకు కృషి చేశారు . అంతేకాక ఆ ప్రాంతంలో పారిశుధ్య కార్మికుల చేత బ్లీచింగ్ పౌడర్ వేసి శుభ్రపరిచారు. నగర పంచాయతీ పరిధిలో ఉన్న 20 వార్డులలో నెలకొన్న పారిశుధ్య సమస్యను ఎప్పటికప్పుడు పత్రిక పరంగా మనసులో మాట పత్రిక ప్రజల ముందుకు తీస్తూ వస్తున్న సంగతి విధేయతమే. ఈ నగర పంచాయతీ పరిధిలో ట్యాప్ లేకుండా మంచినీరు వృధాగా పోతున్న సంబంధిత వార్డు కౌన్సిలర్లు చోద్యం చూస్తున్నట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వచ్చే వేసవికాలంలో మంచినీటి కొరత ఏర్పడకుండా నగర పంచాయతీ అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అంతేగాక లోతట్టు ప్రాంతాలలో మురికి కాలువలలో ఉన్న పూడిక తీత కార్యక్రమాన్ని కూడా సరవేగంగా పట్టాలని దీంతోపాటు వీధిలైట్లను వేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని వారు ఏం చేస్తున్నావ్ నగర వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# అట్టహాసంగా జాతీయ స్థాయిలో ఒంగోలు ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

### ప్రారంభించిన ప్రత్తిపాటి, గొట్టిపాటి, శ్రీ కృష్ణ దేవరాయలు

**పల్నాడు, జనవరి 18, (మనసులో మాట):** చిలకలూరిపేట స్థానిక గోల్కొండ గార్డెన్స్ ఆవరణలో పత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు ,ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పల్నాటి పౌరుషానికి ప్రతిక మన సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే ఎడ్ల పందేలను ఎంతో అట్టహాసంగా ప్రత్తిపాటి పుల్లారావు.పల్నాడు జిల్లా ఇంచార్జి మంత్రి యంగ్ అండ్ రెబల్ లీడర్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్.యంగ్ అండ్ డైనమిక్ లీడర్ పల్నాడు జిల్లా పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు ప్రారంభించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తి శేషులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జాతీయ స్థాయిలో జరుగుతున్న ఒంగోలు జాతి ఎడ్ల పందేలలో తొలిగా పోటీలలో పాల్గొన్న చిలకలూరిపేట నియోజకవర్గంలోని యడ్ల పాడు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నాగండ్ల రాంబాబు ఎడ్ల జతతో ప్రారంభించారు .

## పాలమూరులో మాజీ ముఖ్యమంత్రి తారక రామారావు విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**అనపర్తి (మనసులో మాట) జనవరి 18:** అనపర్తి మండలం పొలమూరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా విగ్రహానికి నివాళు లర్పించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి ఈ కార్యక్రమంలో అనపర్తి మండల కూటమి నాయకులు,పొలమూరు గ్రామ కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ భవనం ప్రారంభం



**ముమ్మిడివరం (మనసులో మాట) జనవరి 18:** ఎంజీఆర్ కళాశాల స్థాపకులు డా. మోకా గణపతిరావు తన సొంత గ్రామమైన కర్రివానిరేవులో తన తల్లి తండ్రులైన మోకా కాసులమ్మ,వీరాస్వామి పేర్లమీదుగా వైసీపీ నాయకురాలు కాశి బాల మునికుమారి ఆధ్వర్యంలో 30 లక్షల రూపాయలతో డా.బి. ఆర్.అంబేద్కర్ సామాజిక భవనం నిర్మించి,గ్రామానికి అంకితమిచ్చారు.ఈ సందర్భంగా అమెరికా నుండి కర్రివానిరేవు వచ్చిన గణపతిరావు కు మహిళలు, విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. ముందుగా ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం భవనాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో ఉన్నతస్థాయికి వెళ్లాలంటే విద్య ఒక్కటే ఆయుధమని చెప్పారు.ప్రతి విద్యార్థి క్రమశిక్షణ,పట్టుదలతో చదివితే తప్పనిసరిగా గొప్ప స్థాయికి చేరుకుంటారని చెప్పారు.తాను పుట్టిన కర్రివానిరేవు ప్రజల కోరికమేరకు కమ్యూనిటీ హాల్ ను కట్టించినందుకు తనకు సంతోషంగా ఉందన్నారు.విద్యార్థులకు చదువు విషయంలో సహాయం చేయడానికి తాను ఎప్పుడూ ముందు ఉంటానని చెప్పారు.అనంతరం గ్రామ ప్రజలు, ఎంజీఆర్ కళాశాల సిబ్బంది విద్యార్థులు గణపతిరావు పూలమాలలు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాశి భాగ్యలక్ష్మిజగపతి, మోర్త వీర సూర్యం,కాశి ఘన సత్యనారాయణ, ఎంజీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రశాంతి, కళాశాల సిబ్బంది,పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**అమలాపురం(మనసులో మాట) జనవరి 18..** మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు వర్ధంతి కార్యక్రమాన్ని అమలాపురంలో స్థానిక గడియార స్తంభం సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, డి సి ఎం ఎస్ చైర్మన్ పెచ్చేట్టి చంద్ర మౌళి, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు,టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు లు పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదవారికి సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఎవరూ ఆయనకు సాటి కాదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయలక్ష్మి, మున్సిపల్ మాజీ చైర్మన్లు చిక్కాల గణేష్, పెచ్చేట్టి విజయలక్ష్మి, సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం చైర్మన్ పేరూరి విజయలక్ష్మి, నల్లా స్వామి, కర్రి దత్తుడు, బోనం సత్తిబాబు, వాసంశెట్టి చినబాబు, తిక్కిరెడ్డి నేతాజీ, నల్లా చిట్టిబాబు, నల్లా మల్లిబాబు, బొర్రా చిట్టిబాబు, వల వల శివరావు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా చొల్లంగి తీర్ధం

## - పోటెత్తిన భక్తజనం తుల్యభాగ నదిలో పవిత్ర స్నానాలు
## - ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన సంగమేశ్వరుడు, సోమేశ్వరుడు
## - ఆకట్టుకున్న అప్పన్నెద్దులు - అలరించిన జంగమదేవరులు



**తాళ్లరేవు (మనసులో మాట), జనవరి 18:** చొల్లంగి తీర్ధం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. చొల్లంగి అమావాస్య పర్వదినాన్ని భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. తెల్లవారుజామున మూడు గంటలనుంచే భక్తులు తుల్యభాగ నదిలో పవిత్ర స్నానాలాచరించి నదీతీరాన ఉన్న శ్రీ బాలాత్రిపురసుందరీ సమేత సంగమేశ్వరస్వామి, చంద్ర ప్రతిష్టిత లింగమైన శ్రీ రాజరాజేశ్వరీ సమేత సోమేశ్వరస్వామివార్లను భక్తులు దర్శించుకుని తరించారు. జిల్లా నలుమూలలనుంచేకాక ఇతర జిల్లాలనుంచి సైతం తరలివచ్చిన భక్త జనంతో చొల్లంగి జనసంద్రంగా మారింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు భారీ ఏర్పాట్లు చేశారు. శ్రీ రాజరాజేశ్వరీ సమేత సోమేశ్వరస్వామివారికి ఆలయ అర్చకులు వెలవలపల్లి భవానీ శంకరశర్మ. సత్య చిరంజీవిల నేతృత్వంలో అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు.

**వీరభద్రులు, అమ్మవార్ల ఊరేగింపుతో సందడి...**

చొల్లంగి అమావాస్య సందర్భంగా పలు గ్రామ దేవతలను, వీరభద్రులను ఊరేగింపుగా తీసుకు వెళ్లి పవిత్ర స్నానాలు చేయించారు. మట్లపాలెం గ్రామ దేవత మహాలక్ష్మి అమ్మవారిని గరగ నృత్యాలు, డప్పుల వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువెళ్లారు. అదేవిధంగా వీరభద్రులను సైతం భక్తులు ఊరేగింపుగా తీసుకువెళ్లారు. తీరంలో జంగమదేవరులు అలరించారు. గరగల నృత్యాలు, వీరభద్రుని సంబరాలు, పూనకాలతో ఆ ప్రాంతం సందడిగా మారింది. తీర్ధంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాళ్లతో చొల్లంగి గ్రామం కిటకిటలాడింది.



**కోలాహలంగా అప్పన్నెద్దుల ఊరేగింపు...**

వేంకటేశ్వరస్వామి వారి ప్రతిరూపాలుగా భావించే అప్పన్నెద్దులను సుందరంగా అలంకరించి మండలంలోని పలు గ్రామాలనుంచి యువకులు ఉత్సాహంగా తీర్థానికి తీసుకువచ్చి పవిత్ర తుల్యభాగ నదిలో స్నానాలు చేయించారు. అనంతరం స్వామివార్ల దర్శనానికి తీసుకువచ్చారు. విశేష అలంకరణలతో ఉన్న అప్పన్నెద్దులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా యాదవ సోదరులు భజనలు చేస్తూ అప్పన్నెద్దుల వెంట ఉత్సాహంగా పరుగులు తీశారు. ఉప్పలంక మొండి నుంచి చొల్లంగి గ్రామంలోని సోమేశ్వరస్వామివారి ఆలయానికి చేరుకుని కోల సంబరాలు నిర్వహించారు.

**ఆంజనేయస్వామి ఆలయం వద్ద భారీ అన్నదానం...**

చొల్లంగిలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన అభయ ఆంజనేయ స్వామివారికి భక్తులు విశేష పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. తీర్థానికి తరలివచ్చిన వేలాది మంది భక్తులకు ఆంజనేయస్వామివారి ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ కమిటీ చైర్మన్ స్వర్ణ వీర వెంకట సింహాద్రి, ప్రతినిధులు బూరెల వెంకట్రాజు, కనకాల చినబాబు, బూరెల చక్రధర్ పర్యవేక్షణలో భారీ అన్నదానం నిర్వహించారు. తీర్థానికి విచ్చేసిన వేలాది మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. పలుచోట్ల భక్తులకు మజ్జిగను పంపిణీ చేశారు. ట్రాఫిక్ మళ్లింపు కారణంగా వాహనదారులు అసౌకర్యానికి గురయ్యారు. కాకినాడ డీఎస్పీ ఆదేశాల మేరకు రూరల్ సీఐ చైతన్య కృష్ణ పర్యవేక్షణలో భారీ బందోబస్తు నిర్వహించారు. తీర్థ మహోత్సవంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు కోరంగి ఎస్సై పి. సత్యనారాయణ తెలిపారు.



# అంబేద్కర్ విగ్రహాలను పూజించాలి

## - బాలకృష్ణ

**తాళ్ళరేవు (మనసులో మాట) జనవరి 18:** పండుగ రోజన మన పెద్దలకు, పిల్లలకు, ఆత్మీయులు అందరికీ పూజా మందిరంలో పూజించుకునే సర్వ హక్కును కల్పించిన మహనీయుడు అంబేద్కర్ విగ్రహాలను సందర్శించి పూజించాలని మండల దళిత యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు నల్లి బాలకృష్ణ కోరారు. బాలకృష్ణ దంపతులు పలువురు నేతలు కుడుపూడి శివన్నారాయణ, కలిసి మండలంలోని అంబేద్కర్ విగ్రహాలను సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ పండుగల సమయాల్లో భారతదేశంలో ఉన్న అంబేద్కర్ శిలా విగ్రహులను సందర్శించి, దర్శించుకోవాలి అని కోరారు. దీనిని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని అభ్యర్ధించారు.

# తాళ్ళరేవులో ఘనంగా యన్టీఆర్ వర్ధంతి

## ఇంజరంలో పేదలకు దుప్పట్లు పంపిణీ



**తాళ్ళరేవు (మనసులో మాట) జనవరి 18:** మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ధులిపూడి వెంకటరమణ ఆధ్వర్యంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 30వ వర్దంతి సందర్బంగా యన్టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అధేవిదంగా ఇంజరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు అంజి పేదలకు దుప్పట్లు పంపిణి కార్యక్రమం ఏర్పాటు చేయగా ముఖ్య అతిధిగా ముమ్మిడివరం నియోజకవర్గం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు పాల్గొని నిరుపేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర శెట్టిబలిజ కార్పరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావు, వేగేశ్న భాస్కరరాజు, టిల్లపూడి నాగేశ్వరరావు, జక్కల ప్రసాద్, మోర్త భైరవమూర్తి, మోపూరి వెంకటేశ్వరరావు, బోయిడి వేణుగోపాల్, ఆకెళ్ళ నాగేశ్వరావు, దున్న సింహాద్రమ్మ, కాట్రు వీరేశ్వరరావు, కొప్పిశెట్టి చంటి, రోళ్ళ చక్రవర్తి, వడ్డి విజయ్, గుంటముక్కల సూరిబాబు, హనుమంతరావు, కృష్ణవేణి తాతారావు, సోమరాజు, నాగేశ్వరావు, కవల కోటేశ్వరరావు, సుంకర రామచంద్రరావు, బండారు దొర తదితరులు పాల్గొన్నారు.

# తనకు రాజకీయ ఓనమాలు నేర్పింది ఎన్టీఆరే

## - ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ - తెలుగుజాతి చరిత్రలో ఎన్టీఆర్ కీర్తి అజరామరం
## - స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**గోకవరం (మనసులో మాట), జనవరి 18 :** చరిత్ర సృష్టించడం కోసమే ఎన్టీఆర్ వంటి మహనీయులు పుడతారని జగ్గంపేట శాసనసభ్యుడు, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ అన్నారు . దివంగత నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా గోకవరం మండలం కృష్ణునిపాలెం ఆర్ అండ్ ఆర్ కాలనీలో టిడిపి నాయకులు కర్రి బండి విష్ణు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ నూతన విగ్రహాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించడం, తొమ్మిది నెలల కాలంలోనే చరిత్ర సృష్టించి అధికారంలోకి తీసుకురావడం ఆయనకే దక్కిందన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని పెంపొందించిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. కనీస అవసరాలు, సౌకర్యాలు పేద ప్రజలకు అందాలని రాజకీయాల్లోకి వచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. సామాన్యులను, విద్యావంతులను ఎందరినో రాజకీయాల్లోకి తీసుకువచ్చి రాజకీయాల్లో ఓనమాలు తెలియని వారిని ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా చేసిన ఘనత ఎన్టీఆర్ కు మాత్రమే దక్కుతుందన్నారు. సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడంలో ఎన్టీ రామారావుకు ఎన్టీరామారావే సాటి అని కీర్తించారు. ఆనాడు ఆయన తీసుకున్న నిర్ణయాలు ఈనాటికి మన రాష్ట్రానికే కాదు దేశానికి ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, పేదలకు పక్కా గృహాల నిర్మాణం, సగం ధరకే చీర, ధోవతీ పథకం, రూ.50కే హార్స్ పవర్ విద్యుత్తు అందించడం, సింగిల్ విండో విధానంలో సహకార పరపతి సంఘాల్లో తక్కువ వడ్డీకే రుణాలు అందజేత, కరణం, మున్సబ్ వ్యవస్థల రద్దు, మండల వ్యవస్థ ఏర్పాటు, మహిళలకు ఆస్తి హక్కు కల్పించడం వంటి అనేక నిర్ణయాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయన్నారు. మహిళలకంటూ గుర్తింపు వచ్చింది అంటే ఎన్టీ రామారావు తీసుకున్న నిర్ణయాలే కారణమన్నారు. ఆనాడు ఆయన తీసుకున్న నిర్ణయాలే నేటికీ శిరోధార్యంగా ఉన్నాయన్నారు. నాడు ఎన్టీఆర్ వృద్ధులకు, వితంతువులకు పింఛన్ అందించే పథకం తీసుకొచ్చారని, నాడు ఆయన ఇచ్చిన రూ.30ల పింఛన్ నేడు రూ.4వేలకు చేరిందన్నారు. పింఛన్ అయినా, పేదలకు బియ్యం పంపిణీ అయినా, జనతా వస్త్రాలైన, తెలుగు గ్రామీణ క్రాంతిపథం అయినా పేద ప్రజలే దేవుళ్ళుగా పరిపాలన చేసిన వ్యక్తి ఎన్టీ రామారావు అని కొనియాడారు. ఆయన పరిపాలించింది కేవలం 7 ఏళ్ల 8నెలల కాలం అయినా అది ఒక చరిత్రగా నిలిచిందని, ఎన్టీ రామారావు పరిపాలన అంటే చరిత్రలో సువర్ణాక్షరాలుగా నిలిచిందన్నారు. సూర్య చంద్రులు ఉన్నంతవరకు ఎన్టీఆర్ పేద ప్రజలకు చేసిన సేవలు చిరస్థాయిగానిలుస్తాయన్నారు. సభా వేదికగా క్లస్టర్ ఇంచార్జ్ కన్న బాబు ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్యలను ఎమ్మెల్యే నెహ్రూకు విన్నవించగా సమస్యలన్నిటికీ త్వరలో పరిష్కారం చూపిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే నెహ్రూ చేతుల మీదుగా విగ్రహ దాత విష్ణు ను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ అడపా భరత్ కుమార్, సూరంపాలెం ప్రాజెక్టు చైర్మన్ ఉంగరాల రాము, మండల కన్వీనర్ పిల్లా చంటిబాబు, మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్ , సొసైటీ మాజీ చైర్మన్ దాసరి తమ్మనదొర , తంటికొండ దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర, మాజీ జడ్పిటిసి సభ్యులు పాలూరి బోసుబాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రాయవరపు శ్రీనివాస్, నాగం వెంకటపతి, సిద్ధా సత్యనారాయణ, దాసరి సీతారామకృష్ణ, బద్దిరెడ్డి బాబి, గళ్ళ రాము, గేదెల చిన్న సుబ్బారావు, గేదెల పెద్ద సుబ్బారావు, లంక హరి , తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు



# సంక్రాంతి అల్లుడికి ఏడుపదుల విందు



**పిఠాపురం, ( మనసులో మాట) జనవరి 18:** సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు తెలుగువారి ఇళ్లలో అల్లుళ్ల సందడి మామూలుగా ఉండదు. అయితే పిఠాపురంలోని బోజ్జవారి తోటలో నివాసం ఉంటున్న సింగిరెడ్డి శ్రీమన్నారాయణ, శాంతి దంపతులు తమ అల్లుడిపై ఉన్న ప్రేమను సరికొత్తగా చాటుకున్నారు. తమ ఏకైక కుమార్తె నాగలక్ష్మిని కాకినాడ ఇంద్రపాలెంకు చెందిన వేగు రాజశేఖర్‌కు ఇచ్చి వివాహం చేసిన ఈ దంపతులు, వివాహం అయిన మొదటి ఏడాది నుంచి అల్లుడికి వినూత్నంగా విందు ఇస్తూ వస్తున్నారు. తొలి ఏడాది 11 రకాల వంటకాలతో ప్రారంభించి, ప్రతి సంవత్సరం మరో 11 రకాలను అదనంగా చేరుస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో వివాహమై ఏడేళ్లు పూర్తి కావడంతో, ఈ ఏడాది సంక్రాంతికి ఏకంగా 77 రకాల పిండివంటలు, మిఠాయిలు, రుచికరమైన పదార్థాలతో భారీ విందును ఏర్పాటు చేశారు.

# తెలుగు ప్రజల గౌరవాన్ని నిలబెట్టిన ఎన్టీఆర్



**తణుకు జనవరి 18 (మనసులో మాట)** తణుకు నియోజకవర్గ ఇరగవరం మండలం రేలంగి లో దిగవంత ఎన్టీ రామారావు 30వ.వర్ధంతి సందర్భంగా కూటమి నాయకులు నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరగవరం మాజీ జడ్పీటీసీ,టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చుక్కా సాయిబాబు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకి సంక్షేమాన్ని అందించడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి, ప్రపంచంలో తెలుగు వాడి గౌరవాన్ని నిలబెట్టిన వ్యక్తి, కళ, రాజకీయ రంగాలలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ఏకైక ఘనుడు, మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గూడూరి నాగరాజు, గ్రామ టిడిపి అధ్యక్షులు కామన రాంబాబు, జనసేన సెక్రెటరీ మంగిన శ్రీనివాస్, బిజెపి నాయకులు ఆకుల సుబ్బారావు, ఎక్స్ ఎంపీటీసీ కామన ఏడుకొండలు, చిలిఅశోక్ , పాతూరి వెంకట్రావు, షేక్ బాషా, గుడాల శ్రీను, పసుపులేటి నాగన్న, గాలింకి రమేష్, రవికాంత్, చదరం చిట్టప్పారావు, సత్యనారాయణ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పట్టుదలే తెదేపా విజయానికి తారకమంత్రం

## - కిలో రెండు రూపాయలు బియ్యం పథకం ప్రవేశపెట్టింది ఎన్టీఆర్
## - ఎన్టీఆర్ వర్ధంతి సభలో వైస్ ఎంపీపీ దొంతు, ముప్వా



**ఎటపాక ( మనసులో మాట), జనవరి 18:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు , నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా టిడిపి రాష్ట్ర నాయకులు ముప్వా శ్రీనివాస్ , ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు , టిడిపి మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య , సొసైటీ ప్రెసిడెంట్ మాచినేని రాజేష్ , భద్రాచలం బిఆర్ఎస్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ఆదివారం పోలవరం జిల్లా ఎటపాక మండల పరిధిలోని పురుషోత్తపట్నంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు గార్లపాటి శ్రీనివాసరావు , గార్లపాటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ భౌతికంగా ప్రజలకు దూరమై 30 ఏళు ్ళ అయ్యిందని, అయినా జన హృదయాల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. తెలుగు జాతి వారికి తెలుగు వారుగా గుర్తింపు లేక మద్రాసీలుగా ముద్రపడినప్పుడు ఎన్టీఆర్ ఆ ముద్రను తుడిచివేశారని, తెలుగు జాతి యశస్సును దశదిశలా చాటారని ఉద్ఘాటించారు. సినీ రంగంలో పౌరాణిక పాత్రలకు ఆయన జీవం పోశారని, ఒకప్రక్క శ్రీకృష్ణుడు , రాముడుగా, మరోవైపు సాంఘిక చిత్ర కథా నాయకుడుగా, ప్రజల మనస్సులపై ప్రగాఢ ముద్రవేశారని, దుర్యోధనుడు, రావణుడు లాంటి ప్రతినాయక పాత్రలకు ఔన్నత్యం చేకూర్చి మెప్పించారన్నారు. కిలో.రూ.2ల బియ్యం పథకం ప్రవేశపెట్టి పేదలకు కడుపునిండా అన్నం తినే అవకాశం కల్పించారని, నిరుపేదలకు తొలిసారిగా దేశంలో పక్కా ఇళ్లు నిర్మించి అందజేసింది ఎన్టీఆర్ అని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో కూడా అన్నగారి బాటలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి , అంతేకాకుండా ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. సకాలంలో పేదలకు రేషన్ , ఫించన్లు అందజేసిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రావి మాధవరావు , మాజీ ఎంపీటీసీ ఎన్ఎస్ఎన్ చౌదరి , మాజీ జడ్పీటీసీ గోడేటి రవికుమార్ , గొమ్ముకొత్తగూడెం ఎంపీటీసీ పాయం దేవి , ఎస్.కె అజీమ్ , తెలుగు యువత మండల అధ్యక్షులు నలజాల మధు , పంతాడి అంజి , గార్లపాటి రామారావు , గార్లపాటి కేశవరావు , చేకూరి సత్యనారాయణ , బొజ్జ వెంకన్న , సింగిరెడ్డి వెంకటరెడ్డి , నూతలపాటి నాగేశ్వరరావు , తోటకూర భార్గవ్ , దొడ్డపునేని స్వరూప , దొడ్డపునేని వెంకటేశ్వరరావు , పుట్టి అప్పారావు , బుటారు రుక్మిణి , దొడ్డపునేని హరి , అనుగోజు మురళి , గోసుల వీర్రాజు , పసుపులేటి రాంబాబు , పెద్దినేని వెంకటేశ్వర్లు , తదితరులు పాల్గొన్నారు.



# రహదారి పనులను పరిశీలించిన మంత్రి కందుల

**నిడదవోలు జనవరి 18 (మనసులో మాట)..** నిడదవోలు నియోజకవర్గంలో నూతనంగా నిర్మించిన కానూరు ఉసులుమర్రు ఆర్&బీ ప్రధాన రహదారి పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, రహదారి నిర్మాణంలో పాటించిన నాణ్యతా ప్రమాణాలు, పనుల పూర్తి స్థాయి, ప్రయాణికుల భద్రత అంశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వివరంగా అడిగి తెలుసుకునీ పనులను పరిశీలించారు. రహదారి నిర్మాణంలో జాప్యం వద్దని త్వరితగతిన పనులను పూర్తి చేయాలని అధికారులును కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం | చిత్తూరు | కడప
సోమవారం 19 జనవరి 2026





## సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**పలమనేరు జనవరి 18( మనసులో మాట) :** నియోజకవర్గ పరిధిలోని వీకోట మండలం తోట కనుమ గ్రామంలో వైయస్సార్సీపి మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ స్వగ్రామం నందు సంక్రాంతి సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఆదివారం నాడు తమ గ్రామంలో సంక్రాంతి సంబరాల లో భాగంగా నిర్వహించిన ఎద్దుల పరుగు పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి గ్రామంలో ఉన్న మహిళలను పురుషులను ఆప్యాయంగా పలకరించిన్నారు. ఎద్దులకు రంగులు, బుడ్డలు, పూలతో అలంకరించినారు. గ్రామంలో ఉన్న గ్రామ దేవత వద్ద గోవులకు పూజలు నిర్వహించినారు.

## తిరుమలలో ఒకేరోజు సప్త వాహనాలపై

# తిరుమలేశుడు

**తిరుమల, జనవరి 18 ( మనసులో మాట ):** కలియుగ ప్రత్యక్ష దైవం, ఏడుకొండల పైన కొలువైన తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జనవరి 25న రథసప్తమి పర్వదినం ఘనంగా జరగనుంది. మాఘ శుక్ల పక్ష సప్తమిని రథసప్తమి లేదా మాఘ సప్తమి అంటారు. రథసప్తమిని సూర్య జయంతిగా కూడా చెబుతారు. ఈ రోజున జ్ఞాన ప్రదాత సూర్యదేవుడు జన్మించాడు. కనుక ఈ రోజున సూర్యుని జన్మదినాన్ని రథసప్తమి గా 'మినీ బ్రహ్మోత్సవాలు'గా నిర్వహిస్తారు.

**రథసప్తమికి టీటీడీ విస్తృత ఏర్పాట్లు..**

ఈ క్రమంలో టీటీడీ భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. రథసప్తమి నాడు తిరుమలకు భారీ సంఖ్యలో భక్తులు వస్తారు. ఆరోజు స్వామి వారు సప్త వాహనాల పైన ఊరేగి భక్తులకు దర్శనం ఇస్తారు. ఇక రథసప్తమి పర్వదినాన ఉదయం 5:30 నుండి ఎనిమిది గంటల వరకు (సూర్యోదయం 6:45 గంటలకు) స్వామివారిని సూర్యప్రభ వాహనం పైన ఊరేగిస్తారు.



**స్వామివారికి వాహన సేవలు..**

9గంటల నుండి 10 గంటల వరకు స్వామివారిని చిన్నశేష వాహనంపై ఊరేగిస్తారు. 11గంటల నుండి 12 గంటలకు స్వామివారు గరుడ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇస్తారు. మధ్యాహ్నం 1 గంట నుండి 2 గంటలకు హనుమంత వాహనంపై స్వామి వారు విహరిస్తారు. మధ్యాహ్నం 2గంటల నుండి 3 గంటలకు చక్రస్నానం నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు స్వామివారికి కల్పవృక్ష సేవ నిర్వహిస్తారు.

**సప్తవాహనాలపై ఊరేగనున్న స్వామివారు..**

సాయంత్రం 6 గంటల నుండి 7 గంటలకు సర్వభూపాల వాహనంపై స్వామివారు విహరిస్తారు. రాత్రి 8 గంటల నుండి 9 గంటలకు చంద్రప్రభ వాహనాలపై భక్తులకు దర్శనం ఇస్తారు. మొత్తం రథసప్తమి నాడు సప్త వాహనాలపై ఊరేగి స్వామి వారు భక్తులను కరుణిస్తారు. తిరుమలలో రథసప్తమి కారణంగా స్వామివారి కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవలను టీటీడీ రద్దు చేసింది.

**రథసప్తమికి టీటీడీ సూచనలు..**

సుప్రభాత సేవ, తోమాల సేవ, అర్చన సేవలను మాత్రం ఏకాంతంగా నిర్వహించనుంది. ఇక రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారి వాహన సేవలను దృష్టిలో పెట్టుకొని భక్తులు తదనుగుణంగా ప్రణాళికలు చేసుకొని తిరుమలకు రావాలని టీటీడీ భక్తులకు సూచిస్తోంది.

# క్రీడలతో యువతకు మానసిక ఆరోగ్యం

**పెనుమూరు, జనవరి 18, (మనసులో మాట):** క్రీడలతో యువతకు మానసిక ఆరోగ్యంతో పాటు వికాసం పొందవచ్చని ఎంపిపి మహాసముద్రం హేమలత రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పెనుమూరు మండలంలోని పర్యాటక కేంద్రమైన శ్రీ పులిగుంటేశ్వర స్వామి ఆలయం వద్ద గత 10 రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ లో ఆదివారం ఫైనల్ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రతి సంక్రాంతికి పులిగుండు వద్ద మహాసముద్రం ఫౌండేషన్ మరియు మహాసముద్రం దినేష్ రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆదివారం జరిగిన ఈ టోర్నమెంట్లో పులిగుండు టీం విజేత కాగా చిత్తూరు శీతమ్స్ కళాశాల జట్టు రన్నర్స్ గా



నిలిచింది. చిత్తూరు మాజీ ఎంపీ మహాసముద్రం జ్ఞానేంద్రరెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహాసముద్రం దయాసాగర రెడ్డి, శ్రీ పులి గుంటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ మహాసముద్రం ప్రతాప రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మహాసముద్రం సురేష్ రెడ్డిలు విన్నర్స్ కు రూ. 30 వేలు, రన్నర్స్ కు రూ 15 వేలు నగదు బహుమతుల అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మునిరత్నం రెడ్డి, షణ్ముగం రెడ్డి , కేసులు రెడ్డి, చంద్రారెడ్డి, అంజిరెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, రామకృష్ణాపురం మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, అందం ముని, గవర్నమెంట్ నిర్వాహకులు మహాసముద్రం దీపు రెడ్డి, వి. హేమచంద్ర, జి. శ్రీధర్ పాల్గొన్నారు.

# యుగపురుషుడు ఎన్టీఆర్..

## - దుబాయ్‌లో ఘనంగా 30వ వర్ధంతి కార్యక్రమం



మహానటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా నిర్వహించారు. ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులు, మంత్రి నారా లోకేష్.. నందమూరి బాలకృష్ణ, కళ్యాణ్ రామ్ సహా పలువురు కుటుంబ సభ్యులు ఆయనను స్మరించుకొని నివాళులు అర్పించారు. ఈ క్రమంలోనే తెలుగుదేశం పార్టీ ఎన్నారై విభాగం ఆధ్వర్యంలో దుబాయ్‌లో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పిస్తూ ఆయన సేవలను స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్నారై టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. వెండితెరపై అద్భుత నటనతో కోట్లాది మంది అభిమానులను సంపాదించడమే కాకుండా, రాజకీయాల్లోకి వచ్చి అతి తక్కువ కాలంలోనే ముఖ్యమంత్రిగా ఎదిగి, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచ వేదికపై నిలబెట్టిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాలు కాలాతీతమైనవని, తెలుగు ప్రజల హృదయాల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.

ప్రభుత్వ పాలనలో ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సామాజిక సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని నేతలు గుర్తుచేశారు. ముఖ్యంగా 'రెండు రూపాయలకే కిలో బియ్యం' పథకం ద్వారా పేదల ఆకలిని తీర్చిన మహానాయకుడిగా ఆయన పేరు చరిత్రలో నిలిచిపోయిందన్నారు. పేదరిక నిర్మూలన, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని వ్యాఖ్యానించారు. అలాగే మహిళలకు ఆస్తి హక్కులు, మహిళా సంక్షేమానికి ప్రాధాన్యం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం వంటి అంశాల్లో ఎన్టీఆర్ తీసుకున్న నిర్ణయాలు సువర్ణాక్షరాలతో లిఖించదగినవని వక్తలు ప్రశంసించారు. రాజకీయాల్లో విలువలు, ప్రజాసేవ అనే భావనలకు ఎన్టీఆర్ కొత్త నిర్వచనం ఇచ్చారని అన్నారు.

ఈ సందర్భంగా ఎన్నారై టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉంటామని, తెలుగు ప్రజల హక్కులు, ఆత్మగౌరవ పరిరక్షణే లక్ష్యంగా ప్రజాసేవకు పునరంకితం అవుతామని ప్రతిజ్ఞ చేశారు. ప్రవాసులుగా ఉన్నప్పటికీ, మాతృభూమి అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబాయ్‌లో నివసిస్తున్న ఎన్నారై టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రియతమ నేతకు ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ పేరు, ఆయన ఆదర్శాలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని కార్యక్రమం అంతా భావోద్వేగభరిత వాతావరణంలో కొనసాగింది.



# ఎన్టీఆర్ 30 వ వర్ధంతి

## మహనీయుని సేవలు కొనియాడి నివాళులు అర్పించిన నాయకులు

### వర్ధంతి సందర్భంగా అన్నదానం చేపట్టిన నేతలు

**పలమనేరు, జనవరి 18 ( మనసులో మాట ):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 30 వర్ధంతి వేడుకలు పలమనేరు నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పలమనేరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ వద్ద జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముఖ్య నేతలు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూజలు నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను నేతలు ఆర్. వి. బాలాజీ, ఆర్. బి.సి కుట్టి, నాగరాజు, ఖాజాపిర్ లతో పాటు గంగవరం సింగిల్ విండో చైర్మన్ ప్రసాద్ నాయుడు కొనియాడారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. పార్టీ ఏర్పడినప్పటి నుంచి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తూ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవడం గర్వకారణం అన్నారు. ఆ మహనీయుడు చూపిన బాటలో పయనిస్తూ ఆయన ఆశయ సాధనకు తామంతా కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, నాయకులు బ్రహ్మయ్య, గిరిబాబు, పర్వీన్,క్రిష్ణ మూర్తి గౌడ్,సుధాకర్, శ్రీధర్, నాగరాజ్, బి ఆర్ సి కుమార్, మాభాష, రమేష్, సురేష్, శ్రీనివాసులు,లోకేష్, మోహన్, నదీమ్ వెంకటరమణ, భాస్కర్ యాదవ్,లతో పాటు గంగవరం నాయకులు అమర్నాథ్ రెడ్డి, హరిబాబు, గిరిధర్ గోపాల్, సురేష్, జయసింహా తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ లో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**పలమనేరు జనవరి 18 ( మనసులో మాట) :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి వేడుకలు రూరల్ మండలంలోని కొలమాసనపల్లి గ్రామంలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొలమాసనపల్లి గ్రామంలోని టిడిపి జెండా వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వెంకటరత్నం, చిత్తూరు పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు మంజులమ్మ, మాజీ సర్పంచ్ సెల్వ రాజు, పాలే గారు సెల్వ రాజు, జగదీష్, షరీఫ్, వినోద్, వెంకటేష్, దేవేంద్ర, దయ, మాజీ సర్పంచి బాబు, సుబ్రహ్మణ్యం, సాంబశివ, చంద్రబాబు, బాలయ్య, జగదీష్, భాస్కర్, ఆనంద్ పాల్గొన్నారు.

## సాహిత్యం సమాజాన్ని మేల్కొల్పగలగాలి

### - పి. తులసినాథం నాయుడు




పలమనేరు జనవరి 18 ( మనసులో మాట ) :సాహిత్యం సమాజాన్ని మేల్కొల్ప గలిగినప్పుడే దానికి సార్ధకత ఉంటుందని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు తులసినాథం నాయుడు అన్నారు. ఆదివారం కళామందిరంలో బెంగుళూరుకు చెందిన ధనంజయ లక్ష్మీ రామకృష్ణ ఆంగ్లంలో రాసిన పుస్తకాన్ని "కృతజ్ఞతలతో మీవాడు" పేరిట జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి తెలుగులోకి అనువదించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహిత్యం సమాజానికి దిక్సూచిలా పని చేయాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఉమామహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పుస్తకం చదువుతుంటే ప్రతివారు. ఇది తమకథగా భావిస్తారన్నారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎం.ఈ.ఓ బాల సుందరం, అటవీశాఖ అధికారి నారాయణ, ఉమ్మడి జిల్లాలో సీనియర్ రచయిత టీ.ఎస్.ఏ కృష్ణమూర్తి,విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ బాబు, మాధవరెడ్డి, పలమనేరు బాలాజీ తదితరులు పుస్తకంలోని విషయాలను గురించి సమగ్రంగా వివరించారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కార్యదర్శి పుష్ప రచయితలను,అతిధులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీతారామయ్య, నరేంద్రబాబు, ప్రభాకర్,శివ, జ్ఞానేశ్వర్, ప్రణమ్య, రామకృష్ణప్ప, లక్ష్మీకాంతం, నళిని, బాలాజీ,బ్రహ్మానందం, సిద్ధార్థ, నేహా, తదితరులు పాల్గొన్నారు.